# లోకానికి నేనే వెలుగు



## దివ్యసంస్కారములు
## శ్రీ సభ అనుగ్రహములు

సంపుటి - 42 | అక్టోబర్ - డిసెంబర్ 2019 | సంచిక - 4

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.



## సంపాదక వర్గం

ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్
ఫాదర్ పిల్లి అంతోని దాస్
ఫాదర్ దాసి సురేష్ కుమార్
ఫాదర్ కురుమ తామస్

## గురువిద్యార్థుల బృందం

బ్రదర్ అల్లం సాగర్ మనోజ్ కుమార్
బ్రదర్ మానూరి మార్కో
బ్రదర్ కల్లేపల్లి యేసుబాబు
బ్రదర్ సిగినం ప్రకాశ్
బ్రదర్ యానాద్రి బాలయేసు
బ్రదర్ కొప్పర డేవిడ్
బ్రదర్ గోన పీటర్
బ్రదర్ కంకిపాటి అనిల్
బ్రదర్ బొమ్ము మత్తయి
బ్రదర్ కటిరేపోగు జయన్న
బ్రదర్ రామంచ శరత్ కుమార్


## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ. 100/- యం.ఓ., డి.డి..ల ద్వారా
St. John's Regional Seminary Society, Hyderabad
పేరున పంపించి మమ్మల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్ :


**St. John's Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013.
Ph : 040-27201427, 27200370, Fax : 27209505
e-mail : stjohnshyd2@gmail.com



Printed at : holycrossprinters 9848145417

# లోకానికి నేనే వెలుగు

సంపుటి-42 అక్టోబర్ - డిసెంబర్ 2019 సంచిక-4

## దివ్య సంస్కారములు
## - శ్రీసభ అనుగ్రహములు

**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**
**ప్రధాన సంపాదకులు**

**ఫాదర్ దాసి సురేష్ కుమార్**
**సంచిక సంపాదకులు**

భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ : 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
website : stjohnseminaryhyd.org

# విషయసూచిక


సంపాదకీయం

1. దివ్యసంస్కారాలు – అనుగ్రహ ఉత్ప్రేరకం : దేవుడు సాయుధ ఉత్ప్రేరకం, దివ్యసంస్కారం సాధన ఉత్ప్రేరకం (దివ్యసంస్కారాల అనుగ్రహం – శ్రీసభ మధ్యవర్తిత్వం) .................................. **09**

   *– ఫాదర్ డా॥ పిల్లి అంతోనిదాస్*

2. దైవసంస్కారాల అవగాహనకు యేసుక్రీస్తు భాష్యార్థ వ్యాఖ్యానమే కీలకం .................................................... **22**

   *– ఫాదర్ డా॥ పి.ఆర్. జాన్, ఎస్.జె.*

3. సంస్కారాలు, ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలు: కతోలిక శ్రీసభ, యితర క్రైస్తవ సంఘాలు, మతాల మధ్య కృప యొక్క సారూప్యతలు, వ్యత్యాసాలు .............................................. **34**

   *– ఫాదర్ జోసఫ్ తంగరాజ్, ఎం.హెచ్.ఎం.*

4. దివ్యసంస్కారాలు నిర్వహణలో – స్వీకరణలో జరిగే నవీకరణ – పరిణామము................................................... **53**

   *– ఫాదర్ డా॥ సగినాల ప్రకాశ్*

5. ప్రస్తుతకాలంలో దివ్యసంస్కారాలను పిల్లలకు మరియు పెద్దవారికి బోధించడంలో ఎదుర్కొంటున్న సవాళ్లు ................................ **64**

   *– సిస్టర్ వెన్సెస్‌లాస్ తార్సిలాల్, సి.ఎస్.ఎ.*

6. కతోలిక శ్రీసభ సప్తసంస్కారములను ఫలభరితంగా కొనియాడుటకు శ్రీసభ చట్టములు దైవార్చన నియమావళి యొక్క ప్రాధాన్యత.......... **78**

   *– ఫాదర్ డా॥ బడుగు సంసోను*

# సంపాదకీయం



పరిశుద్ధ దివ్య సంస్కారాలు దేవుడు శ్రీసభకిచ్చిన అనుగ్రహములు. ఇవి పరలోక మహోత్సవములు. దివ్య సంస్కారాలు మన మాటలో అనగా 'దేవుని కృప'. దేవుడు అమితానందంతో ఒసగే ఈ దివ్య సంస్కారాలకు ప్రతి మనిషి తమ దృఢమైన విశ్వాసంతో దేవునికి వాగ్దానం చేయడమే ఈ దివ్య సంస్కారాల రహస్యం. కాబట్టి దివ్య సంస్కారాలు స్వీకరించడం ద్వారా ప్రతియొక్కరు దేవుని కృపను హేరళంగా పొందుతారు. ఈ దివ్య సంస్కారాలే క్రైస్తవ జీవితాన్ని చైతన్యపరుస్తాయి. శ్రీసభకు పునాదిమట్టంగా నిలుస్తున్నాయి. దేవుని కృప క్రీస్తుకు ఇవ్వబడింది. క్రీస్తు ఆ కృపను ఏడు దివ్య సంస్కారాలు ద్వారా శ్రీసభకు ఇచ్చారు. దివ్య సంస్కారాలే శ్రీసభను శక్తిమంతం చేస్తున్నాయి. శ్రీసభ ద్వారానే అవి తమ శక్తిని వ్యక్తం చేయగలుగుతున్నాయి. మన అపోస్తోలిక శ్రీసభ నుండి మనం రెండు ప్రధానాంశాలను స్వీకరిస్తున్నాం. అవి. 1.విశ్వాసం, 2.దివ్యసంస్కారాలు. మన యదార్థమైన విశ్వాసంతో శ్రీసభ సాక్షిగా స్వీకరించే దివ్య సంస్కారాలు మన క్రైస్తవ జీవితాన్ని మరింతగా పెంపొందిస్తాయి. కాబట్టి మన కతోలిక ప్రపంచానికి మహత్తరమైన అద్భుతాలు ఏడు దివ్యసంస్కారాలు. శ్రీసభ ఆత్మ దివ్య సంస్కారాలు, దివ్య సంస్కారాల శరీరం శ్రీసభ. అందుకే శ్రీసభలో అద్వితీయమైన ద్వితీయ వాటికన్ మహాసభలో మొట్టమొదట ప్రాముఖ్యతను దైవార్చన సాంగ్యాలను అనగా దివ్య సంస్కారాలను జరుపుకొనే రీతికే ఇచ్చారు.

ఈ తరుణంలో తెలుగు శ్రీసభ అనగా ఆంధ్ర, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తమ విశ్వాసాన్ని దివ్య సంస్కారాల ద్వారా

పటిష్టపరచడానికి తెలుగు కతోలిక దైవశాస్త్ర సమాఖ్య ఏడవ సదస్సు ద్వారా "తెలుగు ప్రాంతీయ ప్రేషిత కార్యం - దివ్య సంస్కారముల దైవశాస్త్రం" అను సదస్సును భక్త యోహాను గురువిద్యాలయ ప్రాంగణంలో, దివ్యవాణి విభాగంలో 2019, సెప్టెంబర్ 4,5 తేదీలలో ఆరుగురు ఉపన్యసితుల ద్వారా ఏర్పాటు చేసింది. పత్ర వ్యాసాలను అచ్చువేయుటకు అనుమతించిన విభాగ అధ్యక్షులు పూజ్యశ్రీ ప్రకాశ్ మల్లవరపు పీఠాధిపతులకు ప్రప్రథముగా, మనస్ఫూర్తిగా అభినందనలు. అలానే ముద్రణకు అభిమానంతో అంగీకరించిన విభాగ అభినయ కార్యదర్శి, గురుశ్రీ రెడ్డిమాసు పాపయ్య గారికి కృతజ్ఞతాంజలులు. ఈ సదస్సులో ఉపన్యసించిన వక్తలు: గురుశ్రీ అంతోని దాస్, గురుశ్రీ పి.ఆర్.జాన్, యస్.జె., గురుశ్రీ జోసఫ్ తంగరాజు, యం.హెచ్.యమ్. గురుశ్రీ సగినాల ప్రకాశ్, సిస్టర్ వెన్‌సెస్లస్ తార్సిలాల్, సి.యస్.ఏ, గురుశ్రీ బడుగు శాంసన్‌లకు అభినందనలు. ఐదవ ఆంగ్ల ఉపన్యాసమును అనువదించిన బ్రదర్ కె.డేవిడ్, బ్రదర్ బి.మత్తయి, బ్రదర్ యల్.హృదయ రాజుకి మా ప్రశంసలను వ్యక్తపరుస్తున్నాము.

ఆగమనం అనగా ఎదురుచూడడం అని అర్థం. రానున్నటువంటి దైవకుమారుని కోసం నిరీక్షించే సమయం. దేవుని కృప వలన 'దైవాత్మ' మానవ రూపం దాల్చే కాలం. ఈ కాలంలో చిన్నారి బాలయేసు జన్మదిన వేడుకలకు సంబరపడుతాం. మనం ఎంతో ఆనందంగా జరుపుకొనే బాలయేసు ప్రభువు జననం దైవకుమారుని జననం మాత్రమే కాదు, ఇది మన జీవితాల పండుగ, మన జీవితాలకు నూత్న మార్గమును చూపిన పండుగ. కావున ఇది ప్రతి మానవునికి క్రీస్తుతో మొదటి పండుగ. మన జీవితాలను శుద్ధీకరించి, తండ్రి దేవుని ప్రేమలో మనలను నడిపించే దివ్య సంస్కారాల జననం. ఎందుకంటే క్రీస్తుప్రభువే దివ్య సంస్కారాలను స్థాపించారు. కాబట్టి ఆయన జననంతోనే దివ్య సంస్కారాల ఆరంభానికి మార్గం ఏర్పడింది. దివ్య సంస్కారాలకే ప్రథమ సంస్కారం క్రీస్తు ప్రభువు. కాబట్టి ప్రియులారా! మనం స్వీకరించే ప్రతి దివ్య సంస్కారం రానున్న ప్రథమ దివ్య సంస్కారానికి మెట్టు. నిశ్చలమైన, శాశ్వతమైన దివ్య

సంస్కారాన్ని స్వీకరించడానికి మనలను మనం పరిపూర్ణమైన శ్రీసభ నిర్మిద్దాం. "తెలుగు ప్రాంతీయ శ్రీసభ ప్రేషిత కార్యం - దివ్య సంస్కారముల దైవశాస్త్రం" అనే ఈ ఉప శీర్షిక పరిశుద్ధ దివ్య సంస్కారాల గురించి, దేవుని ప్రేమ, కృప గురించి క్షుణ్ణంగా మనకు బోధిస్తున్నాయి.


చివరిగా సంపాదక వర్గానికి, రవాణాకు ఉపయుక్తంగా సాయం చేసిన బ్రదర్ల బృందానికి మా ప్రశంసలతో కూడిన సన్నుతులు. పత్రికను ఆదరిస్తున్న మా పాఠక ప్రియులకు నిండు వందనాలు తెలుపుతూ మీ అందరికి క్రీస్తు జయంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

ప్రభు సేవలో...
**ఫాదర్ దాసి సురేష్ కుమార్**
సంచిక సంపాదకులు

# దివ్యసంస్కారాలు - అనుగ్రహ ఉత్ప్రేరకం : దేవుడు సాయుధ ఉత్ప్రేరకం, దివ్యసంస్కారం సాధన ఉత్ప్రేరకం

## (దివ్యసంస్కారాల అనుగ్రహం - శ్రీసభ మధ్యవర్తిత్వం)

**- ఫాదర్ డా॥ పిల్లి అంతోనిదాస్**



జీవితాన్ని కొనియాడాలి. ఎందుకన అది దేవుని వరం, దేవుని అనుగ్రహం. దేవుని నుండి కృపానుగ్రహముగా పొందిన జీవితమును మనం ప్రతిరోజు ఒక వేడుకగా జరుపుకోవాలి. ఈ జీవితం – ఈ క్రైస్తవ జీవితం ఒక వేడుకగా మారుతుంది, కారణం దేవుని కృప మనలో, మనతో ఎల్లప్పుడు ఉంటుంది. "దేవుని ప్రేమ అపారము, అయన కృప అనంతము" (ఎఫేసీ 2:4). ఆ అపారమైన దేవుని ప్రేమ సన్నిధి, ఆ అనంతమైన కృపాపెన్నిధి మన జీవితమును ఉన్నతమైనదిగా, మహోన్నతమైనదిగా చేస్తుంది.

### 1. దేవుడు ఎక్కడ నివసించుచున్నాడు?

మన విశ్వాసాన్ని తరచుగా మధించు ఒక ప్రశ్న: దేవుడు ఎక్కడ నివసిస్తున్నాడు? మౌనంగా, అగోచరంగా కనిపించు దేవుని ప్రేమను, ఆయన మాటను, ఆయన ముఖారవిందమును మనం ఎక్కడ చూడగలం? ఆయన సంకల్పమును, ప్రణాళికకు ఎక్కడ గ్రహించగలం? ఆయన అంతరంగంలోని కృపను మనం ఎలా పొందగలం? ఈ లోకంలో మానవులంగా జన్మించిన మనం, పరలోకంలో మహిమగల జీవితమునకు మరల ఎలా జన్మించగలం?

ఈ మన విశ్వాస ప్రశ్నలకు శ్రీసభ సమాధానమిస్తుంది. నిత్యుడైన దేవుడు మన దైనందిన జీవితంలో వ్యక్తపరచు మాటలద్వారా, పరిపూర్తి చేయు కొన్ని క్రియలద్వారా, ఆయన అనుగ్రహం మనకు అందించబడుతుంది. ఆ మాటల, క్రియల సమ్మేళనమే: దివ్యసంస్కారములు – దేవుని కలుసుకొను స్థలం. అందుకే దివ్యసంస్కారాలను తెలుసుకోవడం, జీవించడం చాల ముఖ్యం: అక్కడే యేసుక్రీస్తు మనకు ప్రత్యక్షపరచి బహుకరించిన ప్రేమను అనుభూతి చెందగలం. దివ్యసంస్కారం – దేవుని నివాస స్థానం.

ముందుగానే ఒక పదమును మనం స్పష్టం చేయాలి: సాక్రమెంతుం (*Sacramentum*). ఇది లతీను భాషలో ఒక 'ఒడంబడిక' అను అర్థంలో ఉపయోగించబడింది. ఇద్దరు మిత్రుల మధ్య, ఇద్దరు వ్యక్తుల మధ్య, ఒక పౌరుడు ఒక అధికారి మధ్య జరిగే ఒక ఒప్పందం – ఒడంబడికగా ముద్రించబడుతుంది. అయితే ఇదే పదం పరిశుద్ధగ్రంథాన్ని లతీనులో తర్జుమా చేసినపుడు, గ్రీకు భాషలోని 'పరమరహస్యం' (*Mysterium*) అను అర్థాన్ని పొందుపరచినట్టుగా కనిపిస్తుంది. ప్రత్యేకవిధంగా నూతన నిబంధనలో – పౌలు భాషలో – ఇది దేవుని రక్షణ ప్రణాళికను సూచిస్తుంది. ఈ దైవకార్యం ఒక ఒడంబడిక: దేవుడు ప్రేమతో మానవుని చేరుతున్నాడు, మానవుని కాలములో చరిత్రలో ప్రవేశిస్తున్నాడు, తనతో కలిసి ఈ రక్షణ క్రియను సంపూర్ణం చేయుటకు మానవుని ఆహ్వానిస్తున్నాడు. ఈ 'పరమరహస్యం' లో దివ్య మహిమ గోచరముగాను, అగోచరముగాను విశదపరచబడింది. ముఖ్యంగా తరతరములుగా అగోచరముగా ఉంచబడిన దైవరహస్యం చివరకు దైవకుమారుడైన క్రీస్తులో ఎరుకపరచబడింది, అత్మద్వారా అది పరిపూర్తిగావించబడింది (ఎఫేసీ 1:9, రోమీ 16:25).

ఈ "పరమరహస్యం–ఒడంబడిక" (*Mysterium-Sacramentum*) ఒక ఒప్పందమునకు సంకేతంగా ఉంది. ఈ ఒప్పందం దేవుడు ప్రారంభించిన కార్యమును మానవుడు అంగీకరించడం ద్వారా పరిపూర్తి అవుతుంది. అందువలన, దివ్యసంస్కారం ఒక సంఘటన – మాటలతో క్రియలతో చేసుకున్న ఒక ఒప్పందం, దేవుని కలుసుకొనుటకు అనువైన స్థలం. మనలను కలుసుకొనుటకు దేవుడే

స్వయంగా దిగివస్తున్నాడు. తన ప్రేమతో మనలను తాకుటకు మన మురికిని, మన బలహీనతను సహితం తీసుకోడానికి వెనుకాడలేదు. పరలోక భూలోకములను తన సన్నిధితో నింపిన దేవుడు 'మన అల్పమైన', 'మన స్వల్పమైన' కొలతలోనికి, కాలములోనికి వస్తున్నాడు. ఇది ఆయన ప్రేమ పరిమాణము, ప్రమాణము.

దేవుడు మన చరిత్రలో ప్రవేశించడానికి ఒక స్థలాన్ని యెంచుకున్నాడు: మన శరీరం, మానవ శరీరం. ఇప్పుడు అయన కృప, అయన అనుగ్రహం (Grace) రహస్యముగా ఉంచబడలేదు. అది సంజ్ఞలద్వారా, సంఘటనలద్వారా మనలను చేరుతుంది. మన ఇంద్రియముల ద్వారా అనగా చూచుట ద్వారా, వినుటద్వారా, తాకుటద్వారా ఈ కృప మనకు అందుబాటులో ఉంచబడింది. దీనిద్వారా దేవుడు అన్ని భావవ్యక్తీకరణలలో మానవత్వానికి ఉన్నటువంటి మహోన్నతను చాటుతున్నాడు. మనం ఒక సత్యమును చెప్పగలం: దివ్యసంస్కారం అంటే దేవుడు మానవరూపములోనికి రావడం, దైవీక జీవితాన్ని మానవునికి అనుగ్రహించడం. ఒక్కమాటలో, దివ్యసంస్కారంలో దైవప్రేమ తనను తాను వ్యక్తపరచుకోడానికి, మనలను తనవైపు ఆకర్షించడానికి 'శరీరము'ను తీసుకుంది. దైవప్రేమ మానవజీవితమును ఆలింగనం చేసుకున్న సందర్భమే దివ్యసంస్కారం. అందుకే దివ్యసంస్కారం - దైవానుగ్రహ సంకేతం అవుతుంది. దైవప్రేమ దివ్యకృపగా మనకు అనుగ్రహించబడుతుంది. కృపను ప్రసాదించే దేవుడు ప్రధాన కారకం (Principal Cause) అయితే, దానిని మనకు చేర్చు దివ్యసంస్కారం సాధన కారకం (Instrumental Cause) అవుతుంది. ఈ రెండు కారకాలకు శ్రీసభ మధ్యవర్తిత్వం కారణం అవుతుంది. దీనిమూలముగా, దివ్యసంస్కారం దేవుని కారుణ్యమును, వాత్సల్యమును మన దరికి చేర్చు ఒక వాహనం. మనకు దేవుని దయను, క్షమాపణను ప్రసాదించి, మనం దైవీక జీవితంలో పాలుపంచుకునేలా ఉత్ప్రేరకం కలిగించు ఒక సాధనం.

## 02. క్రీస్తు - దేవుని దివ్యసంస్కారం

"ఆ వాక్కు మానవుడై మన మధ్య నివసించెను. మేము కృపా సత్యములతో నిండిన అయన మహిమను చూచితిమి. అది తండ్రి యొద్ద నుండి వచ్చిన ఏకైక

కుమారుని మహిమ" (యోహాను 1:14). మానవరూపం దాల్చిన శాశ్వత కుమారుడైన యేసులో దేవుని మహిమ మన మధ్యలో ఉంచబడింది. "సృష్టి ఆరంభము నుండి గల జీవ వాక్కును గూర్చి మేము మీకు తెలుపుచున్నాము. మేము దానిని చెవులారా విని, కన్నులారా కాంచితిమి. కన్నులారా కాంచుటయే గాదు, మా చేతులు దానిని స్పృర్శించినవి. ఈ జీవము ప్రదర్శింపబడినపుడు మేము దానిని చూచితిమి, సాక్ష్యమిచ్చితిమి. కనుకనే మేము దానిని గూర్చి మాట్లాడుచు, మనకు విదితము చేయబడినదియు, పితతో ఉండునదియు అగు నిత్య జీవమును గూర్చి మీకు విశదమొనర్చుచున్నాము" (1 యోహాను 1-2). క్రీస్తులో - దేవుని ప్రపంచం, మానవ ప్రపంచం - ఎటువంటి విభజన, వైరుధ్యము, అయోమయం లేకుండా ఏకమవుతున్నాయి. అందువలన యేసు దేవుని కలుసుకొను ఒక మహోన్నత స్థలము - పరిపూర్ణమైన దివ్యసంస్కారం. అయన దేవుని ప్రధమ దివ్యసంస్కారం - ఎందుకన, అయన మానవాళి తండ్రిని కలుసుకొనుటకు ఒక మార్గముగా (channel)గా నిలుస్తున్నాడు. తన మానవత్వంలో యేసు ప్రపంచానికి ఒక దివ్యసంస్కారం అవుతున్నాడు, తన దైవత్వంలో యేసు దేవునికి ఒక దివ్యసంస్కారం అవుతున్నాడు.

దేవుని సంస్కారముగా, మానవ సంస్కారముగా యేసుక్రీస్తు రెండు ప్రపంచముల ఒడంబడికను తనలో మోస్తున్నాడు. ఆయనలో పరలోకం భూలోకం కలుసుకున్నాయి. తన మానవత్వంలో ఆయన మానవలోక రక్షణం. తన దైవత్వంలో అయన మనకై, మనతో ఉన్న తండ్రి ప్రేమకు తార్కాణం. ఆయన మానవరక్షణ ప్రయాణానికి, దేవుని ఆగమనానికి నడుమ ఉన్న ఒక దివ్యసంస్కారం. ఆయనలో దివ్యసంస్కారములోని అన్ని లక్షణములు గుప్తమై ఉన్నాయి. ఆయనద్వారా దేవుని శాశ్వత జీవితం మానవచరిత్రలో ప్రవహిస్తుంది. చరిత్ర మహిమను చూరగొంటుంది. ఆయన మన సమాధానము, సఖ్యత (ఎఫేసీ 2:14-18). ఆయన కాలములో ప్రకటింపబడిన ఆదిలో వాక్కు. ఆ వాక్కు ప్రధమ దివ్యసంస్కారమైన క్రీస్తుకు ఒక స్థలము, ఒక సాధనం. ఆ వాక్కు దేవుని ప్రజలను విశ్వాసంలో ఏకం చేయును, వారిని దేవుని జీవితంలోనికి ఆహ్వానించును. అనగా క్రీస్తులో - వాక్కు మరియు దివ్యసంస్కారం - రెండూ సంపూర్ణంగా మిళితమై

ఉన్నాయి. దేవుని కలుసుకొనుటకు ఒకేఒక మార్గం క్రీస్తు. అందుకే అయన దేవుని దివ్యసంస్కారం.

## 03. శ్రీసభ – క్రీస్తు దివ్యసంస్కారం

దైవకుమారుడు మానవ చరిత్రలో ప్రవేశించాడు: ప్రతిమానవుని కలుసుకోడానికి, కాపాడడానికి. ఆయన తనను తాను ఎరుకపరచుకుంటున్నాడు, ప్రతి హృదయానికి అతి సమీపమున ఉంటున్నాడు. ఆయన పరిపూర్తికావించిన రక్షణ కార్యము ద్వారా, ఆత్మవరముల ద్వారా సాధ్యమవుతుంది. ఉత్థానక్రీస్తు తన ఆత్మ ద్వారా ప్రతి జీవిని కలుసుకుంటున్నాడు (యోహాను 14:26 – ఆత్మ ప్రేరణ, ఆత్మ ప్రబోధన). ఈ ఆత్మ కార్యములు, ప్రత్యేకవిధంగా, తాను సంకల్పించి, స్థాపించి, సువర్తాసేవకై పంపిన శ్రీసభ ద్వారా – శ్రీసభ మధ్యవర్తిత్వ సేవద్వారా జరుగుతున్నాయి. అందుకే శ్రీసభ 'దైవప్రజలు' గా, 'ఆత్మ నిలయంగా', 'క్రీస్తు సంస్కారము' గా పిలువబడుతుంది. "శ్రీసభ – దేవుడికీ మానవులకు మధ్య వొనగూడే సఖ్యతకు సంఘీభావానికి, మానవుల మధ్య పరస్పరం నెలకొనే సయోధ్యకూ సౌహార్దానికి సంకేతం, దివ్యసంస్కారం. అంటే దేవుడికీ మానవుడికి మధ్య, మానవులకు మానవులకు మధ్య అలలారే సాన్నిహిత్యానికి శ్రీసభ ఒక సంకేతంగా నిలువడమే కాకుండా, వారి మధ్య సఖ్యతా సంఘీభావాలను నెలకొల్పే ఏకైక సాధనంగా కూడా వర్ధిల్లుతుంది" (ద్వితీయ వాటికన్ మహాసభ, "లోకానికి వెలుగు శ్రీసభ" (LG 1). అంతేకాదు, "లౌకిక మానవసమాజంలో సాకారమైన నిర్దిష్టమైన వ్యవస్థగా కొనసాగుతోన్న శ్రీసభ ద్వార క్రీస్తు భగవానుడు, లోకంలోని మానవులందరికీ సత్యప్రబోధం చేస్తున్నాడు, కృపావరాలను ప్రసాదిస్తున్నాడు" (LG 8). ఇంకనూ, "దైవకుమారుడైన క్రీస్తు నరావతారుడయ్యాక ఆయన తాల్చిన మానవస్వభావం ఆయన దైవస్వభావానికీ దైవ సంకల్పం ప్రకారం లోకాన్ని రక్షించడానికి ఏ విధంగా సమర్ధవంతమైన సాధనంగా ఉపకరించిందో – అదే విధంగా శ్రీసభ సామాజిక వ్యవస్థ – క్రీస్తు ప్రభు హస్తాలలో రక్షాసాధనంగా ఉపకరిస్తుంది. ప్రభు ఆత్మశక్తితో శ్రీసభ సామాజిక వ్యవస్థ చైతన్యవంతమవుతుంది, శక్తివంతమవుతుంది. ఈ వ్యవస్థ ద్వారానే ప్రభువు తన 'దివ్యదేహా'న్ని వికాసవంతం చేస్తాడు, బలోపేతం కావిస్తాడు (ఎఫేసీ 4:15)" (LG 8).

శ్రీసభ క్రీస్తుని దివ్యసంస్కారం. అనగా, అది క్రీస్తుని సజీవ చిహ్నం. అది రాత్రివేళలో వెలుగు చంద్రుని ప్రతిబింబింపజేయు ఒక అద్దము వంటింది. పునీత అంబ్రోసు అంటాడు: 'శ్రీసభ తనకు తానుగా ప్రకాశించదు, అది క్రీస్తుని నుండి పొందు కాంతివలన ప్రకాశిస్తుంది' (St.Ambrose, Hexaemeron 4, 8, 32). శ్రీసభ ద్వారా ఆత్మ శక్తి వలన యేసు ప్రతి నరునికి సఖ్యతా అనుగ్రహమును ఇస్తున్నాడు. శ్రీసభ – క్రీస్తుని దేహము, అయన ఒసగిన రక్షణము. మానవులందరిలో ఒక సహోదరభావమును, సుహృదయ మనసుకును స్థిరపరచు ఒక సంస్థగా, శ్రీసభ మానవులందరి తరుపున దేవుని 'సంస్కారము'గా వెలుగొందుతుంది. ఇక్కడ శ్రీసభ 'సమాజముగా అందరికీ మరియు వ్యక్తిగతంగా ఒక్కొక్కరికీ రక్షణ సఖ్యతను ప్రసాదించు దివ్యసంస్కారముగా సాగుతుంది. ఒక్కమాటలో, "లోకంలోని ప్రతి వ్యక్తికీ కనుల ఎదుట సాక్షాత్కరించి సదా అందుబాటులో ఉండే రక్షా సాధనంగా దివ్య సంస్కారంగా శ్రీసభ వర్ధిల్లాలన్నది దేవుని సంకల్పం" (LG 9, 48; GS 45). శ్రీసభ క్రీస్తుని దివ్యసంస్కారముగా అయన బోధనాసత్యములను లోకానికి ప్రకటిస్తుంది, అయన రక్షణఫలములను ప్రతినరునికి అందుబాటులో ఉంచుతుంది. తానే నిర్మించి, నడిపిస్తున్న శ్రీసభలో యేసుక్రీస్తు తన ఆత్మద్వారా కొలువై ఉన్నాడు కాబట్టి, అది క్రీస్తుకు ఒక సంస్కారం.

## 04. దివ్యసంస్కారం – శ్రీసభ సంపద

"వచ్చి చూడుడు" (యోహాను 1:39). ఇది 'బోధకుడా! నీవు ఎక్కడ నివసించుచున్నావు' అని అడిగిన ప్రశ్నకు యేసు తన శిష్యులకు ఇచ్చిన సమాధానం. అలాగే, "ప్రభువును తెలుసుకోవడం ఎలా?" అను ప్రశ్నకు, శ్రీసభ జవాబు – 'రండి, చూడండి'. శ్రీసభ తన సంఘీభావ సాన్నిహిత్యంలో (fraternal communion) యేసుసన్నిధిని చూపడం మాత్రమే కాదు, ఆయన హృదయంనుండి పెల్లుబికి ప్రవహించు అనుగ్రహతరంగిణిని (channels of grace) విశ్వాసుల అనుభవమునకు తెస్తుంది. ఆ అనుగ్రహతరంగిణి – దివ్యసంస్కారములు. ఈ కార్యములలో క్రీస్తు తన సంఘమధ్యవర్తిత్వం ద్వారా తానే స్వయంగా తన సన్నిధిని ప్రదర్శిస్తున్నాడు, విమోచనక్రియలను పూర్తి చేస్తున్నాడు. దివ్యసంస్కారాల ద్వారా ఉత్థాన క్రీస్తు మన అనుదిన జీవితాన్ని తాకుతున్నాడు.

క్రీస్తు, శ్రీసభ, దివ్యసంస్కరముల మధ్య ఉన్న గోచరమైన మరియు అగోచరమైన సన్నిహిత సంబంధం ఒక చారిత్రిక లక్షణము (historical character) కలిగియుంది. దివ్యసంస్కార ఘట్టములు యేసుక్రీస్తునుండి జనిస్తున్నాయి. అది ఆయనే సంకల్పించబడినవి, స్థాపించబడినవి. దివ్యసంస్కారములు క్రీస్తు సమర్పణకు, అయన విశ్వసనీయతకు, అయన ప్రేమ సమీపతకు దర్పణములు. అలాగే, దివ్యసంస్కారములు వాస్తవరూపం దాల్చి సాంగ్యములుగా మారి మనకు అందించబడినది శ్రీసభ ద్వారా అని గ్రహించాలి. శ్రీసభను సంకల్పించి స్థాపించిన క్రీస్తువే, శ్రీసభ ద్వార - శ్రీసభను సాధనంగా చేసుకొని - దివ్యసంస్కారములను సంకల్పించి స్థాపించి మానవునికి అందిస్తున్నాడు. అందువలన ఇవి క్రీస్తునుండి ఉద్భవిస్తున్నాయి, శ్రీసభద్వారా ప్రవహిస్తున్నాయి. ఇవి నూతన 'ఒడంబడిక' కు సంకేతములు. జ్ఞానస్నానం (మత్తయి 29:20), దివ్యసత్ప్రసాదం (మార్కు 14:22-25, 1 కొరింతీ 11:23-26), సఖ్యతాసాంగ్యం (యోహాను 20:21-23), పవిత్ర అభిషేకం - గురుత్వం (లూకా 22-19, 1 కొరింతీ 11:24-25), దృవీకరణ అభ్యంగనం (అ.కా. 8:14-17), వ్యాధిగ్రస్తుల అభ్యంగనం (మార్కు 6:13-14, లూకా 9:1, యాకోబు 5:14 నుండి), పవిత్రవివాహము (మత్తయి 19:3-6, ఎఫేసీ 5:22-27). వీటిద్వారా మానవజీవితంలోని ప్రతీ ముఖ్యమైన దశను దేవుడు సందర్శిస్తున్నాడు. మనిషి జన్మమును జ్ఞానస్నానం ద్వారా, ఎదుగుదలను బద్రమైన అభ్యంగనం ద్వారా, పోషణను దివ్యసత్ప్రసాదం ద్వారా, సఖ్యతను పాపసంకీర్తనం ద్వారా, స్వస్థతను వ్యాధిగ్రస్తుల అభ్యంగనం ద్వారా, సామాజికంగా వ్యవస్థ స్థాపనను వివాహం ద్వారా, సంఘఆధ్యాత్మిక నడిపింపును గురుత్వం ద్వారా దేవుడు మన జీవితాలకు సమీపములో ఉన్నాడు, ఆ దశలలోని మాధుర్యమును గ్రోలేలా మనలను బలపరుస్తున్నాడు. సంపూర్ణతకు సూచనగా ఉన్న 'సప్త' సంస్కారాలను శ్రీసభ 'ఆయుధ ఉత్ప్రేరకం' (Instrumental Cause) ద్వారా క్రీస్తు మనకు అందిస్తున్నాడు.

దివ్యసంస్కారములను కొనియాడడం అనునది ఒక అనుగ్రహ సంఘటన, ఒక కృపావర వేడుక. దేవుడు తన కుమారుని మూలమున మనకు ప్రసాదించిన

ప్రేమను అనుభూతి చెందుట ఈ వేడుక ఫలం. ఒకనాడు మరియను ఆవహించి క్రీస్తుని ఆమె గర్భంలో జన్మింపజేసిన పవిత్రాత్మ ఈ దివ్యసంస్కార సంఘటన ద్వారా శ్రీసభను తన 'నీడ'తో ఆవరించి క్రీస్తును మన హృదయంలో ఉదయింపజేస్తాడు. అందువలన, దివ్యసంస్కారములను 'ఒక పండుగ'గా కొనియాడడం మన ఆత్మవికాసానికి శ్రేయస్కరం: అది క్రీస్తు శ్రీసభ ద్వారా మన జీవితాలలో నెరవేర్చు ఒక ఘనమైన ఘటన. ఈ దివ్యసంస్కారముల ద్వారా ఒక జీవితం ఉద్భవిస్తుంది: సంఘజీవితం–సేవాజీవితం, సమర్పణ జీవితం–సువార్తా జీవితం, క్రీస్తుజీవితం–క్రైస్తవ జీవితం. దీనిద్వారా ఈ ఇహలోక జీవితం మరో పరలోక జీవితంతో ఏకమవుతుంది. 'రండి–చూడండి' (యోహాను 1:39) తో మొదలైన సంస్కార వేడుక, 'వెళ్లి–అలాగే చేయుము' (లూకా 10:37) అను ఒక కర్తవ్యంతో ముగుస్తుంది. అవును, పరలోక సమరీయుడు మన 'పాపపుస్థితిని' – పడిపోయిన గతిని – ఒకటి, కరుణతో చూచాడు. రెండు, పరలోకంనుండి దిగివచ్చాడు. మూడు, మనలను తన హస్తములలోకి తీసుకుంటున్నాడు. నాలుగు, ఆత్మ అను తైలముతో అభిషేకిస్తున్నాడు. ఐదు, తన సిలువ రక్తమను ద్రాక్షారసముతో గాయములను స్వస్థపరుస్తున్నాడు. ఆరు, మనలను శ్రీసభ ను సత్రమునకు సంరక్షణకై అప్పగిస్తున్నాడు. ఏడు, మనం చెల్లించవలసిన పరిహారధనమును తానే చెల్లిస్తున్నాడు. సర్గలోక సమరీయుని సప్త క్రియలలో సప్త సాంగ్యములు నిగుప్తమై ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కావున, దివ్యసంస్కారములు శ్రీసభ స్వభావము మరియు సంపద.

## 05. దివ్యసంస్కారాలు – కృపానుగ్రహసాధనం

నూతన నిబంధన సంస్కారాలకు క్రీస్తు స్థాపకుడు. క్రైస్తవ జీవితంలోని ప్రధాన దశలను, సందర్భములను ఈ ఏడు దివ్యసంస్కారములు దివ్యానుగ్రహము ను అందిస్తాయి. వీటిని 'సజీవ సర్వం' గా శ్రీసభ అభివర్ణిస్తుంది. ఈ సప్త సర్వమే – మన జీవిత పర్వం. ఈ సంస్కారములు మూడు భాగాలుగా విభజింపబడి ఉన్నాయి: ప్రవేశ సంస్కారాలు (జ్ఞానస్నానం, ధృవీకరణ అభ్యంగనం, దివ్య సత్ప్రసాదం), స్వస్థతా సంస్కారాలు (సఖ్యతాసాంగ్యము మరియు వ్యాధిగ్రస్తుల

అభ్యంగనం), సమాజసేవా సంస్కారములు (అభిషేక సంస్కారం, వైవాహిక సంస్కారం). ఈ సప్త సంస్కారముల ద్వార దేవుడు తన కృపానుగ్రహమును పరంపరగా – ఎడతెరపి లేకుండా – కురిపిస్తున్నాడు).

**జ్ఞానస్నానం – అనుగ్రహం:** జ్ఞానస్నానం ద్వారా అన్ని పాపాలకు – ఆది పాపం, వ్యక్తిగత పాపాలకు – క్షమాపణ ఉంటుంది, అలాగే పాపానికి పడే శిక్షను కూడా తొలగిపోతుంది. కొత్తజీవితమును ప్రసాదించి వ్యక్తిని 'దేవుని దత్తపుత్రునిగా', పవిత్రాత్మకు ఆలయంగా, నూతనసృష్టిగా మారుస్తుంది. క్రీస్తు శరీరమైన శ్రీసభలో మనలను విలీనం చేస్తుంది. క్రైస్తవుల సమైక్యతకు ఇది ఒక పునాదిని వేస్తుంది – క్రీస్తులో పునర్జన్మం పొందినవారందరూ ఒకటిగా జీవిస్తారు. ఇది క్రైస్తవునిపై ఒక చెరగని ఆధ్యాత్మిక ముద్రను వేస్తుంది – ఈ ముద్రను ఏ పాపముకూడా చేరిపివేయలేదు, అందుకే ఒకసారి తీసుకున్న జ్ఞానస్నానమును మళ్ళీ తీసికోకూడదు.

**ధృవీకరణ అభ్యంగనం – అనుగ్రహం:** ధృవీకరణ సాంగ్యం జ్ఞానస్నాన కృపావరాన్ని అధికం చేసి, బలోపేతం చేస్తుంది. దీని ఫలములు: అబ్బా, తండ్రీ అని పిలిపించే దేవుని పుత్రత్వాన్ని మరింత లోతుగా వేళ్ళూనజేస్తుంది. క్రీస్తుతో ఐక్యతను నిశ్చలంగా నిలుపుతుంది. పవిత్రాత్మ వరాన్ని మనలో పెంచుతుంది. శ్రీసభతో మనకున్న బంధాన్ని మరింత బలపరుస్తుంది. క్రీస్తుకు సత్య సాక్షులుగా మలిచి, విశ్వాసాన్ని పరిరక్షింపడానికి, ధైర్యంగా క్రీస్తు నామాన్ని ప్రకటించడానికి, సిలువపట్ల సిగ్గుపడకుండా ఉండడానికి అవసరమైన పవిత్రాత్మ ప్రత్యేకశక్తిని అనుగ్రహిస్తుంది.

**దివ్యసత్ప్రసాదం – అనుగ్రహం:** ప్రభువుతో ప్రేమలో బంధిస్తుంది. స్వల్ప పాపములను క్షమిస్తుంది, చావైన పాపాలనుండి కాపాడుతుంది. క్రీస్తు మార్మిక దేహముగా శ్రీసభ ఐక్యతను ఇది మరింత బలపరుస్తుంది. ఇది పరలోక మహిమకు వాగ్దాన చిహ్నం – శాశ్వత జీవితం ప్రసాదిస్తుంది. పరలోక విందురుచికి ఇది భూమిపైన ఒక ముందస్తు రుచి – పరలోక సాంగత్యము అనగా కన్యమరియతో, దూతలతో, పునీతులతో ఐక్యతను అనుగ్రహిస్తుంది.

**సఖ్యతాసాంగ్యం – అనుగ్రహం:** దేవునితో సఖ్యత సాధ్యపడుతుంది – పోగొట్టుకున్న కృపావరాన్ని వ్యక్తి మరల సాధిస్తాడు. శ్రీసభతో సఖ్యత ఏర్పడుతుంది. చావైన పాపాల వలన వచ్చిన శాశ్వత శిక్ష (నిత్య శిక్ష) తొలగిపోతుంది. పాపంవలన సంభవించిన తాత్కాలిక శిక్ష (అనిత్య శిక్ష) కొంతవరకైనా తొలగిపోతుంది. అంతరాత్మకు శాంతి, ప్రశాంతత, ఆధ్యాత్మిక ఓదార్పు కలుగుతుంది. క్రైస్తవ పోరాటం కోసం ఆధ్యాత్మిక బలం సమకూరుతుంది. పరిపూర్ణ ఫలం ద్వారా తాత్కాలిక శిక్ష విశ్వాసులకు తొలగిపోతుంది. పరిపూర్ణ ఫలాన్ని తమ కోసం గాని, శుద్ధీకరణ స్థితిలోని ఆత్మలకోసం గాని ఆపాదించవచ్చు.

**వ్యాధిగ్రస్తుల అభ్యంగనం – అనుగ్రహం:** తన మేలుకోసం, సర్వ శ్రీసభ మేలు కోసం క్రీస్తు శ్రమలలో రోగిని ఐక్యపరుస్తుంది. వృద్ధాప్యం వలన గాని, వ్యాధి వలన గాని వచ్చే బాధలను ఒక క్రైస్తవునిగా స్వీకరించి సహించడానికి బలమును, శాంతిని, ధైర్యమును ప్రసాదిస్తుంది. పాపావిమోచన సంస్కారం ద్వారా క్షమాపణ సాధింపలేని స్థితిలో ఉంటే, రోగికి పాప క్షమాపణ లభిస్తుంది. అతని ఆత్మరక్షణకు మేలుజరిగితే ఆరోగ్యం కుదుట పడుతుంది. శాశ్వత జీవానికి దాటి వెళ్ళడానికి మార్గం సిద్ధం చేస్తుంది.

**యాజకాభిషేకం – అనుగ్రహం:** ఇందులో రెండు ప్రధాన ఫలాలు దొరుకుతాయి: అక్షయ ముద్ర – పవిత్రాత్మ క ృపావరం. అక్షయ ముద్ర ద్వార అభ్యర్థి క్రీస్తు అనురూపాన్ని ధరించి, క్రీస్తు ప్రతినిధిగా అయన గురువు బోధకుడు రాజగు త్రివిధ విధుల్లో పాలుపంచుకునే సామర్థ్యం పొందుతాడు. పవిత్రాత్మ కృపావరం ద్వారా అభ్యర్థి కాపరిగా వివేకంతో బలంతో తన శ్రీసభకు మార్గ దర్శకత్వం వహించడానికి, దాన్ని సంరక్షించడానికి, అందరికి తన ఉదార ప్రేమను పంచుతూ, ప్రత్యేక ప్రేమను పేదల పట్ల, వ్యాధిగ్రస్తుల పట్ల, అవసరములో ఉన్నవారి పట్ల కనబరచడానికి ఇది ఆధ్యాత్మిక బలమును అనుగ్రహిస్తుంది.

**జ్ఞానవివాహం – అనుగ్రహం:** పవిత్ర వివాహం – క్రీస్తు శ్రీసభల ఐక్యతను సూచిస్తుంది, క్రీస్తు శ్రీసభను ప్రేమించిన విధంగా దంపతులు ఒకరినొకరు ప్రేమించుకోడానికి కృపావరమును అందిస్తుంది. దంపతుల మానవప్రేమను

పరిపూర్ణం చేస్తుంది. అవిచ్ఛిన్న ఐక్యతను బలపరుస్తుంది. శాశ్వత జీవానికి వెళ్ళు మార్గంలో పవిత్రపరుస్తుంది.

## 06. దివ్యసంస్కారాలను ప్రార్థించుదాం

దివ్యసంస్కారముల వేడుక క్రీస్తును కలుసుకొనుటకు నిర్ణయించబడిన ఒక స్థలము. అందువలన, వీటిని ఒక లోతైన విశ్వాసంతో, ప్రార్థనతో కొనియాడాలి. దివ్యసంస్కారం దేవుడు ప్రసాదించే అపురూపమైన కానుక. మరి ఆ కానుకకై భక్తితో అర్థించాలి, కృతజ్ఞతాభావంతో అందుకోవాలి, మన హృదయాన్ని ఆయనకు అందుబాటులో ఉంచాలి, అయన సంకల్పాన్ని ఆరాధనాభావంతో అనుసరించాలి. ప్రార్థించు విశ్వాసి దేవుని పరిపూర్ణ సంస్కారమైన క్రీస్తుతో ఐక్యమవుతాడు, క్రీస్తుని సంస్కారమైన శ్రీసభతో సమైక్యంగా ఉంటాడు, దివ్యసంస్కారాలలో అనుగ్రహింపబడు కృపను పొందుటకై తనను తాను సిద్ధపరచుకుంటాడు, పొందిన కృపను ఫలవంతం చేస్తాడు. అందువలన, దివ్యసంస్కారములను జరుపుకోవడం అంటే క్రైస్తవ ప్రార్థనా పరమరహస్యంలోనికి ప్రవేశించడం – ఈ ప్రార్థన వ్యక్తిగతమైనది కాదు, ఇది దైవర్చనకార్యానికి సంబంధించినది. దైవర్చనలో ఈ ప్రార్థన తన ఆధారమును, తన అంతిమ లక్ష్యమును, తన ఆదర్శమును కలిగియుంది.

**ప్రార్థన అంటే:** క్రీస్తుని అనుకరించడం. క్రీస్తుని అనుకరించడం అంటే – దైవవాక్కును ఆలకించడం, దివ్యసాంగ్యాలలో దేవుని కలుసుకొనడం, అనగా మనలో నివసిస్తున్న క్రీస్తులో లీనమై జీవించడం (ఎఫేసీ 3:14). దివ్యసంస్కారముల సాంగ్యముద్వారా క్రీస్తు మన మధ్యకు దిగివస్తున్నాడు, మన మధ్య తన 'గుడారము' ను స్థిరపరుస్తున్నాడు, మన జీవితాలలో తన స్థలాన్ని, స్థానాన్ని పదిలం చేసుకుంటున్నాడు. ప్రార్థించడం అంటే – క్రీస్తు మరణంలో పాలుపంచుకోవడం, ఆయన ఉత్థానభాగ్యమునకు పాత్రులు కావడం. మన జీవితం ప్రార్థన నుండి వెల్లుబికి వస్తుంది. సిలువపై క్రీస్తును అనుకరించిడం అంటే – ఆధ్యాత్మిక అనుభూతిలో మన ఎడారిబ్రతుకును గ్రహించడం. అంతేకాదు, పాపములో, సాతాను బానిసత్వములో, సులభంగా దాటలేని బలహీనతలో, అనగా –

చిమ్మచీకటి బ్రతుకులో – సిలువరహస్యమును ప్రార్ధనాపూర్వకంగా అనుభవించడం. దివ్యసంస్కారములను ప్రార్ధించడం అంటే – త్రియేక దేవుని జీవములో, ప్రేమలో పాలుపంచుకొనడం. ప్రార్ధన – దివ్యసంస్కారం దేవుని సన్నిధి అని నేర్పుతుంది, దేవుని కొరకు జీవించేలా మానవుని ప్రేరేపిస్తుంది. కావున, దివ్యసంస్కారములను కేవలం మేధస్సుతో కాదు, మనసుతో జరుపుకోవాలి. ప్రార్ధనతో వాటి లోతుల్లో ప్రవేశించాలి. వాటి ద్వార మన అంతరంగంలో 'కొలువై ఉండు క్రీస్తు' ను కలుసుకోవాలి.

## 07. ముగింపు – దివ్యసంస్కరాలను జీవించుదాం

దివ్యసంస్కారములు కృపానిలయములు. అవి క్రైస్తవజీవితానికి ఒక సెలయేటి ఊట, మనసులను నింపే నూతన మన్నా భోజనం, విశ్వాసంలో నడిపించే ఆత్మానుగ్రహం. సజీవ దేవుడు వాటిద్వార ఒక క్రొత్తరూపమును ధరిస్తున్నాడు, మన చరిత్రలో ప్రవేశిస్తున్నాడు. దీని ద్వార మనమూ ఒక 'నూతన రూపమును' సంతరించుకొనగలము. దివ్యసంస్కారములలోని 'కృపానుగ్రహం' మనలను తండ్రికి ప్రియమైన బిడ్డగా, కుమారునికి స్నేహితునిగా, ఆత్మకు ఆలయంగా చేస్తుంది.

కావున, దివ్యసంస్కారముల భాగ్యమును స్వీకరించిన వారు ఒక పిలుపును కూడా పొందుతున్నారు: బాధ్యతను జీవించాలి. దేవుని ఎదుటగా ఎంచుకున్న మార్గాన్ని అవలంభించుటకు సంసిద్ధం కావాలి. దేవుని ఎదుట బాధ్యతగా ఉండడం అంటే – ఎటువంటి విశ్వాస విపత్కర పరిస్థితి వచ్చినా, అంతరాత్మకు విధేయించడం, తండ్రికి ప్రీతికరముగా ప్రవర్తించడం. ఈ బాధ్యతలు రెండు. మొదటిది: దివ్యసంస్కార కృపను పొందిన విశ్వాసి ప్రాపంచిక సర్వమును విడనాడి, క్రీస్తులో మాత్రమే తన విలువైన జీవితమును కనుగొంటాడు. కాబట్టి – ప్రభుకొరకైన సమర్పణ మనకు ప్రసాదిస్తుంది. రెండవది – దివ్యసంస్కార కృపను పొందిన విశ్వాసి స్వార్ధపూరిత అహమును అంతం చేసి, సంఘంతో సఖ్యత కలిగి, ఇతరులతో సహోదరభావంతో నడుచుకుంటాడు. కాబట్టి – పరునికొరకైన సేవాతత్పరత మనకు అనుగ్రహిస్తుంది. ఈ రెండు బాధ్యతలను స్వీకరించి, ఆచరణలో పెట్టి,

నిజమైన క్రైస్తవునిగా, క్రీస్తు శిష్యునిగా, విశ్వాస సాక్షిగా బ్రతకడమే దివ్య సంస్కారములను జీవించడం. ఈ బాధ్యతను మదిలో, హృదిలో నిరతం మోద్దాం. నిత్యజీవితముకై సాగిపోదాం.


## Bibliography


1. ద్వితీక వాటికన్ మహాసభ అధికార పత్రాలు (Vatican Council II Documents), జీవన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ప్రింటింగ్, సికిందరాబాద్ 2009.
2. కతోలిక శ్రీసభ సత్యోపదేశం (Catechism of the Catholic Church), ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సత్యోపదేశ్ విభాగం, వరంగల్, 2005.
3. Denzinger Henry, *The Sources of Catholic Dogma*, Preserving Christian Publications, New York, 2009.
4. Karl Rahner and Herbert Vorgrimler, *Theological Dictionary*, Herder and Herder, New York 1965.
5. Bruno Forte, *Piccola Introduzione ai Sacramenti*, Periodici San Paolo, Milano 1994.
6. Carmine di Sante, *Celebrare la Vita: Viaggio nel mondo dei Sacramenti*, Editrice Elle Di Ci, Torino 1991.


❈ ❈ ❈ ❈

# దైవసంస్కారాల అవగాహనకు యేసుక్రీస్తు భాష్యార్థ వ్యాఖ్యానమే కీలకం

- ఫాదర్ డా॥ పి.ఆర్. జాన్, ఎస్.జె.



**ఉపోద్ఘాతము**

ఇటీవల నేను రిచర్డ్ రోహర్ (2019) రచించిన 'సార్వత్రిక క్రీస్తు' (The Universal Christ) అనే పుస్తకాన్ని చదివినప్పుడు, ఈ పుస్తకంలోని ఇతివృత్తం పునీత పౌలు గారు, పితృపాదులు ప్రస్తావించిన "విశ్వ క్రీస్తు" (Cosmic Christ) కాక మరొకటి కాదని స్ఫురించింది. మరుగున పడిన "విశ్వక్రీస్తు" మనము చూచు, నమ్ము నిరీక్షించు విషయముల ద్వారా పరివర్తన కలుగజేయు స్వభావము కలవాడు అనే వాస్తవాన్ని రోహర్ అవలోకనము చేయుచున్నాడు. క్రీస్తు మనుష్యావతారం అనేది ఒకనాటి చరిత్ర కాదు, కాని ఒక సంఘంటన, (Christ Event). రక్షణ ప్రణాళికలో మనుష్యావ తారమునకు ముందే తండ్రి దేవుడు సృష్టినంతా తన ఆత్మతో నింపెను. తన మాటలు, చేతలు అద్భుత కార్యాల ద్వారా క్రీస్తు ప్రజలకు నిరీక్షణ (ఆశ), విముక్తి, రక్షణ సందేశాలను అందించాడు. దైవ సంస్కారాల ద్వారా క్రీస్తు మరియు దైవరాజ్య స్థాపన ప్రజలకు అందుబాటులో వుంటాయి. క్రీస్తునందు క్రైస్తవులు దేవుడు మానవాళితో ప్రత్యేకముగా సంభాషించు విధానమును గుర్తిస్తారు. దైవ సంస్కారాల ఆచరణ దైవ ప్రజలు తాము పరలోకములో చవిచూడబోవు నిత్య ప్రేమానందనముల యొక్క ప్రతిధ్వనిగా ఇహలోకములో ప్రత్యక్షమగునట్లు చేయును.

ఈ వ్యాసములో మొదటిగా, నేను త్రియేక దేవుడు సంస్కారాలకు మూలము అనే అంశముపై దృష్టిని కేంద్రీకరింపజేస్తూ, రెండవదిగా, విశిష్టముగా

క్రీస్తు యొక్క మానవత్వము దైవ సంస్కారాల అవగాహనకు సాధనము అని వివరిస్తూ (Hermeneutical Interpretative key), చివరిగా శ్రీసభ క్రీస్తు యొక్క సంస్కారము అని తేట తెల్లము చేస్తూ ముగిస్తాను.

## దైవ సంస్కారాల మూలము త్రియేక దేవుడు

దైవ సంస్కారాల మూలం దేవుడే. అదృశ్యమైయున్న దైవానుగ్రహాన్ని (Invisible Grace) దేవుడు ప్రత్యక్షమైన సంజ్ఞల (Visible Signs – మానవ శరీరము, మనుష్యావతారము) ద్వారా వెల్లడి చేసెను. వాక్కు శరీరధారియై మన మధ్య నివసించక మునుపే సృష్టి అంతటిలో దైవ అనుగ్రహ విలువలు పరిపూర్ణముగా గుప్తమైయున్నవి. ఇది కేవలం సృష్టి (మహత్యం) వలన గాక, మహిమ గల వాక్కు యొక్క శక్తి వలననే. అందువలననే భక్తుడు అగు టాయ్‌లార్డ్ దె షార్డిన్ (Teilhard de Chardin) "సృష్టి అంతటిలో ప్రతి యొక్కటి పవిత్రమైనదే" అని అభిప్రాయ పడ్డాడు. అంతే గాక, బెర్నార్డ్ క్రూక్ ఈ విధంగా వ్యక్తంచేశాడు: "మానవులమైన మనమంతా దైవ సంస్కారాల రూపంలో జీవిస్తున్నాము". జర్మన్ మార్టినెజ్ ఈ విధంగా విశదీకరించారు: "దైవ సంస్కారాలు సార్వత్రికముగా పారమార్థిక జ్ఞానమును, చైతన్యమును కలిగించు మూల సాధనములు. ఫ్రాన్సిస్ పాపు గారు "మీకే స్తోత్రం!" (*Laudato Si*, 2015) అను విశ్వలేఖలో ఈ నిగూఢ రహస్యాల ఉనికిని కనుగొంటు ఈ క్రింది విధంగా అంటారు:

*అనంత విశ్వం దేవునియందు వికసిస్తుంది. దేవుని సన్నిధానంతో విశ్వం పరిపూర్ణమవుతుంది. కనుక, సృష్టిలోని ప్రతి వృక్షపత్రంలోను, ప్రతి పర్వత శ్రేణిలోను, ప్రతి మంచు బిందువులోను, ప్రతి పేదవాని ముఖంలోను నిగూఢమైన అర్థమేదో కనిపిస్తూంటుంది.*

*బహిర్గత ప్రపంచం నుంచి ఆంతరంగిక ప్రపంచంలోనికి ప్రవేశించి ఆత్మలో కొలువుదీరిన దేవుని దర్శించటం మాత్రమే ప్రధానం కాదు, సృష్టిలోని సకల ప్రాణులలోను సమస్త వస్తుజాలంలోను దేవుని కనుగొనగలగాలి.*

*పునీత బొనవెంతూరు గారు ఇలా అంటారు: "మనం దేవుని కృపకు పాత్రులమయ్యే కొద్దీ మన తపోధ్యానం గాఢతను పొందుతుంది. అప్పుడు మనం*

*అంతరంగలో కంటే బహిర్గత ప్రపంచంలో - సకల ప్రాణులలో సమస్త వస్తుజాలంలో దేవుని దర్శించగలుగుతాం".* (L.S.No. 233)

ఇంకా ఫ్రాన్సిస్ పాపుగారు ఈ విధంగా నిర్ధారిస్తున్నారు:

*ఇకపోతే - దివ్య సంస్కారాల ద్వారా దేవుడు ప్రకృతిని పారలౌకిక జీవానికి వాహికగా మలచారు. అలాగే - దైవారాధనలో మనం ఉపయోగించే భౌతిక పదార్థాలు నూతన పరమార్థాన్ని పొందుతున్నాయి. నీరు, తైలం, నిప్పు, వివిధ వర్ణాలు - మొదలైనవన్నీ మన దైవార్చనలో అంతర్భాగాలవుతున్నాయి. దైవార్చనలో మనలను ఆశీర్వదించే పవిత్రహస్తం దేవుని అపార ప్రేమకు సంకేతంగాను, యేసు క్రీస్తు సాన్నిహిత్యానికి గురుతుగాను నిలుస్తుంది. అవును ఈ ఐహిక జీవన యాత్రలో మనతో కలసి నడవడానికే యేసుప్రభువు పరలోకం నుంచి దిగి వచ్చారు, మనకు నవజీవం ప్రసాదించారు. జ్ఞానస్నాన దివ్యసంస్కారంలో పసిబిడ్డ తలపై ప్రోక్షించే నీరు ఈ నూతన జీవానికి గురుతుగా ఉంటుంది.*

*దేవుని చేరువకావడం అంటే - ప్రపంచం నుంచి పలాయనం కావడం కాదు, ప్రకృతికి దూరం కావడం కాదు..... క్రైస్తవుల విశ్వాసం ప్రకారం - భౌతిక ప్రపంచంలోని ప్రాణులన్నీ మనుష్యావతారం దాల్చిన దేవుని వాక్కు ద్వారానే యథార్థమైన అర్థాన్నీ పరమార్థాన్నీ పొందుతాయి. అవును. భౌతిక ప్రపంచంలోని ఒక భాగాన్ని దైవ కుమారుడు తనలో అంతర్భాగంగా మలచుకున్నారు, తద్వారా భౌతిక ప్రపంచంలో పరివర్తనమనే బీజాన్ని నాటారు.*

*"క్రైస్తవ మతం భౌతిక ప్రపంచాన్ని తృణీకరించదు. నిజానికి - భౌతిక పదార్థాలతో కూడిన మానవదేహాన్ని పవిత్రాత్మకు ఆలయంగా భావిస్తుంది. అలాగే - భౌతిక దేహం ద్వారానే మానవులు యేసు ప్రభువుతో ఏకం కాగలుగుతారని క్రైస్తవ మతం నమ్ముతుంది. ఎందుకంటే - లోక రక్షణ కోసం సాక్షాత్తూ దైవ కుమారుడైన యేసు ప్రభువే దేహాన్ని ధరించారు".* (L.S.No. 235)

చరిత్ర అంతట కతోలికులు, దేవుడు భౌతిక ప్రపంచం, అనగా సృష్టి ద్వారా తనను తాను బయలుపరుచుకొనెను, అను స్థిరమైన నమ్మకాన్ని

కలిగియున్నారు (దైవ అనుగ్రహ సూత్రం). సామాన్య ప్రజలలో ఆదరణ పొందిన మత సాంప్రదాయాలు, ఆచరణలు దైవ అనుగ్రహ సూత్రాల యొక్క ఆవశ్యకతను, ఔన్నత్యాన్ని కీర్తిస్తాయి. ఉదా: తెలుగు కతోలికులు తమ ఇళ్ళలో బలిపీఠాన్ని నిర్మించి పుష్పాలతో అలంకరించుట, పునీతులు, ప్రకృతి మొదలగు చిత్ర పటాలను అమర్చుట అనునవి దేవుడు తనను స్పష్టమైన రీతిలో సాక్షాత్కరించుటకు నిదర్శనం. కాల క్రమేణా ఈ ఆధ్యాత్మిక అనుభవ అనుభూతి వారి అంతరంగాలలో ముద్రించుకొనిపోతుంది. తత్ఫలితముగా దేవుడు, తోటివారి యెడలను, మరియు ఈ ప్రపంచం పట్ల గౌరవ భావాన్ని కలుగ జేస్తుంది. అంతే గాక, దైవ ప్రజలు తమను తాము నూత్నీకరించుకొని, ఉత్తమ వ్యక్తులుగా జీవించుటకు తోడ్పడుతుంది. ఒకరి పట్ల ఒకరు దైవ అనుగ్రహంతో జీవించుటకు ప్రేరేపిస్తుంది. అంతేగాక వారు తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో నిజమైన సౌందర్యము గల విషయాల వైపు ఆకర్షితులవుతారు. నిజమైన సౌందర్యము దేనియందున్నను, అది దేవుని స్వరూపాన్ని ప్రతిబింబిస్తుంది. ఇటువంటి సత్యపూరితమైన సౌందర్యమే ఎల్లవేళలా మనలను నడిపిస్తూ, ఈ ప్రపంచములో ఉన్న మంచిని గ్రహించుటకు మన శాయశక్తులా పోరాడుటకు పురికొలుపుతూ, సత్యాన్వేషణ పథంలో పయనించునట్లు చేస్తుంది.

## యేసు క్రీస్తు భాష్యార్థ వ్యాఖ్యాన కీలకం

### అ) అదృశ్యుడైన దేవుని రూపం క్రీస్తు

క్రీస్తును అర్థ-తాత్పర్య వివరణకు కీలకముగా పరిగణించుటకు మూలము, నూతన నిబంధన (విశ్వాస ప్రకటన, సువిశేషాల కూర్పు) పితృపాదుల మరియు వేదాంత పండితుల వ్యాఖ్యలు. నూతన నిబంధనలో పొందు పరచిన విధముగా క్రీస్తు ప్రభుని మాటలు, చేతలు, ఆయన అదృశ్యుడైయున్న దేవుని ప్రత్యక్ష రూపము అని వెల్లడిచేయును (కొలొస్సీ 1:15). పేదలు వ్యాధిగ్రస్థుల పట్ల క్రీస్తు చూపిన ప్రేమ, స్వస్థత అద్భుతాలు, శిష్యులను ఎన్నుకొనిన విధానము వీటన్నింటి కంటే మిన్నగా సర్వ మానవాళి పాప ప్రక్షాళనకై తన ప్రాణాన్ని సైతం అర్పించుటకు కనబరచిన సంసిద్ధత (మానవాళిపై గల అమిత ప్రేమ కొరకు)

అనునవి, చారిత్రాత్మకముగా దైవ కుమారుని ఉనికిని బహిర్గతము చేయుటయే గాక, తన బిడ్డలతో సన్నిహిత సంబంధము ఏర్పరచుకోవాలనే తండ్రి యొక్క చిత్తము, ఆకాంక్షను బయలు పరుస్తుంది. మానవ చరిత్రలో దేవుని (యొక్క) సాన్నిధ్యాన్ని క్రీస్తు ప్రత్యక్షము చేయుచున్నాడు (Mysterion, Mystery).

క్రీస్తు ప్రభుకు "దైవ సంస్కారం" అనే నామధేయాన్ని ఇస్తూ, లతీను అనువాదములోని (Vulgate) "రహస్యం" అను పదము దైవ సంస్కారముగా అనువదించబడింది. నూతన నిబంధనలోని భాషా ప్రయోగానికి అనుగుణంగా పునీత అగుస్తీను గారు "దేవుని రహస్యం" (Mysterium Dei) అను వాడుక క్రీస్తుకే చెందును అని ధ్రువీకరిస్తూ, "క్రీస్తు తప్ప వేరొకరు దేవుని యొక్క సంస్కారం కాదు" అని ప్రకటించారు (E.P. 187. 34, P.L. 33, 846). "తన మానవ స్వభావం సంబంధించినంతవరకు క్రీస్తు దైవ సంస్కారానికి మౌలిక ప్రమాణం, దైవ స్వభావం ద్వారా రక్షణను ప్రసాదిస్తాడు" అని పునీత అక్వినా తోమాసు గారు నమ్మియున్నారు (SCG IV a. 41).

## ఆ) క్రీస్తు మానవ స్వభావము దైవ సంస్కారాల మూలము

దైవ సంస్కారాల యొక్క అర్థాన్ని గ్రహించుట దైవశాస్త్రపరంగా క్రీస్తును అర్థం చేసికొనే విధానం మీద ఆధారపడి వుంటుంది. ఎందుకన, అనుగ్రహచర్యలు (Sacramental actions) క్రీస్తుయొక్క జీవితము, మరణ, పునరుత్థానాలపై ఆధారపడి వుంటాయి. క్రీస్తు యొక్క మానవ స్వభావము, "మానవత్వము" ద్వారా దేవుడు మానవులమగు మనతో మాట్లాడెను. మిగిలిన సంజ్ఞలు, చిహ్నాలు, చివరకు దైవ సంస్కారాలు కూడా క్రీస్తు మానవత్వముతో సరితూగలేవు. క్రీస్తు యొక్క మానవత్వమే నిజమైన దైవసంస్కారము. ఈ సత్యాన్ని గ్రహించగలిగినప్పుడే మిగిలిన సంస్కారాల యొక్క అర్థాన్ని గ్రహించగలము. అసలైన దైవ సంస్కారముగా క్రీస్తు యొక్క మానవత్వము మిగిలిన సంస్కారాలకు మూల అర్థాన్నిస్తుంది. కనుక క్రీస్తు మానవత్వము నేపథ్యంలోనే మిగిలిన సంస్కారాలు తమ అర్థాన్ని కనుగొంటాయి.

క్రీస్తు యొక్క మానవత్వము సున్నితత్వంతో సృజించబడిన అతని ఆత్మ, మానవత్వముతో ఈ లోకములో జీవించిన విధానము మొదలగునవి క్రీస్తు దైవ సంస్కారములో భాగమే గాక, మరెన్నో విషయాలను తెలియజేస్తాయి. లూయిస్ మేరి షావెట్ దీనిని సముచితముగా వర్ణిస్తూ, "వాక్కు శరీరము యొక్క కృప/ కనికరము మీద ఆధారపడి వుంటుంది" అని వ్యక్తం చేశాడు. క్రీస్తు, తన మానవత్వముతో దైవ సంస్కారము అయి ఉన్నాడు. ఈ దృష్టి కోణము నుండే మిగిలిన సంస్కారాలు దైవశాస్త్రపరంగా, ఆధ్యాత్మికముగా (Pastorally) సిద్ధాంతపరంగా తమ విశ్వసనీయత (సత్యత/ప్రామాణ్యత)ను కలిగి ఉంటాయి. ప్రతి దైవ సంస్కారాన్ని లోతుగా అధ్యయనం చేయడానికి క్రీస్తు అనివార్యమైన ఆరంభము అవుతాడు.

క్రీస్తు యొక్క మానవత్వమే ఆయన 'దైవ సంస్కారము' అని పిలవడానికి కారణమైనచో క్రీ.శ.451వ సంవత్సరములో కాల్సెడన్ సార్వత్రిక సభలో క్రీస్తు మానవత్వమునకు ఇచ్చిన నిర్వచనమును పరిగణించుట ఎంతైనా అవసరము. ఈ నిర్వచనము క్రీస్తు నందు ఒకే వ్యక్తి కాని రెండు స్వభావములు కలవని ధృవీకరించింది. త్రీత్వములో రెండవ వ్యక్తియైన దైవ కుమారుడే మానవ రూపము దాల్చెను. వాక్కు శరీరధారి అయ్యెను (Sarx) అనగా మానవ శాస్త్ర అధ్యయన పరంగానే కాక, చారిత్రాత్మకముగా, మానవ స్వభావముతో ఒక నిర్ణీతమైన, స్పష్టమైన రీతిలో కూడా. కనుకనే, క్రీస్తు మనుష్యావతారము ద్వారా దేవుడు తనను తాను మానవరూపములో వెల్లడి చేసికొనెను. ఆయన మానవత్వమే అదృశ్యుడైయున్న దేవుని యొక్క ప్రత్యక్షరూపము (కొలొస్సీ 1:15). కావున, క్రీస్తుని చూచిన తండ్రిని చూచినట్లే (యోహాను 14:9). మనుష్యావతారుడైన క్రీస్తు మానవ స్వభావముతో ప్రత్యక్షముగా, చారిత్రాత్మకముగా పవిత్రాత్మ ప్రభావముతో కన్య మరియమ్మ గర్భము దాల్చుట వలన (గలతీ 5:2) శరీర ధారియై, ఆవశ్యమైన రీతిలో (Essential) దైవ సంస్కారముగా జీవించాడు. క్రీస్తు నందు దేవుడు రక్త మాంసాలతో కూడిన వ్యక్తిగా తన నిజరూపమును వెల్లడించెను. ఆయన "మనవలెనే అన్ని విధములుగా శోధింపబడి పాపము చేయని వ్యక్తి" (హెబ్రీ 4:15). క్రీస్తే అసలైన, ప్రామాణీకమైన దైవ సంస్కారము (Ur

Sakrament, ఆద్య సంస్కారం). అనగా, తండ్రి యొక్క రక్షణ ప్రణాళికలో "ప్రధమ ఆలోచన" క్రీస్తే. దేవుడు మానవ హృదయముతో మనలను ప్రేమించెను అని చెప్పవచ్చు. కనుక మానవ క్రీస్తు యొక్క ప్రేమే దైవ సంస్కారము. ఇటువంటి సంస్కారమునందు దృశ్యమైన (visible), చారిత్రాత్మకమైన, స్పృశించదగిన అమితమైన తండ్రి ప్రేమ మానవాళి పట్ల వ్యక్తం చేయబడింది. నజరేయుడైన యేసు యొక్క మానవత్వపు మాటల యందు తండ్రి దేవుని మాటలు మానవాళికి తేట తెల్లము చేయబడినవి. క్రీస్తుని మాట మానవ రూపములో వ్యక్తము చేయబడిన దేవుని వాక్కు. కనుక దైవ సంస్కారము.

ప్రముఖ దైవశాస్త్ర పండితుడగు కార్ల్ రాహ్నర్ "యేసు క్రీస్తు ఘట్టము"ను దైవ సంస్కారమునకు మూలాధారము చేస్తూ (ఈ సాన్నిధ్యములో) దీని యందు చిహ్నము, చిహ్నమును సూచించునది, రెండు వీడదీయబడక ఐక్యమైయున్నవి" అని విశదీకరించాడు. అనగా దైవ సంస్కార చిహ్నము క్రీస్తును సూచిస్తుంది, క్రీస్తు నుండి లభించు వరాలు క్రైస్తవులకు రక్షణను ప్రసాదించును. దైవ సంస్కారాల యందు ఉపయోగించు సంజ్ఞలు/చిహ్నాలు క్రీస్తు మనుష్యావతార ఘట్టముతో సారూప్యత కలిగి వుండుటయే గాక, మూలాధారమును అయి ఉన్నవి. దైవశాస్త్రపరంగా స్పష్టం చేయవలసినచో, మనుష్యావతారము కేవలము ఆరంభ స్థానము (point of departure) మాత్రమే కాని, అర్ధ–తాత్పర్య వివరణపరంగా, క్రీస్తు మరణ, పునరుత్థానాలు పరిగణనలోకి తీసుకోబడతాయి. కెరిగ్మా – క్రీస్తు జీవన్మరణ, పునరుత్థానాలు ప్రతి సంవత్సరము ఆచరించు పండుగల వలే గాక (Anniversaries), క్రీస్తు ప్రభు మానవుల మధ్యకు వచ్చిన ఘట్టమును జ్ఞాపకార్థము చేసుకొనుట. తన ప్రియతమ కుమారుడు "మనకొరకు చనిపోవుట", "మనకొరకు జీవించుట" అను రెండు ముఖ్య విషయాలను సాక్షాత్కరింప చేయుట. కనుక, దైవ సంస్కారాలు నిశ్చలముగా లేదా స్థిరముగా అర్ధరహితముగా క్రీస్తు మనుష్యావతారమును పొడిగించుట కాదు. దీనికి భిన్నముగా చారిత్రాత్మకముగా, ఈ ప్రపంచములో ఆత్మశక్తితో ఉత్థాన క్రీస్తు యొక్క మహిమను, సాన్నిధ్యాన్ని అనుభూతికి వచ్చునట్లు చేయుట. అందువల్లనే పెంతెకోస్తు పండుగనాడు పవిత్రాత్మ శక్తితో ఆవిర్భవించిన శ్రీసభ ప్రత్యక్ష దైవ సంస్కారముగా పిలువబడుతుంది.

కాబట్టి, దైవ సంస్కారములు కాలక్రమానుగత చరిత్రలో ఇనుమడింపబడి, పవిత్రమైన చరిత్రగా పునరావృతము కావించబడుతుంది. ఈ దృక్పదం నుండి చూసినట్లుయితే మనము చరిత్రలో వెనుకకు చూడాలి. అనగా, క్రీస్తు సిలువవైపు మన దృష్టిని సారించాలి. (ఇది తండ్రికి ఆత్మకు గల సంబంధము ఇది లేకుండా, దైవశాస్త్రపరంగా తండ్రి-కుమారుల సంబంధము గురించి ఆలోచించలేము). దీనిని బట్టి, ప్రతి దైవ సంస్కారము రెండు విధాలుగా, అనగా, క్రీస్తు ఆత్మ శాస్త్రాలపరంగా (Christological & Pneumatological) అర్ధం చేసుకో బడతాయి. దీనికి ముగింపుగా ఫ్రాన్సిస్ పాపు గారి వ్యాఖ్యలు సందర్భోచితం: "దైవ సంస్కారాలు బాహ్యంగా మనకు కనిపించునవి మాత్రమే కాదు. అవి కేవలము కొన్ని ఆచార కాండలు, సూత్రాలకు మాత్రమే పరిమితం కాదు. కాని వాని యందు క్రీస్తు శక్తి దాగివుంది. అన్ని సంస్కారాల యందు క్రీస్తు ప్రభువు కొలువై వున్నారు".

## శ్రీసభ క్రీస్తు యొక్క దైవ సంస్కారం

ద్వితీయ వాటికను మహాసభ ప్రకారము దైవ సంస్కారాల యొక్క ఉద్దేశ్యము ప్రజలను పవిత్రపరుచుట, క్రీస్తుయొక్క దేహమును నిర్మించుట, దేవునికి ఆరాధన సలుపుట (S.C.59) పరిపూర్ణ విశ్వాసము గలవారికి "ఆత్మ యొక్క ప్రతి ధ్వని" (ఆత్మ యొక్క కుమ్మరింపు) క్రీస్తు ద్వారా వరాలు ప్రసాదించబడుట దైవార్చన యందు మనము విశేషముగా గమనించవచ్చు. ఆత్మ మనలను శు ద్ధీకరించి, క్రీస్తుతో పరిపూర్ణముగా ఐక్యము అగునట్లు చేయును. మొట్టమొదటి సారిగా ద్వితీయ వాటికన్ మహాసభ తన అధికార చట్టములో శ్రీ సభను "దైవ సంస్కారము"గా వర్ణించింది.

లూమెన్ జెన్షియమ్ - Lumen Gentium - లోకానికి వెలుగు శ్రీ సభ.

L.G. 1 : శ్రీసభ క్రీస్తు నందు దైవ సంస్కారం స్వభావమును కలిగి ఉన్నది. శ్రీసభ - దేవునికి, మానవులకు మధ్య ఒనగూడే సఖ్యతకు, సంఘీభావానికి మానవుల మధ్య పరస్పరం నెలకొనే సయోధ్యకు, సౌహార్ధానికి సంకేతం దివ్య సంస్కారం.

L.G. 9 c : లోకంలోని ప్రతి వ్యక్తికి కనుల ఎదుట సాక్షాత్కరించి సదా అందుబాటులో ఉండే రక్షణ సాధనంగా, దివ్య సంస్కారంగా శ్రీ సభ వర్ధిల్లాలన్నది దేవుని సంకల్పం.

L.G. 48 c : శ్రీసభ సర్వ జనులకు రక్షణను ప్రసాదించు దివ్య సంస్కారం.

L.G. 45 c : సార్వత్రిక రక్షణ సంస్కార సాధనంగా మానవాళి పట్ల దేవుని ప్రేమను ఒక్కసారిగా వెల్లడిస్తూ స్పష్టం చేస్తుంది.

A.G. 1 : "సార్వత్రిక దైవ సంస్కార రక్షణ సాధనము"గా నుండుటకు శ్రీ సభ దైవత్వముతో సకల జాతుల యొద్దకు పంపబడెను.

శ్రీసభ దైవసంస్కారముగా నూతన నిబంధనలో స్పష్టముగా పేర్కొనబడలేదు. కాని కొన్ని ఉదాహరణలు లేదా ఉపమానాలు ఈ భావనను వ్యక్తం చేసాయి. శ్రీసభ ఈ క్రింది విధముగా పిలువబడుతుంది. ఒకే కాపరియగు క్రీస్తు యొక్క మంద (యోహాను 1:1–10); దేవుని యొక్క పొలము (1 కొరింతీ 3:9); క్రీస్తు మూలరాయిగా నున్న భవనము (మత్తయి 21:42); పునాది (1 కొరింతీ 3:11); క్రీస్తు యొక్క వధువు (దర్శన గ్రంథం 21:2, ఎఫెసీ 5:26); దేవుని ప్రజలు (1 పేతురు 2:10); ఈ పోలికలన్ని (Images) క్రీస్తుకు, శ్రీ సభకు మధ్యగల సన్నిహిత సంబంధమును సూచిస్తాయి. అయినప్పటికి, వీటన్నింటి కంటే మిన్నగా 'దేహం' అనే పోలిక శ్రీ సభ దైవ సంస్కారం అనే అర్థాన్ని స్పష్టముగా వర్ణిస్తుంది. ఆత్మచే ఉత్తేజపరచబడిన దేహమునకు క్రీస్తే శిరస్సు అయి వున్నాడు. (1 కొరింతీ 12:12–13, కొలస్సీ 1:8). పునీత పౌలు గారు కొంతవరకు, భౌతిక శరీరమును మరియు సిలువ మీద మరణించి, ఉత్థానమైన మహిమ శరీరమును, రెండింటిని శ్రీసభగా గుర్తిస్తాడు. దేహముతో పోల్చబడిన శ్రీసభ అనే వధువుకు క్రీస్తు ఎల్లప్పుడు శిరస్సుగా వున్నాడు. కనుక రక్షణ ప్రసాదించుటలో క్రీస్తు శ్రీసభ కన్న ఉన్నత స్థానములో ఉన్నాడు.

ఎమ్మావు మార్గములో ప్రయాణించు శిష్యుల వృత్తాంత్తములో (లూకా 24:13–35), వారు ఉత్థాన క్రీస్తుని ఆకస్మికముగా కలుసుకొనిన విధానము

దివ్య సంస్కారములను జరుపుకొను (కొనియాడు) విధానమును తలపిస్తుంది. క్రీస్తు అనుభవించిన సిలువ పాటులు, క్రూర మరణమును కనులారా గాంచిన శిష్యులు, క్రీస్తు మరలా ఉత్థానుడయ్యెను అని వినుటతో కలత చెందారు. అయినప్పటికి, వారు క్రీస్తు ఇచ్చిన వివరణను అంగీకరించి, ఆలకించారు (దైవ వాక్యార్చన). వారితో పాటు భోజనము (రొట్టెను) పంచుకొనుటకు ఆహ్వానించిరి. క్రీస్తు రొట్టె విరుచునప్పుడు (కృతజ్ఞతార్చన) వారి కనులు తెరువ బడెను. శిష్యులు మార్గమధ్యమున ఉత్థాన క్రీస్తుని గుర్తించలేదు. కాని దివ్యసంస్కార చర్య యందు గుర్తించారు. అనుగ్రహ చర్య యందు మనం క్రీస్తుని ముఖాముఖి చూడలేము కాని, ఆధ్యాత్మికముగా కలుసుకొందుము (Encounter).

దైవ సంస్కారములు రాబోవు దైవ రాజ్యం యొక్క అనుభూతిని అందించు ప్రేషిత కార్యాలు. ఎందుకన, దివ్య సంస్కారము "ఇప్పటికే ఆవిష్కృతమైన" "ఇంకను రానున్న" దైవరాజ్యము యొక్క రెండు స్థితులను సూచిస్తుంది. దివ్య సంస్కారాలను స్వీకరించు వారు వ్యక్తిగత పరివర్తన పొందుటయే గాక, ఈ ప్రపంచములో దైవ రాజ్య స్థాపనకు సాధనములుగా నుందురు. కనుక, దివ్య సంస్కారాలలో పాలు పంచుకొను ప్రతి ఒక్కరు సువార్త విలువలకు అనుగుణముగా ఈ ప్రపంచం యొక్క మార్పునకు కంకణం కట్టుకోవాలి. అనగా, ఒక స్పష్టమైన, నిశ్చితమైన, ఆచరణాత్మకమైన రీతిలో ఈ సమాజంలో వున్న చెడును, చెడు వ్యవస్థలను, విస్మరించడానికి కృషి చేయాలి. ఈ విధంగా న్యాయ సమ్మతమైన అంత:కరణ శుద్ధి గల (Humane) స్వేచ్ఛా పూరితమైన సంఘాలను/సమాజాన్ని నెలకొల్పి, సమానత్వముతో అందరు ఒకే దేవుని బిడ్డలు అనే భావనతో సోదరి సోదరులుగా జీవించే ప్రేరణను, స్ఫూర్తిని కలుగ జేయడం మనందరి బాధ్యత.

**ముగింపు**

పాపము వలన దేవునికి మానవునికి మరియు మానవుల మధ్య తెగిపోయిన సంబంధాలను ప్రేమాయుతంగా పునర్నిర్మించడానికి, క్రీస్తు తండ్రి

దేవునిచే ఈలోకానికి పంపబడ్డాడు. దివ్య సంస్కారాలు మన గతాన్ని తిరిగి జీవించి, భవిష్యత్తు జీవితానికి మనలను సిద్ధపరుస్తాయి. ప్రస్తుత జీవితాన్ని భవిష్యత్తు వైపు నిరీక్షణతో జీవించుటకు గత జీవితం ఒక సవాలుగా మనముందు వుంటుంది. అంతేగాక సువార్తా విలువలకు అనుగుణముగా జీవించి, క్రొత్త దివి, క్రొత్త భువి వైపు మన ప్రయాణం కొనసాగించుటలో క్రీస్తు యొక్క జీవితం మనకు ఒక సవాలు. ఈ విధంగా దివ్య సంస్కారాల అర్చన ప్రభురాకడ వైపు మన జీవన యాత్ర కొనసాగించుటలో వ్యక్తిగతముగా ఒకొక్కరికి సవాలుగా నిలుస్తుంది. క్రొత్త దివికి, క్రొత్త భువికి గుర్తుగా దివ్య సంస్కారాల అర్చన, "నీ చిత్తము పరలోక మందు నెరవేరునట్లు భూలోకమందును నెరవేరునుగాక" (Thy Kingdom Come), అని మనము చేయు ప్రార్ధన ఫలించుటకు మనలను ప్రేరేపించాలి. *"మీకే స్తోత్రం!"* అను ఫ్రాన్సిస్ పాపు గారి లేఖ ఈ క్రింది విధంగా స్పష్టం చేస్తుంది.

*దివ్యబలి–భూలోకాన్నీ పరలోకాన్నీ అనుసంధానిస్తుంది, సృష్టిలోని సమస్తాన్నీ పరివేష్టిస్తుంది, సమస్తాన్నీ ప్రభావితం చేస్తుంది. దేవుని దివ్యహస్తాలలో ఆకృతి దాల్చిన ప్రపంచం, దివ్యబలి ద్వారా ముకుళిత హస్తాలతో దేవుని సన్నిధానానికి చేరి సృష్టికర్తను ఆరాధిస్తుంది:*

*దివ్యబలిలో సమర్పించే రొట్టె ద్వారా – సృష్టి దివ్యత్వాన్ని పొందుతుంది, పవిత్ర వివాహ విందుకు గుర్తుగా నిలుస్తుంది, సృష్టి సాక్షాత్తూ సృష్టికర్తతోనే ఏకమవుతుంది.*

*చివరిగా–సృష్టి వస్తువులతో మనం సమర్పించే దివ్యబలి ప్రకృతీ పర్యావరణాల పరిరక్షణ బాధ్యత వహించడానికి మంచి ప్రేరణ అందజేస్తుంది, సృష్టి రక్షణ బాధ్యతను స్వీకరించుమని పిలుపునిస్తుంది, ఆ దిశగా మనలను నడిపిస్తుంది. (L.S.No. 236).*

## Bibilography

Amaladoss, Michael, *Do Sacraments Change?* Bangalore: TPI, 1979.

Bernard Crooke, *Sacraments and Sacramentality, Mystic*: CT, 23 Publication, 1983.

Bernard Haering, *The Sacraments in a secular age,* England: St. Paul Publication, 1976.

Edward Schillebeeckx, *Christ the Sacrament of the Encounter with God,* New York: Sheed & Ward, 1963.

German Martinez, *Signs of Freedom, Theology of the Christian Sacraments*, New York: St. Paulis, 2003.

Hans Schwarz, *Christology,* Cambridge: Eerdmans, 1998.

Lies. Lothar, *Die Sakramente der Kirche,* Innsbruck: Tyrolia-Verlag, 2004.

Louis-Marie Chavet, *The Sacraments: The Word of God at the Mercy of the Body,* Minnesota: The Liturgical Press, 2001.

Pope Francis, Encylical on *Laudato Si*, 2015.

Pope Francis, *Meeting Jesus in the Sacraments,* Australia: St. Pauls Publications, 2019.

Rahner, Karl, ed., *Encyclopedia of Theology: A Concise Sacramentum Mundi*, London: Burns & Oats, 1981.

Rahner, Karl, *The Church and the Sacraments,* London: Burns & Oates, 1963.

Rohr, Richard, *The Universal Christ*, Great Britain: Ashford Colour Press, 2019.

Vorgrimler, Herbert, *Sacramental Theology*, tran. Linda M.Maloney, Collegeville: Liturgical Press, 1992.

Yesupadam Gunturu, *మీకే స్తోత్రం! (Laudato Si!) Jeevan Instutite of printing Secunderabad, 2015*

❀ ❀ ❀ ❀

# సంస్కారాలు, ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలు: కతోలిక శ్రీసభ, యితర క్రైస్తవ సంఘాలు, మతాల మధ్య కృప యొక్క సారూప్యతలు, వ్యత్యాసాలు

– ఫాదర్ జోసఫ్ తంగరాజ్, ఎం.హెచ్.ఎం.



## 1. ఉపోద్ఘాతం

కతోలిక శ్రీసభ, ఇతర క్రైస్తవ సంఘాలు, మతాలలో సంస్కారాలు, ఉప సంస్కారాలు, కృపానుగ్రహ చర్యలనుండి లభించు 'కృప' లేదా 'దేవుని కృప' గూర్చి ఈ వ్యాసంలో చర్చించుదాం. మానవ ఉనికి యొక్క ప్రక్రియ మూడు దశలుగా చెప్పుకోవచ్చు. మొదటిగా, మనిషి 'సృష్టింపబడిన జీవి' (*Regnum Naturae*). 'సృష్టింపబడిన జీవి'గా మానవుడు రక్షణవైపు తన ప్రయాణాన్ని కొనసాగిస్తాడు. రెండవదిగా, మనిషి 'రక్షింపబడిన జీవి' (*Regnum Gratiae*). దేవుని కనికరమును బట్టి, దేవుని వరము, మానవుని స్పందనను బట్టి అతడు/ఆమె రక్షింపబడును. మూడవదిగా, మనిషి 'గౌరవార్థమై ఉద్దేశింపబడిన జీవి' (*Regnum Gloriae*). క్రీస్తు కొరకు మహిమగల నిరీక్షణ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. ఈ నిరీక్షణ ప్రతి ఒక్కరిని రాబోవు దినములలో దేవునిలో ఐఖ్యమగునట్లు నడిపించును. మానవుడు దేవునిలో ఐఖ్యమవుట దేవుని పరిపూర్ణ సృష్టికి పరాకాష్ట.

'కతోలిక శ్రీసభ సత్యోపదేశం' ఈవిధంగా పేర్కొనుచున్నది: "నీతిమయ జీవనం దేవుని కృపావరం వల్ల లభిస్తుంది. దేవుని బిడ్డలగుటకు, దత్తపుత్రులగుటకు,

దేవుని స్వభావంలో, శాశ్వత జీవనంలో భాగస్వాములగుటకు పిలుపునిచ్చిన దేవునికి సమాధాన మివ్వటానికి ఆయన అందించే వరప్రసాదం, ఉచితార్థం, అర్హతకు తగని సహాయమే కృపావరం" (1996).

ఈ మూడు దశలలో కూడా, దేవుని సన్నిధిలో మనం ఏమిటో, మనం దేనిని సాధించుటకు పిలువబడి యున్నామో దానిని బట్టి, అభినందించుటకు దేవుని కృప మనకు తోడ్పడును. మానవుడు 'దేవుని కృపలో వసించుట', 'యేసునందు దేవుడు ఒసగు ప్రేమ, స్నేహములో వసించుట' యనగా, 'యేసు క్రీస్తు వలె ఉండుట'ను సూచిస్తుంది. ఇదియే మనిషి జీవిత అంతిమ లక్ష్యం, ఉద్దేశం.

## 2. కృప

సాధారణంగా, దేవుని కృప అనగా మానవుల పట్ల దేవుని మంచితనం, దయ, కరుణ. కృప యనగా మనిషి జీవనం పట్ల దేవుని ప్రేమ. సంకటమగు మానవుని పాపస్థితి, అశాశ్వతమగు జీవిత నేపథ్యంలో మనం 'కృప'ను చూడవలయును. పాపస్థితి నేపథ్యంలో 'కృప' మనకు దయ, క్షమ వలెనె కనిపించును. అశాశ్వత జీవనం, మరణం నేపథ్యంలో, 'కృప' మనకు రక్షణవలె కనిపించును. కనుక, కృప మనలను త్రిత్వైక దేవుని అన్యోన్యతలోనికి ప్రవేశింప జేస్తుంది. "క్రీస్తు కృపావరం ఉదార కానుక. దాని మూలంగా దేవుడు తన స్వంత జీవాన్ని ఇచ్చాడు. మన పాపం నుంచి స్వస్థపరచి, పవిత్రపరచటానికి దీన్ని పవిత్రాత్మ మన ఆత్మలో ప్రవేశపెడతాడు" (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 1999).

ప్రప్రథమంగా, కృపావరం పవిత్రాత్మ కానుక. ఆ పవిత్రాత్మే మనలను నీతిమంతులను, పవిత్రులను చేయును (చూడుము. కతోలిక శ్రీసభ సత్యోపదేశం 2003). సంప్రదాయకంగా, 'కృప' యనగా దేవుడు తన వ్యక్తిత్వమును వ్యక్తిగతంగా మానవునితో పంచుకోవడం లేదా దేవుని వ్యక్తిగత సాన్నిధ్యాన్ని మానవునితో పంచుకోవడం. ఈవిధంగా, 'కృప' యనగా దేవుని ఆత్మ అని అర్థమగుచున్నది. 'కృప' యనగా దేవుని ఆత్మ, దేవుని వ్యక్తిత్వం. "'దేవుని యొక్క ఆత్మ', 'దేవుని

ఆత్మ', 'దేవుడు ఆత్మ' అను భావాలు సృష్టిలో దేవుడు ఆత్మగా కార్యసాధన చేయుచున్నట్లుగా మనలను ఆలోచింప జేయుచున్నది. కనుక, 'కృప' యనగా దేవుడే స్వయంగా తన వ్యక్తిత్వం వెలుపల ఆత్మ రూపమున కార్యసాధన చేయుచున్నాడని మనం అర్ధం చేసుకోవచ్చు. ఈ ఆత్మ, కృప, దేవునికి-మానవునికి మధ్యగల 'ప్రేమ సంభాషణ'గా అర్ధమగుచున్నది. అయితే ఇది నైరూప్యమైనది గాక, స్పష్టమైనది. ఎందుకన, సృష్టి ఆరంభము నుండి సర్వ సృష్టిపై దేవుని ఆత్మ తిరుగాడుచూ రూపమును, జీవమును ఒసగుచుండెను.

దేవుని కృపను అర్ధం చేసుకొనే జ్ఞానమునకు మూలం 'యూద-క్రైస్తవ పవిత్ర గ్రంధాలు'. "ప్రభువు దయకలవాడు, దేవుని కృపయే దేవుడు ఒసగు రక్షణ. అన్ని అంశాలలో మానవుడు పొందు దేవుని రక్షణయే దేవుని కృప." యూద సంప్రదాయం (పూర్వ నిబంధనము) దేవుని కృపను స్థిరమైన, నమ్మదగిన దేవుని ప్రేమగా వివరిస్తుంది. క్రైస్తవ సంప్రదాయం (నూతన నిబంధనము) దేవుడు ప్రేమ స్వరూపి, యేసు ప్రభువు దేవుని ప్రేమకు నిదర్శనం అని వివరిస్తుంది. కనుక, యేసు కేవలం దేవుని ప్రేమ మాత్రమే గాక, దేవుని కృప కూడా అని మనకు అర్ధమగుచున్నది. దీనిని సిలువపై క్రీస్తు తన రక్షణ కార్యం ద్వారా సాధించి యున్నాడు. "ఉత్థాన క్రీస్తు దేవుని కృప. కృపయైన దేవుడు ఆత్మగా యేసు క్రీస్తు ద్వారా మానవ హృదయాలలో నింపబడి వాసము చేయుచున్నాడు." మానవ రక్షణ లేదా శాశ్వత జీవితం దేవునిచేత సాధించబడినది. దేవుని కృప యనగా దేవుని యొక్క ప్రేమ యేసు క్రీస్తు ద్వారా మానవాళిపై కుమ్మరింపబడుట.

రెండవదిగా, దేవుని కృపకు ప్రాముఖ్యమైన మూలం 'దివ్యసంస్కారము లను కొనియాడుట' లేదా 'స్వీకరించుట'. ఇది 'శుద్ధీకరించే కృపావరం లేదా దైవతుల్యులను చేసే కృపావరం' (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 1999). ఈ కృపావరం క్రీస్తు ఒసగిన వివిధ సంస్కారాల ద్వారా, పవిత్రాత్మ ద్వారా అందజేయ బడును. దివ్యసంస్కారాల వేదాంత అధ్యయనం, ప్రతి దివ్య సంస్కారంలో దాగియున్న పరమ రహస్యమును వివరిస్తుంది. తద్వారా, సంస్కారాలను

స్వీకరించువారు దేవుడు తనను తాను వ్యక్తపరచుకొను రక్షణ కార్య సన్నిధిలో, క్రీస్తు పరమ రహస్యాలలో పాల్గొనెదరు.

మూడవదిగా, దేవుని కృపను పొందుటకు మూలం 'ఉప సంస్కారాలు'. ఇవి చిహ్నాలు, సంకేతాలు, వ్యక్తీకరణలు, కార్యములు. ఇవి మానవ విశ్వాసమును, ఆదర్శాలను మాత్రమే గాక, వాటిలోనున్న దైవసాన్నిధ్య అంశమును కూడా తెలియ జేయును. ఆరాధనలో, మతాచారాలలోని ఉపసంస్కారాల ఉపయోగం, దేవుడు-మానవుల మధ్యనున్న సంబంధ వాస్తవమును చాటును. ఉపసంస్కారాలు బాహ్యంగా కనిపించెడు గురుతులు, చిహ్నాలు లేదా సంకేతాలు. అయినను, అవి ఆధ్యాత్మిక ప్రభావాన్ని ఒసగును. "మానవ శుద్ధీకరణకు, దైవారాధనకు దోహదం చేసే ఇంతటి శక్తిమంతమైన ఆధ్యాత్మిక సాధనాలు భౌతిక ప్రపంచంలో మరేవీ కనిపించవు" (పవిత్ర దైవార్చనా చట్టం, 61).

నాలుగవదిగా, దైవకృపకు మూలం 'ప్రత్యేక కృపానుగ్రహాలు'. వ్యక్తిగత పవిత్ర జీవితమునకు, సువార్తా విలువలను అనుసరించుటకు, క్రీస్తులో జీవితమును కలిగియుండుటకు సంబంధించి, క్రైస్తవుని క్రియలు, చర్యల ద్వారా ఈ 'ప్రత్యేక కృపానుగ్రహాలు' పొందబడును. "తన కృపావర కార్యంలో సహకరింపటానికి మనిషిని దేవుడు స్వచ్ఛందంగా ఎన్నుకున్నాడు" (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 2008) అను వాస్తవం వలన ఈ కృపానుగ్రహాలు పొందబడును. ఈ 'ప్రత్యేక కృపానుగ్రహాలు' క్రైస్తవ జీవిత బాధ్యతలను, శ్రీసభలోని ప్రేషిత కార్యములను నిర్వహించుటకు నిర్దేశింపబడినవి.

### 3. కతోలిక శ్రీసభలో దివ్యసంస్కారాలు - దైవ కృప

పవిత్రమైన ప్రేషిత కార్యమును కొనసాగించుటకు కతోలిక శ్రీసభకు ఉన్న ప్రధానమైన మార్గం 'దివ్యసంస్కారాలు'. అగోచరమగు శ్రీసభ, క్రీస్తు కార్యములకు దివ్యసంస్కారాలు గోచరమగు సంకేతాలు. దివ్యసంస్కారాల ద్వారా శ్రీసభ విశ్వాసం వ్యక్తపరచబడును, దేవునకు ఆరాధన అర్పించబడును, మానవాళి శుద్ధీకరింపబడును. దివ్యసంస్కారాలు క్రీస్తు ప్రభువు చేత స్థాపించబడినవి. దివ్యసంస్కారాల వలన విశ్వాసం బహిర్గతమవుతుంది, వృద్ధి చెందుతుంది,

బలపడుతుంది. అంతేగాక, విశ్వాసులు శుద్ధిగావింప బడుదురు. కృపావరంను ఒసగుట వలన, సద్గుణాలను వృద్ధిచేయుట వలన దివ్యసంస్కారాలు పవిత్రతను ఆర్జించును. విశ్వాసంతో దివ్యసంస్కారాలను స్వీకరించు వారికి నిత్య జీవితము వాగ్దానం చేయబడును.

'దివ్యసంస్కారాలు కృపను ఒసగును' అను విశ్వాసం దాదాపు మొదటి రెండు శతాబ్దాలనుండే ఉన్నది. 'దివ్యసత్ప్రసాదము నిత్య జీవితంనకు ఔషధమని, పరిష్కారమని తద్వారా మనం మరణించాక ఎల్లకాలం యేసుక్రీస్తునందు జీవింతుమని, అలాగే దివ్యసంస్కారాలను విశ్వాసంతో స్వీకరించువారికి అవి కేవలం నిత్యజీవితంను సూచించుటేగాక దానిని ఆర్జించి పెట్టును అని పునీత అంతియోకు ఇన్యాసిగారు తెలిపియున్నారు. జ్ఞానస్నానము పొందువారు పరిశుద్ధాత్మ ద్వారా 'పునర్జన్మ'ను పొందెదరు అని పునీత అంబ్రోసుగారు తెలిపియున్నారు. దివ్యసంస్కారాలు దైవకృపావరంను సమర్ధవంతంగా ఒసగును అని పునీత అగస్టీనుగారు తెలిపియున్నారు. చిహ్నములైన సంస్కారాలు విశ్వసించువారి పరిశుద్ధత కొరకు దేవుని చేత మాత్రమే ఎన్నుకొనబడి, స్థాపించబడి, సరియైన అధ్యాత్మికమగు, అర్ధవంతమగు మాటలచే అనుకరింపబడినవి అని పునీత తోమాసు అక్వినాసుగారు తెలిపియున్నారు. యేసు ప్రభువు స్వయంగా ఏడు దివ్యసంస్కారములను స్థాపించెనని, మన రక్షణకు తప్పనిసరియని, కృపను కల్గియున్నవని 'ట్రెంటు మహా సభ' (1545–1563) స్పష్టంగా పేర్కొన్నది. 'రెండవ వాటికన్ మహా సభ' దివ్యసంస్కారాల వేదాంతమును మూడు దశలుగా విభజించినది: సామూహిక దైవార్చన, క్రీస్తు రక్షణ కార్యము, దైవవ్యాక్యార్చనందు విశ్వాసము (చూడుము. పవిత్ర దైవార్చనా చట్టం, 5–12). దివ్యసంస్కారాల ప్రధానోద్దేశం విశ్వాసులను శుద్దీకరించడం...నిజానికి దివ్యసంస్కారాలన్నీ సహజంగానే విశ్వాసులకు దేవుని కృపావరాలను ఆర్జించి పెడతాయి, కాని, దీనితోపాటు, దివ్యసంస్కారాలను ఆచరించడం ద్వారా విశ్వాసులు విశిష్టమైన కృపావరాలను స్వీకరించి ఆధ్యాత్మిక లబ్ధిని పొందగలుగుతారు, త్రికణ శుద్ధిగా దేవుని ఆరాధించగలుగుతారు, ప్రేమ సేవాధర్మాల ప్రకారం జీవించగలుగుతారు (పవిత్ర దైవార్చనా చట్టం, 59).

దివ్యసంస్కారాలు శుద్ధీకరణకు సాధనాలు, దైవీక అనుగ్రహాలకు మూలాలు. దివ్యసంస్కారాల ద్వారా విశ్వాసులు కృపావరంను పొందు విధానం గూర్చి పునీత తోమాసు అక్వినాసు గారు వివరించి యున్నారు. మానవుడు పాపపు స్థితిలో ఉన్నాడు కనుక ఆధ్యాత్మిక విషయాలను అవగతం చేసుకొనలేడు. కనుక దివ్యసంస్కారాలు మానవుని ఆధ్యాత్మిక విషయాలవైపు నడిపించును. "పాపముచేత గాయపడిన ఆత్మకు దివ్యసంస్కారాలు ఆధ్యాత్మిక ఔషధాలుగా ఉంటాయి." పాపపు స్థితిలోనున్న మానవుడు దివ్యసంస్కారాల ద్వారా క్రీస్తుని కలుసుకొని, పాత (పాపపు) స్థితినుండి రక్షింపబడి ఆధ్యాత్మిక విషయాలను అవగతం చేసుకొనును. ఈ 'కలయిక' దివ్యసంస్కారాల బాహ్య సంకేతాల ద్వారా ఆపాదించు కృపానుగ్రహము వలన సాధ్యమగును. "ఈ దివ్యసంస్కారాల కృపానుగ్రహం పరిశుద్ధాత్మచే క్రుమ్మరింపబడిన ప్రత్యేకమైన దైవీక సహాయము. ఈ దైవీక సహాయము దివ్యసంస్కారాలచేత నిర్దేశింపబడిన ధ్యేయాన్ని ఆత్మ సాధించుటకు తోడ్పడును." ఈ దివ్యసంస్కారాల కృపావర దివ్యశక్తి, క్రీస్తు మరణ పునరుత్థానాల ద్వారా (పాస్కా పరమ రహస్యం) లభించును. ఇదియే మానవుడు దైవత్వములో పాలుపంచుకోవడం. దేవుడే స్వయంగా మానవునితో జీవమునొసగు బంధాన్ని ఏర్పరచుకోవడం. ఈ బంధానికి పునాది ప్రేమ. ఈ బంధంయొక్క ధ్యేయం దైవత్వం. మానవాళి, దైవత్వంలో భాగస్థులవటం దైవీక జీవిత పరిపూర్ణం.

### 4. కతోలిక శ్రీసభలో ఉపసంస్కారాలు – కృపానుగ్రహం

ఉపసంస్కారాలు శ్రీసభ సంస్కారాలు. వీటిద్వారా శ్రీసభ విశ్వాసులను క్రీస్తునందు లోతైన అనుబంధానికి నడిపించును. ఉపసంస్కారాలు పవిత్ర చిహ్నాలు. వాటిని శ్రీసభ స్థాపించింది. ఇవి దివ్యసంస్కారాలను పోలి ఉంటాయి. శ్రీసభ మధ్యవర్తిత్వం ద్వారా మనం పొందే ఆధ్యాత్మిక ప్రయోజనాలను, ప్రభావాలను ఇవి ప్రతీకాత్మకంగా వ్యక్తం చేస్తుంటాయి. అలాగే ఈ శ్రీసభ సంస్కారాలు దివ్యసంస్కారాలను అర్థవంతంగా ఆచరించడానికి, సత్ఫలితాలను పొందడానికి, విశ్వాసులకు ఎంతగానో తోడ్పడతాయి. అలాగే విశ్వాసుల జీవితాల్లోని కీలకమైన ఘట్టాలు ఈ శ్రీసభ సంస్కారాల ద్వారా శుద్ధీకరింప బడతాయి (పవిత్ర దైవార్చనా చట్టం, 60). ఈ దివ్యసంస్కారాలు, శ్రీసభ సంస్కారాలు విశ్వాసులను శుద్ధీకరించి,

క్రీస్తు మరణ పునరుత్థానాల ద్వారా లభించే దేవుని అపార కృపావరాలను వారిపై వర్షింప జేస్తాయి (పవిత్ర దైవార్చనా చట్టం, 61).

ఈ ఉపసంస్కారాలు ఏడు దివ్యసంస్కారాలకు కొనసాగింపు. మనం చేసెడు ప్రతీ కార్యములో ఈ ఉపసంస్కారాలు దేవుని కృపానుగ్రహమును తెచ్చును. ఈ ఉపసంస్కారాలు దివ్యసంస్కారాలకు వికిరణాలు. ఉపసంస్కారాలు, దివ్యసంస్కారాలు దైవీక జీవితంనకు మూలాలు. 'దైవీక జీవితం' అను ఒకే ఉద్దేశంను ఇవి కలిగి ఉన్నాయి. అయితే, "సంస్కారాలు అందించినట్లుగా పవిత్రాత్మ కృపావరాన్ని ఉపసంస్కారాలు అందివ్వ లేవు. శ్రీసభ ప్రార్ధన ద్వారా, కృపావరాన్ని అందుకోటానికి మనలను సిద్ధంచేసి దానికి సహకరింపటానికి మనల్ని సముఖుల్ని చేస్తాయి" (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 1670).

మన జీవితంలో శక్తియుతమైన దివ్యానుగ్రహాలను పొందుటకు ఉపసంస్కారాలు ఆధారాలు. అతి ప్రాపంచిక క్రియలను సైతము శుద్ధిచేయు శక్తి వాటికి ఉన్నది. ఉపసంస్కారాలు దివ్యసంస్కారాల ఫలాలను అందుకోటానికి, పలువిధ జీవన పరిస్థితులను పవిత్రం చేయటానికి మానవులను సిద్ధంచేస్తాయి. శ్రీసభ ఉపసంస్కారాలను కేవలం అద్భుతమైన ఉత్తరీయాలకు, జపమాలకు పరిమితం చేయక, సర్వ మానవ కార్యాలకు పరివేష్టించునట్లు చేయును. కతోలిక శ్రీసభ ఉపసంస్కారాలలో వ్యక్తులపై, భోజనంపై, వస్తువులపై, స్థలాలపై దీవెనలు ప్రధమ స్థానంలో ఉంటాయి. ఈ దీవెనలు దేవుని కార్యములు మరియు కృపను బట్టి దైవ స్తుతిని, దైవానుగ్రహాలను ప్రతి ఒక్కరు సువార్తానుసారముగా వినియోగించుకొనుటకు శ్రీసభ ప్రార్ధనలను కలిగియున్నవి. క్రీస్తునందు, క్రైస్తవులను తండ్రి దేవుడు "ప్రతి ఆధ్యాత్మిక దీవెన"తో దీవించును (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 1677, 1671). రెండవదిగా, కొన్ని దీవెనలకు శాశ్వత ప్రాముఖ్యం ఉంది. ఎందుకంటే, దేవునికోసం అవి వ్యక్తులను ప్రతిష్టిస్తాయి లేదా కొన్ని వస్తువులను లేదా స్థలాలను అర్చనలో ఉపయోగింపటానికి ప్రతిష్టిస్తాయి. వ్యక్తుల దీవెనల్లో యాజకాభిషేక సంస్కారాన్ని తీసికోరాదు (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 1672), మూడవదిగా, విశ్వాసుల్లో ఉన్న భక్తి మార్గాలను, క్రైస్తవ జీవితంను పోషించి,

సుసంపన్నం చేయు ప్రజాహిత భక్తి (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 1674). ఈ ఉపసంస్కారాలన్నియు కూడా దేవునితో మానవ సంబంధ వాస్తవాన్ని తెలియ జేయును. అలాగే పాపవిముక్తిని పొందే అవకాశమును కలుగజేయును. అయితే ఉపసంస్కారాల యెడల విశ్వాసం తప్పనిసరి.

## 5. కతోలిక శ్రీసభ – ఇతర కృపానుగ్రహ చర్యలు

మన రక్షణకు అవసరమైన కృపానుగ్రహాలను పొందుటకు ఇతర మార్గాలు – ఆధ్యాత్మిక పరోపకార క్రియలు, శారీరక పరోపకార క్రియలు, క్రైస్తవ జీవితంను మానవ, వేదాంత సుగుణాలకనుగుణంగా జీవించడం మరియు పవిత్రాత్మ వరాలు, ఫలాలు. దేవునికి అవిధేయత వలన మానవుడు పాపపు స్థితిలో ఉన్నాడు. ఈ స్థితినుండి విముక్తియగుటకు, ఉత్తమ ఏకైక మార్గమైన క్రీస్తు రక్షణ కార్యం మినహాయించి, కతోలిక శ్రీసభ అనేక మార్గాలను నిర్దేశిస్తుంది. ఈ మార్గాల ద్వారా అవసరమయ్యే కృపానుగ్రహాలను మన రక్షణ లేదా నిత్యజీవిత ప్రయాణంలో పొందుటకు సహాయపడును (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 1810–1811). ఈ కృపానుగ్రహ క్రియలు ప్రధమంగా దేవుని, ఆ తర్వాత కృపానుగ్రహ చర్యలను చేపట్టు వ్యక్తిని, సత్క్రియలనుండి లబ్దిపొందు వ్యక్తిని మహిమపరచుటకు, గౌరవించుటకు నెరవేర్చబడుచున్నాయి. కాబట్టి "మంచి పనుల యోగ్యత మొదటి స్థానంలో దేవునికే... ఎందుకన, కృపావర క్రమంలో ముందడుగు దేవునిదే... ఆ తర్వాతే విశ్వాసులకు ఆపాదింపబడుతుంది... పవిత్రాత్మతోను, ప్రేమతోను ప్రేరేపితులమై, మన పవిత్రీకరణ, ఇతరుల పవిత్రీకరణ, కృపావరం, ప్రేమల వృద్ధి, శాశ్వత జీవన సాధన కోసం అవసరమయ్యే కృపావరాలకు యోగ్యులం కాగలం (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 2008–2010).

ఈ సత్క్రియలను చేయుటకు దేవుడు మనకు తన కృపావరము నొసగును అని దృఢంగా విశ్వసించుదము. దేవుడు ఈ సత్క్రియలను మన జీవితంలో ఉంచి స్వేచ్ఛాసంకల్పంతో కూడిన మన ప్రత్యుత్తరమును ఆహ్వానించును. మనం సానుకూలంగా స్పందించినప్పుడు, దేవుని సంతోషపెట్టుదము. అప్పుడు దేవుడు తన కృపను, మనం చేయు సత్క్రియలను బట్టి, ఆయన స్నేహపూర్వక ఎదుగుదలలో

కొనసాగుటకు మరింత కృపావరము నొసగును. "క్రియాశీలియైన ప్రేమలో క్రీస్తుతో మనల్ని సమైక్య పరుస్తూ, మన చర్యలకు అలౌకిక గుణానికి, ఫలితంగా దేవుని ముందు, యితరుల ముందు వాటి యోగ్యతకు హామీనిస్తుంది (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 2011). అతి ముఖ్యంగా, మనం గుర్తుంచు కోవలసినది, "క్రైస్తవ ప్రార్ధనా లక్ష్యం ఈ కృపావరాలు, ప్రయోజనాల సాధనయే. యోగ్యమైన చర్యలకు అవసరమైన కృపావరాన్ని ప్రార్ధన అందిస్తుంది (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 2010).

## 6. ఇతర క్రైస్తవ సంఘాలు – దివ్య సంస్కారాలు, ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలు

'ద్వితీయ లియోన్స్ సమావేశం' (1274) నుండి శ్రీసభ స్థాపించబడిన ఏడు దివ్యసంస్కారాలను విశ్వసించి నమ్మకంగా కొనియాడుతుంది. ఇదే విషయాన్ని 'ఫ్లోరెన్స్ సమావేశం' (1439), మరీ ముఖ్యంగా 'ట్రెంటు మహాసభ' (1547) పునరుద్ఘాటించాయి. అయితే, 16వ శతాబ్దంలో పాశ్చాత్య దేశాలలో శ్రీసభలో పెద్ద చీలిక జరిగినప్పుడు, ఏడు దివ్యసంస్కారాలపట్ల విశ్వాసంలో, కొనియాడు క్రమంలో, వేదాంతంలో, సిద్ధాంతంలో కూడా ఎన్నో విభేదాలు చోటు చేసుకున్నాయి. అనేకమైన ప్రొటస్టంటు వర్గాలు ఏడు దివ్యసంస్కారాలలో జ్ఞానస్నానమును, ప్రభు భోజనమును మాత్రమే అంగీకరిస్తున్నాయి. మిగతా వర్గాలు ఏ ఒక్క దివ్య సంస్కారమును కూడా గుర్తించుట లేదు. వాటిని కేవలం దైవకృప నొసగని చిహ్నాలుగా మాత్రమే లేదా కొన్ని క్రైస్తవ అంశాలలో 'విధులు'గా పరిగణిస్తున్నాయి. సువార్తలో మన ప్రభువైన క్రీస్తు కేవలం రెండు సంస్కారములను మాత్రమే స్థాపించాడని, అవి 'జ్ఞానస్నానము', 'ప్రభు భోజనము' అని ఆంగ్లికన్ సంఘం తన 'సామాన్య ప్రార్ధన గ్రంథం'లో పేర్కొన్నది. లూథరన్ సంఘం జ్ఞానస్నానము, ప్రభు భోజనము, పాపసంకీర్తనమను దివ్య సంస్కారాలుగా ఆమోదిస్తున్నది. ఈ రెండు లేదా మూడు దివ్యసంస్కారాలను కొనియాడు పద్ధతిలోను, నిర్వహించే క్రమంలోను కతోలిక శ్రీసభకు, యితర వర్గాలకు మధ్యన వ్యత్యాసాలు ఉన్నాయని మనం గుర్తించాలి. అందుకే, వివిధ సంఘాలలో, జ్ఞానస్నానము, దివ్య సత్ప్రసాదము పట్ల 'క్రైస్తవ సంబంధమైన' సమస్యలు ఈనాటికి కూడా ప్రబలంగా ఉన్నాయి.

ఉపసంస్కారాల విషయంలో అనేక ప్రొటస్టంటు వర్గాలు కతోలిక శ్రీసభ విధానంపట్ల విభేదాలు కలిగి యున్నాయి. బాహ్యపరమైన ఒక వస్తువు ఏవిధంగా ఆధ్యాత్మిక శక్తిని పొందును అనునది వారి విబేధన. విమర్శిస్తున్నప్పటికినీ, వారి పరిచర్యలలో అనేక ఉపసంస్కారాల భావాన్ని ఉపయోగిస్తూనే ఉన్నారు. ఉదాహరణకు, హస్తనిక్షేపణ ద్వారా వ్యక్తులను ఆశీర్వదించడం, దుష్టశక్తుల బారినుండి కాపాడుటకు యిండ్లపై ప్రార్ధనలు చేయడం, స్వస్థతా ప్రార్ధనలో తైలాలతో వ్యక్తులను అభిషేకించడం, భోజనమునకు ముందు ప్రార్ధన చేయడం...మొ.వి. అలాగే, వారి ఆరాధనలో, వేడుకలలో జలము, స్లీవ, బైబులు, ద్రాక్షారసము, వ్యక్తులు, తైలాలు మొ.గు వాటిని ఉపయోగిస్తున్నారు. ఎదేమైనప్పటికినీ, ఉపసంస్కారాలలోని కృపానుగ్రహం, విశ్వాసం పట్ల ప్రొటస్టంటు వర్గాలు కతోలిక శ్రీసభ బోధనతో స్థిరంగా విభేదిస్తున్నాయి.

ప్రొటస్టంటు వర్గాల వేదాంతం, సిద్ధాంతం విశిష్టంగా నాలుగు భావాలపై నిర్మితమై యున్నది: కృప మాత్రమే (*sola gratia*), విశ్వాసం మాత్రమే (*sola fide*), క్రీస్తు మాత్రమే (*solus Christus*), దైవవాక్కు మాత్రమే (*sola Scriptura*). తదనుగుణంగా, క్రీస్తు మరియు వాక్కునందు విశ్వాసమును పాటించుటలో, ప్రకటించుటలో, అలాగే క్రైస్తవ బోధనలలో, ప్రొటస్టంటు వర్గాలు సనాతనస్తులు, అక్షరాల అనుసరించువారు. ఈవిధంగా, ప్రొటస్టంటు సంఘాలలోని 'కృపానుగ్రహ చర్యలు' సువార్త విలువలు మరియు క్రీస్తుపై ఆధారపడి యున్నవి.

### 7. ఇతర మతాలలో సంస్కారాలు, ఉప సంస్కారాలు, కృపానుగ్రహ చర్యలు

సాధారణంగా, సంస్కారాలు దైవసాన్నిధ్యాన్ని కోరు మతాచారాలను సూచిస్తున్నాయి. ప్రతి మతంలోనూ విశ్వాసుల ఆధ్యాత్మిక ఆకాంక్షలను తీర్చుటకు, వ్యక్తిగత, సామూహిక జీవితంలో కొన్ని ముఖ్య ఘట్టాలను, ఉదాహరణకు, మతంలో చేరిక, యౌవ్వనంలోకి అడుగిడుట, వివాహము, మరణము మొ.గు వాటికి సంస్కారాలు సూచికలుగా ఉన్నాయి. ఈ ఘట్టాల అంత:ర్గత భావాలను సంస్కారాలు ప్రదర్శిస్తూ ఉంటాయి. ఈలోకంలో దేవుని కార్యమును, మానవాళి పట్ల దేవుని ప్రేమను సూచించుటకు విశ్వాసులకు, విశ్వాస సంఘానికి సంస్కారాలు

ఎంతగానో ఆచరాణాత్మకమైనవి, అర్ధవంతమైనవి, అలాగే మంచి అవగాహన మార్గాలు.

భారతావనిలోని నాలుగు ప్రధానమైన హిందు, ముస్లిం, బౌద్ధ, జైన మత సంస్కృతులను క్లుప్తంగా విశ్లేశించుదాం.

**హిందూ మతం**

వేదాలలో కనిపించెడు సంస్కృత పదం 'సంస్కార' (Sanskara) ఆంగ్ల భాషలో "సాక్రమెంట్" (Sacrament), తెలుగులో "సంస్కారము" అన్న పదాలకు సమానమైనది. దీని అర్ధం, "అంత:ర్గత ఆధ్యాత్మిక కృపను సూచిస్తూ బాహ్యంగా కనిపించెడు సాంగ్యము లేదా చర్య." ఒక వ్యక్తి తన శరీరమును, మనస్సును, బుద్ధిని శుద్ధీకరించుకొని తద్వార సంఘంలో సంపూర్ణ సభ్యునిగా కాదలచుటకు నిర్వహించు అభ్యంగన సాంగ్యము. హిందూ మతంలో 'సంస్కారాలు' మానవాభివృద్ధిలో వివిధ దశలలో నిర్వహించెడు ఆచారాలు. ఈ ఆచారాలలో అనేకమైన చర్యలు నిర్వహించబడతాయి. ఇవి పరివర్తన ఆచారాలు. అనగా ఒక వ్యక్తి తనలోని మాలిన్యమును, పాపమును తీసివేసి తన జీవితంలో వచ్చు ఒక ఘట్టానికి లేదా తరువాతి దశ కొరకు సంసిద్ధ పరచుటకు నిర్దేశింపబడినవి. పూర్వజన్మలోగాని, ప్రస్తుత జన్మలోగాని సంక్రమించిన పాపకళంకమును తీసివేయబడక, అశుద్దుడుగా నున్న వ్యక్తి ఎలాంటి ఆచార కర్మలచేత ప్రతిఫలమును పొందలేడు. ఈ క్లిష్టమైన స్థితినుండి సంస్కారాలు ఒక వ్యక్తిని శుద్ధీకరించును. ఈవిధంగా, ఒక వ్యక్తిలో దాగియున్న సామర్ధ్యాలను వెలికి తీయుటకు సంస్కారాలు అవసరమని అర్ధమగుచున్నది.

హిందూ వేదాలలో ప్రముఖంగా 16 సంస్కారాలు ఉన్నాయి. వీటిని 'షొడశ' సంస్కారాలు అంటారు. ఇవి ఐదు భాగాలుగా విభజింప బడినవి: 1. పూర్వజనన సంస్కారాలు – 'గర్భాదానము' (గర్భమును శుద్ధిచేయు చర్య), 'పుమ్ సవనం' (మగ పిల్లవాడు పుట్టాలని చేసెడి చర్య), 'సీమంతోన్నయనం' లేదా 'సీమంతం' (మాతా గర్భ రక్షణ కొరకు చేయు చర్య). 2. బాల్య సంస్కారాలు – 'జాతకర్మ' (బొడ్డు తాడు కోసే చర్య), 'నిష్క్రామణ' (శిశువును తొలిసారి

ఇంట్లోనుండి బయటకు తీసుకొని రావడం), 'నామ కరణం' (పేరు పెట్టడం), 'అన్న ప్రాశన' (శిశువుకు తొలిసారి ఘనాహారం తినిపించడం), 'చూడా కరణ' (పుట్టు వెంట్రుకలు తీయుట), 'కర్ణవేదం' (చెవులు కుట్టించుట). 3. విద్యా సంస్కారాలు – 'విధ్యారంభం' (అక్షరాభ్యాసం), 'ఉపనయన' (విద్యాభ్యాస ఆరంభం), 'వేదారంభం' (వేదాభ్యాసం), 'కేశాంతం' (మొదటిసారి గెడ్డం గీయించుట), 'సమావర్తన' లేదా 'స్నాన' (చదువు ముగించుట). 4. వివాహ సంస్కారం – పెళ్ళి. 5. అంత్యేష్టి సంస్కారం – అంత్య క్రియలు. ఈ సంస్కారాలు జీవితంలోని దోషాలను తొలగించి సన్మార్గంలో నడిపించి సభ్యతను కలిగిస్తాయి. దేహాన్ని శుద్ధిచేయు లేదా బాగుచేయు చర్యలే సంస్కారాలు. సంస్కారాలు జీవిత కాలమును – గర్భధారణ నుండి మరణం వరకు నిర్వహించబడును. ఒక వ్యక్తిని శుద్ధిపరచి సద్గుణాలను పెంపొందించును. అయితే, ప్రస్తుత కాలంలో కేవలం మూడు సంస్కారాలే ఆచారణలో ఉన్నాయి: 'ఉపనయన', 'వివాహ', 'అంత్యేష్టి సంస్కారం'.

సంస్కారాల ప్రత్యేకమైన ఉద్దేశాలు ఎనిమిది: 1. శత్రు ప్రభావాలను, చెడు ఆత్మలను, అశుభప్రదమైన వానిని తొలగించుట, 2. అనుకూలమైన ప్రభావాలను ఆకర్షించుట, 3. భౌతిక శ్రేయస్సు కొరకు విజ్ఞప్తి చేయుట, 4. భావోద్వేగ భావాలను వ్యక్తపరచుట, 5. ఆధ్యాత్మిక, సాంస్కృతిక శ్రేయస్సు పొందుట, 6. నైతిక శ్రేయస్సు పొందుట, 7. వ్యక్తిగత అభివృద్ధిని సాధించుట, 8. 'సాధన' ద్వారా ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పొందుట.

సంస్కారాలను నిర్వహించు క్రమంలో అనేకమైన వస్తువులను ఆరాధనా సాంగ్యాలలో ఉపయోగిస్తూ ఉంటారు. ఉదాహరణకు జలం, అగ్ని, పవిత్ర స్థలాలు, ప్రార్థనలు, ఆశీర్వాదాలు, బలి వస్తువులు, ఆదేశాలు, చిహ్నాలు, ఇంద్రజాలం, నిషేధాలు మొ.వి.

హిందూ మతంలోని 'యితర కృపానుగ్రహ చర్యలు' రెండు: ధర్మ (సరైన జీవన విధానం), కర్మ (సరైన చర్యలు). మోక్షమును పొందుటకు, ధర్మ, కర్మ అను ఈ రెండు సూత్రాలు చాలా ప్రాధమికమైనవి. సరైన జీవన విధానమునకు, అనేకమైన సరైన చర్యలు అవసరం. ఈ సూత్రాలు ఆధ్యాత్మిక ధ్యేయాలను సాధించును. ఈ లోకమున, ఆధ్యాత్మిక లోకమున అర్హత సాధించునట్లు చేయును.

## ముస్లిం మతం

ముస్లిం మతం ఏకదైవ మతం. అల్లా అను ఒకే దేవుని విశ్వసిస్తుంది. అల్లాయే సృష్టికర్త, పాలకుడు, దయ, కరుణ గలవాడు. ఒక వ్యక్తి క్రియలను బట్టి తీర్పు చేయు న్యాయాధిపతి. మహమ్మద్ ప్రవక్త దేవుని వార్తాహరుడు. మహమ్మద్ ప్రవక్త మత విలువలకు ప్రతిరూపం, సంఘానికి ఆదర్శమూర్తి.

'సంస్కారం' అను పదానికి సాధారణ అర్థంలో మూర్తీభవించే సంస్కారాలు ముస్లిం మతంలో కనిపించవు. ముస్లిం మతం ప్రాముఖ్యంగా ఐదు 'మూల స్తంభాలపై' లేదా నియమాలపై మరియు ఆరు ఆచారాలపై నిర్మించబడి యున్నది. ఇవి వ్యక్తిగత ధర్మాన్ని, కార్యాన్ని దైవ చిత్తానికి సమర్పించుటకు తోడ్పడును. ఐదు 'మూల స్తంభాలు': 1. 'శహద' (అల్లా ఒక్కడే దేవుడని విశ్వాసమును ప్రకటించుట), 2. 'సలత్' (రోజుకు ఐదుసార్లు నమాజ్ చేయుట), 3. 'జకత్' (ధర్మం చేయుట), 4. 'సామ్' (రంజాన్ సమయంలో ఉపవాసం చేయుట), 5. 'హజ్' ('మక్కా' పవిత్ర స్థలమును సదర్శించుట). ఆరు ఆచారాలు: 1. శుద్ధి ఆచారాలు, 2. 'కితాన్' (సున్నతి), 3. 'అకికాహ్' (శిశు జన్మకు జంతు బలి), 4. 'ఈద్ అల్–ఫితర్' (రంజాన్ ఉపవాసంలో చేసెడు చర్యలు), 5. 'ఈద్ అల్–అధా' (అబ్రహాము బలి గౌరవార్థమై నిర్వహించు ఆచారాలు), 6. అంత్యక్రియల ఆచారాలు. దిన, సంవత్సరీక ఆచారాల ద్వారా ముస్లింలు అల్లా అనుభూతిని పొందెదరు.

అల్లా యొక్క 99 నామాలను లేదా గుణాలను వల్లించుటకు 'మిస్బాహ' (పూసల దండ)ను కొన్నిసార్లు ఉపయోగిస్తారు. దీనిని ఖచ్చితంగా ఉపసంస్కారమని చెప్పలేము కాని మత ప్రాముఖ్యతను సాధించుటకు ఉపయోగపడును. అలాగే 'ఖురాన్', 'షరియ' (ఇస్లామిక్ చట్టం) వారి సంపూర్ణ జీవిత విధానాన్ని ప్రతిబింబిస్తాయి. వీటిని విధేయించుట ద్వారా ముస్లింలు నిత్య జీవితంకు నిర్దేశింప బడెదరు.

## బౌద్ధ మతం

బౌద్ధ మతం నాస్తిక మతం అని పిలువబడుతుంది. మానవ ఆత్మ స్వీయ విముక్తి కొరకు నిర్దేశింప బడినది. పునర్జన్మ చక్రం నుండి విడుదలైన ఆత్మ

అంతిమ విధియైన 'నిర్వాణం' పొందును. బౌద్ధమత ప్రాధమిక బోధనల సారాంశం: నాలుగు జీవిత సత్యాలు మరియు అష్టాంగ మార్గం. నాలుగు జీవిత సత్యాలు: 1. 'సర్వం దు:ఖం' (జీవితం దు:ఖంతో కూడుకొని యున్నది. బాధలు అనేవి సాధారణం), 2. 'దు:ఖ సముదయ్' (దు:ఖమునకు కారణం కోరిక, అజ్ఞానం, అనుబంధాలు), 3. 'దు:ఖ నిరోధ' (దు:ఖమును నివారించవచ్చు), 4. 'దు:ఖ నిరోధ గామిని ప్రతిఫల' (దు:ఖమును నివారించుటకు సరైనది అష్టాంగ మార్గం). అష్టాంగ మార్గం: 1. 'సమ్యక్ జీవనం' (తనకు లేదా ఇతరులకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని కీడు కలుగకుండా జీవించడం), 2. 'సమ్యక్ కర్మము' (హానికలిగించే పనులు చేయకుండుట), 3. 'సమ్యక్ వచనము' (నొప్పించకుండా, వక్రీకరించకుండా సత్యమును మాట్లాడటం), 4. 'సమ్యక్ సాధన' (ప్రగతికోసం మంచి ప్రయత్నం చేయడం), 5. 'సమ్యక్ స్మృతి' (స్వచ్ఛమైన దృష్టితో విషయాలను స్పష్టంగా చూడగలగడం), 6. 'సమ్యక్ సమాధి' (రాగద్వేషాలకు అతీతంగా మనసును స్థిరపరచుకొని సత్యాన్ని అన్వేషించడం), 7. 'సమ్యక్ దృష్టి' (భ్రమపడకుండా ఉన్నది ఉన్నట్లుగా చూడగలగడం), 8. 'సమ్యక్ సంకల్పము' (ఆలోచించే విధానంలో మార్పు). బుద్ధుడు తన బోధనలలో 'కర్మ సిద్ధాంతం'నకు ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చాడు. 'నిర్వాణం' లేదా 'పూర్వజన్మ చక్రం నుండి విడుదలయే' మానవ జీవిత ధ్యేయమని బోధించాడు.

కతోలిక శ్రీసభలోవలె బౌద్ధమతంలో సంస్కారాలుగాని, ఉప సంస్కారాలుగాని లేవు. బహుశా, అష్టాంగ మార్గమును కృపానుగ్రహ చర్యతో పోల్చవచ్చు. దైవీక జీవితంలో పాల్గొనుటకు, 'నిర్వాణం' లేదా 'నిత్యజీవితం' పొందుటకు కృపానుగ్రహం ఒక అత్యవసర సాధనము.

## జైన మతం

జైన మతం బౌద్ధ మతానికి సమకాలీనం. బౌద్ధమతం వలెనె, జైనమతం కూడా మోక్షం పొందుటకు 'సత్ జ్ఞానము', 'సద్భక్తి', 'సదాచారము' అను మూడు ప్రాముఖ్యమైన సాధనాల గూర్చి బోధిస్తుంది. వీటిని సాధించుటకు జైన మతం ఐదు గొప్ప వ్రతములను లేదా సూత్రములను పాటించాలని తెలియజేయుచున్నది:

1.'అహింస' (జీవ హింస చేయరాదు), 2.'సత్య' (అసత్యమాడరాదు), 3.'అస్తేయ' (దొంగతనం చేయరాదు), 4.'బ్రహ్మచర్య' (బ్రహ్మచర్యము అవలంభించుట), 5.'అపరిగ్రహ' (ఆస్తిపాస్తులు ఉండరాదు).

జైనులు రాగద్వేషాలను, సుఖదు:ఖాలను, బంధాలను, విరక్తత్వమును జయించి, జ్ఞానమును, దృష్టిని, సత్యమును, సామర్థ్యమును నిగూఢపరచి ఆత్మను కర్మలనుండి విముక్తి గావించెదరు. జైనమతం అహింసను అన్నివిధముల పాటించాలని, సకల జీవరాసుల పట్ల దయ కలిగియుండాలని బోధిస్తుంది.

జైనులు సృష్టికర్తయైన దేవున్ని విశ్వసించరు. కాని, అనేక దేవుళ్ళకు ఆరాధనలు సల్పెదరు. వారిపేరిట ఉత్సవములను కొనియాడెదరు. జైనమతంలో సంస్కారాలుగాని, ఉపసంస్కారాలుగాని లేవు. కేవలం ఐదు సూత్రాలతో సదాచారమును కల్గియున్న యెడల ఆత్మ పరకాయ ప్రవేశంనుండి తప్పించుకొని మోక్షమును సాధించుటకు కృపానుగ్రహమును పొందును.

## 8. సంస్కారాలు, ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలలో కృప సారూప్యతలు

### కతోలిక శ్రీసభ

1. సంస్కారాలు, ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలు కృపానుగ్రహమును కలిగియున్నవి. అవి విశ్వాసులకు కృపానుగ్రహమును సంపాధించును. ఇవి దైవీక జీవితమునకు మూలం. వీటి ఏకైక ఉద్దేశ్యం - మోక్షం, దైవీక జీవితం, నిత్య జీవితం.

2. ఇవి విశ్వాసమునకు లక్ష్యాలు. వీటిద్వారా శ్రీసభ విశ్వాసులకు బోధించి వారిని పోషించును.

3. ప్రధానంగా ఇవి ఒకే ఉద్దేశ్యము కొరకు ప్రేరేపించబడినవి - ఆరాధనలు, భక్తి ద్వారా విశ్వాసులను శుద్ధీకరించడం.

4. విశ్వాసులకు అవసరమైన కృపానుగ్రహమును ఒసగుటకు ఇవి భౌతిక, మానవ, ఆధ్యాత్మిక అంశాలతో ప్రమేయం కలిగి యుండును.

5. ఆత్మల రక్షణార్ధమై త్రిత్వైక దేవుని ప్రణాళిక రక్షణాయుత నిమిత్తమై అవసరమైన కృపానుగ్రహాలకు అవి దోహదం చేయును.

6. ధారాళమైన దయను, క్రీస్తు రక్షణ బహుమానమును, విశ్వాసుల స్వేచ్ఛను, నమ్మికను, దైవకృపను ముందుగానే ప్రతిపాదిస్తూ, అవసరమైన కృపానుగ్రహాలను సాధించును.

7. ఇవి కృపానుగ్రహాలకు ఆధారాలు కనుక, దేవుడు-మానవుల మధ్యన సంబంధాన్ని, సమాచారమును నిర్మించును.

8. విశ్వాసులు ఆశించు కృపానుగ్రహాలను సాధించుటకు, తద్వారా ఇంకా ఉన్నతమైన కృపానుగ్రహాల స్వీకరణకు సంసిద్ధం చేయుటకు ఒకదానికొకటి సహాయకంగా ఉండును. దైవసాన్నిధ్యమును, ఉపసంస్కారాల ఆధ్యాత్మిక ప్రభావాలను గ్రహించుటకు క ృపానుగ్రహ చర్యల వలన విశ్వాసులకు అవి ఉపయుక్తంగా ఉండును. అలాగే, సంస్కారాలు సూచించు కృపను స్వీకరించుటకు ఉపసంస్కారాలు విశ్వాసులను సంసిద్ధం చేయును.

9. ఇవన్నియుకూడా కృపానుగ్రహాల యొక్క సార్ధకమైన సంజ్ఞలు.

**కతోలిక శ్రీసభ - యితర క్రైస్తవ సంఘాలు**

1. కతోలిక శ్రీసభ వలె అనేక ప్రొటస్టంటు సంఘాలు, క్రీస్తు స్థాపించిన, ఆజ్ఞాపించిన (మత్తయి 28:19-20) 'జ్ఞానస్నానము', 'ప్రభు భోజనము' అను రెండు దివ్యసంస్కారాలను మాత్రమే విశ్వసిస్తున్నాయి, కొనియాడుతున్నాయి.

2. పాపమును కడిగివేయుటకు, ఆధ్యాత్మిక పునరుద్దీకరణ కొరకు జ్ఞానస్నానము అభిషిక్తుడైన యాజకునిచే కొనియాడ బడుచున్నది.

3. సంస్కారాలు దేవుని క ృపను వ్యక్తపరచునని, విశ్వాసమును కొనసాగించునని అనేక ప్రొటస్టంటు సంఘాల నమ్మకం.

4. జ్ఞానస్నానము దేవుడు-మానవుల మధ్యనున్న నిబంధనకు గుర్తు. ఇది యేసు క్రీస్తునందు విశ్వాసులను ఐఖ్యం చేయును. శ్రీసభలో / సంఘంలో సభ్యులను చేయును.

**కతోలిక శ్రీసభ – యితర మతాలు**

1. ఆధ్యాత్మికతను, నిత్యజీవమును పొందుటకు సర్వ మతాలు కొన్ని ఆచారాలను కలిగియున్నవి.

2. కతోలిక క్రైస్తవులవలె హిందువులు సంస్కారాలను, ముస్లింలు ఆరు ఆచారాలను జీవిత వివిధ దశలలో నిర్వహిస్తూ ఉంటారు. దుష్ట ఆత్మలను పారద్రోలుటకు, ఆధ్యాత్మిక ఆశీర్వాదాలను పొందుటకు, తద్వారా సాంఘిక, సాంస్కృతిక, నైతిక శ్రేయస్సు కొరకు నిర్వహిస్తూ ఉంటారు.

3. ఈ సంస్కారాల ఆచారాల లక్ష్యం, ఉద్దేశ్యం – 'నిత్య జీవితమును పొందుట'. హిందూ, జైన మతాలలో 'మోక్షం' అని, బౌద్ధమతంలో 'నిర్వాణం' అని, క్రైస్తవ, ముస్లిం మతాలలో 'నిత్య జీవితం' అని పిలువబడుచున్నది.

4. కతోలిక క్రైస్తవులవలె, మంచి ఆధ్యాత్మిక జీవితమును జీవించుటద్వారా, దైవానుభూతి పొందుటకు, యితర మతాచారాలు 'ప్రస్తుత జీవితము'ను ముఖ్యమైనదిగా పరిగణిస్తున్నాయి.

9. సంస్కారాలు, ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలలో కృప వ్యత్యాసాలు

**కతోలిక శ్రీసభ**

1. కృపానుగ్రహాలను ఆర్జించుటలో సంస్కారాలు, ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యల మధ్యన వ్యత్యాసాలు ఉన్నాయి. ఏడు దివ్య సంస్కారాలను క్రీస్తు స్థాపించాడని, అవి బైబులు గ్రంథమున మూలాన్ని కలిగియున్నవని కతోలిక శ్రీసభ బోధిస్తుంది. ఇవి చేయబడిన కార్యమునుండి పనిచేయును (*ex opere operato*) ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలను శ్రీసభ స్థాపించినది. ఇవి వానియందుంచు విశ్వాస సద్గుణమునుండి (*ex opere operantis*) మరియు శ్రీసభ ప్రార్ధన ద్వారా (*ex opere operantis Ecclesiae*) పని చేయును.

2. దివ్యసంస్కారాలు క్రీస్తు పాస్కా పరమరహస్యాలపై, శ్రీసభ విశ్వాసముపై, సంప్రదాయము, రక్షణ, నిత్యజీవితముపై కేంద్రీకృతమై ఉన్నాయి. ఉపసంస్కారాలు,

కృపానుగ్రహ చర్యలు మతభావాలపై, విశ్వాసుల శ్రేయస్సుపై కేంద్రీకృతమై ఉన్నాయి.

3. దివ్యసంస్కారాలు దీక్షను, స్వస్థతను, సమైఖ్యతను సూచిస్తున్నాయి. వానినుండి లబ్ధిపొందు వారిని శుద్ధీకరించును. ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలు, విశ్వాసుల భక్తిని ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

4. దివ్యసంస్కారాలు క్రైస్తవ జీవిత వివిధ దశలలో స్వీకరింప బడుచున్నవి. ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలకు ఎలాంటి ఆంక్షలు లేవు.

5. దివ్యసంస్కారాలు అవి సూచించు పద్ధతిలోనే పవిత్రాత్మ కృపావరములను క్రుమ్మరించును. ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలు భక్తి, విశ్వాస ఆధ్యాత్మిక ఫలాలను ఫలించును.

6. దివ్యసంస్కారాల ప్రభావం పవిత్రాత్మ శక్తిచేత, క్రీస్తు వాగ్దానంచేత ఉండినది. ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యల ప్రభావం మన విశ్వాసంపై, వానిపై క్రుమ్మరింపబడు ఆశీర్వాదాలపై ఆధారపడి యున్నవి.

**కతోలిక శ్రీసభ – ఇతర క్రైస్తవ సంఘాలు**

1. దివ్యసంస్కారాలు యేసు ప్రభువుచే స్థాపించబడినవి. అవి దేవుని కృపావరమును ఒసగును. అనేక ప్రొటస్టంటు సంఘాలు కేవలం జ్ఞానస్నానము, ప్రభు భోజనము అను రెండు సంస్కారాలను మాత్రమే ఆచరిస్తున్నాయి. వీనిని కేవలం ఆచార సూచనలుగా విశ్వాసం ద్వారా అంగీకరించాయి.

2. ప్రొటస్టంటు క్రైస్తవుల ప్రకారం దివ్యసంస్కారాలు దేవుని కృపావరమును ఒసగవు.

3. అనేక ప్రొటస్టంటు సంఘాలు దివ్యసంస్కారాలలోని కృపావర ప్రభావముకన్న, వాటిని స్వీకరించువారి విశ్వాసమునకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తున్నాయి.

**కతోలిక శ్రీసభ – ఇతర మతాలు**

1. కతోలిక శ్రీసభ క్రీస్తు రక్షణ కార్యము, మనిషి స్వేచ్ఛాసంకల్పం ద్వారా సాధించబడిన దేవుని కృపావరమునకు ప్రాముఖ్యతను ఇస్తుంది. యితర మతాలు కేవలం మానవ ప్రయత్నాలకు మాత్రమే ప్రాముఖ్యతను ఇస్తున్నాయి.

2. ఇతర మతాలలో కృపానుగ్రహాలు ప్రాముఖ్యంగా ఒక వ్యక్తి అనుభావిక ప్రయత్నాల వలన సాధింపబడు చున్నవి. దేవుని కృపావరాలు మరణం తర్వాత కూడా, యితర విశ్వాసుల ప్రార్ధనల వలన సాధింపబడునని కతోలిక శ్రీసభ బోధిస్తుంది.

3. దేవుని కృపావరాలు దైవమానవ తలంపు వలన పొందబడునని కతోలిక శ్రీసభ విశ్వాసం. యితర మతాలు దైవ కృప కేవలం మానవ ప్రయత్నాలు, చర్యలపై మాత్రమే ఆధారపడునని విశ్వసిస్తున్నాయి.


**ముగింపు**

మన విశ్వాస ప్రయాణంలో దైవకృపానుగ్రహం ముఖ్యమైన భాగమని నమ్మకంగా చెప్పవచ్చు. ప్రస్తుత జీవితంలోను, శాశ్వత జీవితంలోను మన విశ్వాసం కొనసాగుటకు కావలసిన దైవకృపావరాలను పొందుటకు సంస్కారాలు, ఉపసంస్కారాలు, కృపానుగ్రహ చర్యలు మనకు తోడ్పడును. అదేవిధంగా, యితర క్రైస్తవ సంఘాలలోను, యితర మతాచారాలలోను విశ్వాసమును, భక్తిని వ్యక్తపరచు కొన్ని చర్యలను గమనింపవచ్చు.

❊ ❊ ❊ ❊

# దివ్యసంస్కారాలు నిర్వహణలో - స్వీకరణలో జరిగే నవీకరణ - పరిణామము

- ఫాదర్ డా॥ సగినాల ప్రకాశ్



## 1. ఉపోద్ఘాతము

శ్రీసభ కాలంలో నూతన యుగానికి సరిపడినట్లుగా శ్రీసభతో జీవిస్తూ క్రీస్తు పని చేస్తాడు. సంస్కారాల ద్వారా ఆయన తన పనిని కొనసాగిస్తాడు. దీనినే ప్రాశ్చా, పాశ్చాత్య వ్యవస్థ అని పిలిచారు.

పరిశుద్ధ గ్రంథం ప్రబోధానికి, అపోస్తులుల సంప్రదాయానికి, పితృపాదుల ఏకాభిప్రాయ నిర్ణయాలకు బద్ధులమై "నూతన చట్టపు సంస్కారాలు అన్ని మన ప్రభువైన యేసుక్రీస్తు స్థాపించినవి" అని నమ్ముతున్నాము. (1547. Trent మహాసభ) యేసు అజ్ఞాత జీవితం, ప్రజా జీవితంలోని వాక్కు క్రియలన్ని రక్షణ కార్యాలే. ఎందుకంటే ఆయన వాక్క్రియలు, ఆయన శ్రీసభకు ఏమి అనుగ్రహింపమన్నారో వాటిని ప్రకటించి సిద్ధం చేశాయి. యాజకులు నిర్వహించే సంస్కారాల ద్వారా ఆయన ఏమి అందింపనున్నారో వాటికి క్రీస్తు జీవిత పరమ రహస్యాలు పునాదులు. ఎందుకంటే మన ప్రభునిలో కనిపించిందంతా పరమ రహస్యాలోనికి జాలువారింది.

సంస్కారాలు క్రీస్తు దేహం నుంచి వెలువడే శక్తులు (లూకా 5:17, 6:19, 8:46). అవి ఎల్లప్పుడు జీవిస్తాయి, జీవాన్నందిస్తాయి. అవి ఆయన శరీరమైన శ్రీసభలో పని చేసే పవిత్రాత్మ చర్యలు, నూతన శాశ్వత ఒప్పందములో దేవుని ప్రతిభాకృతులు.

పవిత్రాత్మ తన శక్తితో శ్రీసభను సత్యంలో నడిపిస్తాడు. ఆ శక్తిలోనే ఈ సంస్కార సంపద అంత క్రీస్తు నుండి లభించినదేనని శ్రీసభ గుర్తించింది. శతాబ్దాలు గడుస్తున్న కొద్దీ అర్చన ఖండంలో సప్త సంస్కారాలు మాత్రమే వున్నాయని, ఆ సంస్కారాలను స్థాపించింది ప్రభువేనని శ్రీసభ గ్రహించింది.

సంస్కారాలు శ్రీసభకు చెందినవి. "శ్రీసభ ద్వారా" "శ్రీసభ కోసం" అవి వున్నాయన్న రెండు భావాలు అందులో వున్నాయి. పవిత్రాత్మ ప్రేషిత కార్యము వల్ల క్రీస్తు కార్యం శ్రీసభలో కొనసాగుతుంది. అలాంటి క్రీస్తు కార్యానికి శ్రీసభయే ఒక సంస్కారం. కనుక సంస్కారాలు "శ్రీసభ ద్వారా" నిర్వహిస్తారు. అవి శ్రీసభను నిర్మిస్తాయి కనుక అవి శ్రీసభ కోసం వున్నాయి. దేవుడు ప్రేమ మూర్తి. ఆ ప్రేమ మూర్తిలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. ఆ ఏకైక దేవునితో మనం మమేకమవుతున్నాం. ఇది పరమ రహస్యం. ఈ వాస్తవాన్ని శ్రీసభ తన సంస్కారాల ద్వారా, మరీ ముఖ్యంగా దివ్యపూజా ద్వారా నరులకు ప్రదర్శించి, వివరిస్తుంది.

**2. దివ్య సంస్కారాలు – ప్రధానోద్దేశం** (Principle Aim of the Sacraments)

విశ్వాసులను శుద్ధీకరించటం, క్రీస్తు దివ్య దేహమైన శ్రీసభ నిర్మాణానికి తోడ్పడం, దైవారాధనకు దోహదం చేయడం. అగోచరమగు ఆధ్యాత్మిక సత్యాలకు దివ్య సంస్కారాలు గోచరమగు సత్యాలు. కనుక అవి సత్య ప్రబోధా సాధనాలు కూడా అవుతాయి. దివ్య సంస్కారాలను ఆచరించడానికి విశ్వాసం కావాలి. అయితే విశ్వాసం దివ్యసంస్కారాల ఆచరణ వలన కూడా వృద్ధి చెందుతుంది, బలపడుతుంది, బహిర్గతమవుతుంది. ఇందువల్లనే దీనిని "విశ్వాస దివ్యసంస్కారాలు" అని కూడా అంటారు. నిజానికి దివ్య సంస్కారాలన్ని సహజంగానే విశ్వాసులకు దేవుని కృపావరాలను ఆర్జించి పెట్టగలుగుతాయి. దివ్య సంస్కారాలను ఆచరించటం ద్వారా విశ్వాసులు విశిష్టమైన కృపావరాలను స్వీకరించి ఆధ్యాత్మిక లబ్దిని పొందగలుగుతారు. త్రికణ శుద్ధిగా దేవుని ఆరాధించగలుగుతారు, ప్రేమా సేవ ధర్మాల ప్రకారం జీవించగలుగుతారు. కనుక విశ్వాసులందరు ముందుగా దివ్య సంస్కారాల ప్రాధాన్యాన్ని, దివ్య సంస్కారాలలో ఉపయోగించే వివిధ సాంగ్యాల ప్రతీకలను (Sacramental Signs) క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. సాధ్యమైనంత తరచుగా

భక్తిశ్రద్ధలతో దివ్య సంస్కారాలను ఆచరించాలి. క్రైస్తవ జీవన సమగ్ర వికాస లక్ష్యంతో (క్రీస్తు ప్రభువు చేత) స్థాపించబడిన దివ్య సంస్కారాల ద్వారా సంపూర్ణ ఆధ్యాత్మిక ప్రయోజనం పొందడానికి ప్రయత్నించాలి.

మన తల్లి శ్రీసభ మరికొన్ని పవిత్ర సాంగ్యాలను (Sacramentals) కూడా ప్రవేశ పెట్టింది. శ్రీసభ దివ్య సంస్కారాలు కూడా దివ్య సంస్కారాలను పోలి ఉంటాయి. శ్రీసభ మధ్యవర్తిత్వం ద్వారా మనం పొందే ఆధ్యాత్మిక ప్రయోజనాలను, ప్రభావాలను ప్రతీకాత్మకంగా వ్యక్తం చేస్తుంటాయి. అలానే ఈ శ్రీసభ దివ్య సంస్కారాలు. దివ్య సంస్కారాలను అర్థవంతంగా ఆచరించడానికి, సత్ఫలితాలను పొందడానికి, విశ్వాసులకు ఎంతగానో తోడ్పడతాయి. అలాగే విశ్వాసుల జీవితాల్లోని కీలకమైన ఘట్టాలు ఈ శ్రీసభ సంస్కారాల ద్వారా శుద్ధీకరింపబడతాయి.

అవును. ఈ దివ్య సంస్కారాలు, శ్రీసభ సంస్కారాలు – విశ్వాసులను శుద్ధీకరించి, ప్రభు క్రీస్తు మరణ పునరుత్తానాల ద్వారా (పాస్కా పరమ రహస్యం ద్వారా) లభించే దేవుని అపార కృపావరాలను వారిపై వర్షింపజేస్తాయి. క్రీస్తు మరణ పునరుత్థానాల మహోద్ఘటనమే ఈ దివ్య సంస్కారాలు, శ్రీసభ సాంగ్యాల దివ్యశక్తికి మూలం. మానవ శుద్ధీకరణకు దైవారాధనకు దోహదం చేసే ఇంతటి శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధనాలు భౌతిక ప్రపంచంలో మరేవి కనిపించవు.

తన అధిపతి క్రీస్తుతో "ఒక మార్మ్య (నిగూఢ) వ్యక్తిగా" శ్రీసభ రూపొందింది. సువ్యవస్థితమైన యాజక సమాజంగా సంస్కారాలలో శ్రీసభ పని చేస్తుంది. జ్ఞానస్నానం, ధృవీకరణం ద్వారా యాజక ప్రజ్ఞ అర్పించటానికి సమర్థులౌతారు. సాధారణ యాజక విశ్వాసులు క్రీస్తు పేరున దేవుని వాక్కుతో ఆయన కృపావరంతో శ్రీసభను పోషించటానికి నియమింపబడినారు.

నియమిత అర్చకులు లేదా అభిషేక యాజకత్వం, జ్ఞానస్నానం ద్వారా లభించిన యాజకత్వానికి సేవలో ఉంటారు. శ్రీసభ కోసం పవిత్రాత్మ ద్వారా సంస్కారాలలో వాస్తవంగా క్రీస్తే పని చేస్తున్నారనటానికి అభిషేక యాజకత్వం హామీగా నిలుస్తుంది. రక్షించే ప్రేషిత కార్యాన్ని తండ్రి నరవతారుడైన తన కుమారునికి

అప్పగించాడు. కుమారుడు దాన్ని అపోస్తులులకు అందించాడు. వాళ్ళ ద్వారా అది వాళ్ళ వారసులకు సంక్రమించింది. ఆయన పేరున, ఆయన స్థానంలో పని చేయటానికి వాళ్ళు యేసుని ఆత్మను పొందారు. అభిషక్త యాజకుడు (సంస్కారాలకు) పూచీదారుడు. అపోస్తలులకు వాక్క్రియల ద్వారా సంక్రమించిన అర్చనా క్రియలతో ముడి పెట్టుకుంటాడు. అలా సంస్కారాలకు మూలము పునాదియైన క్రీస్తు వాక్క్రియలతో ముడిపెట్టుకుంటాడు.

జ్ఞానస్నానం, ధృవీకరణ అభ్యంగనం, యాజకాభిషేకం – ఈ మూడు సంస్కారాలు అందించే కృపావరంతో పాటు "సంస్కార గురుతును" లేదా "ముద్ర"ను వేస్తాయి. దాని వల్ల క్రైస్తవుడు క్రీస్తు యాజకత్వంలో పాలు పంచుకుంటాడు. హోదాల తారతమ్యాన్ని బట్టి శ్రీసభలో పలురకాల బాధ్యతలు గల సభ్యుడు అవుతాడు. క్రీస్తుని, శ్రీసభ సారూప్యతను పవిత్రాత్మే సభ్యునికి అనుగ్రహిస్తాడు. ఈ సారూప్యత ఎన్నటికి చెరిగిపోదు. క్రైస్తవునిలో ఆ ముద్ర శాశ్వతంగా నిలుస్తుంది. దేవుని ఆరాధించటానికి, శ్రీసభను సేవించటానికి పిలుపు అందుకున్నారనటానికి ఈ ముద్ర ఒక చిహ్నం. కనుకనే ఈ మూడు సంస్కారాలను పున్ణరాచరింపకూడదు (ఒకసారి మాత్రమే ఆచరించాలని భావం).

### 3. దివ్యసంస్కారాలు : పరస్పర స్పందనకు మరియు బాధ్యతాయుత భవితవ్యానికి నిబంధనలు

(Sacraments: Conditions for a Mutually responsive and responsible future)

తగు యోగ్యతతో, విశ్వాసంతో సంస్కారాలను ఆచరిస్తే, అవి సూచించే కృపావరాన్ని మనకందిస్తాయి. అవి ఫలసిద్ధి కలిగినవి. ఎందుకంటే క్రీస్తే వానిలో పని చేస్తాడు. ఆయనే జ్ఞానస్నానమిచ్చేది. ఆయనే సమగ్రంగా నిర్వహించేవి. ఒక్కొక్క వరం ఏ కృపావరాన్ని సూచిస్తుందో, దాన్ని అందివ్వటానికి, ఆయనే తన సంస్కారాలలో పని చేస్తాడు. తండ్రి తన కుమారుని శ్రీసభ ప్రార్థనలను ఎప్పుడూ వింటాడు. ప్రతి సంస్కారంలో "పవిత్రాత్మను అనుగ్రహించ" మన్న ప్రార్థన ఉంటుంది. ఆ ప్రార్థనలో పవిత్రాత్మ శక్తి పట్ల తన విశ్వాసాన్ని అభివ్యక్తం చేస్తుంది. నిప్పు తనను తాకిన వాటినన్నింటిని తనవలె మార్చుకుంటుంది. అలాగే, తన శక్తికి ఆధీనులైన వాళ్ళను దైవ జీవనంలోకి పవిత్రాత్మ మార్పు చేస్తాడు (CCC 1084, 1105, 696).

సంస్కారాలు ఒక్కసారి ఆచరిస్తే చాలు అవి శాశ్వత ఫలితాలనందిస్తాయి. క్రీస్తుని రక్షణ కార్యఫలం వల్ల అవి సంపూర్ణమవుతాయి, యోగ్యతా అయోగ్యతలను బట్టి సంపూర్ణ ఫలాలనందిస్తాయి. (సంస్కార) "చర్యానంతర ఫలితం తథ్యం" (చర్య జరిగితే చాలు ఫలిస్తుంది) (ex opere operato) అంటుంది శ్రీసభ. సంస్కారం నిర్వహించే యాజకుని సత్ప్రవర్తన వల్ల గానీ, దానిని ఆచరించే వాని (గ్రహీత) సత్ప్రవర్తన వల్లగానీ సంస్కార ఫలం ఆధారపడదు. అది కేవలం దేవుని శక్తి వల్లనే లభిస్తుంది శ్రీసభ తలంపు ప్రకారం సంస్కార కాండ జరిగితే, అది ప్రారంభమైనప్పటి నుండి క్రీస్తు శక్తి, ఆయన ఆత్మ శక్తి, దాని ద్వారా దాని యందు పని చేస్తాయి. ఇక్కడ  సంస్కారాన్ని నిర్వహించే యాజకుని వ్యక్తిగత పవిత్రత పరిగణకు రాదు. సంస్కారం అందించే ఫలాలు గ్రహీతుని యోగ్యతపై ఆధారపడి వుంటాయి. (CCC 1128).

కొత్త ఒప్పందపు సంస్కారాలు "రక్షణకు అవసరం" అని శ్రీసభ రూఢీగా చెబుతుంది. సంస్కారాలు అందించే కృపావరం పవిత్రాత్మ కృపావరమే. ఒక్కొక్క సంస్కారం అందించే నిర్దిష్ట ఫలాలను క్రీస్తే అందజేస్తాడు. పవిత్రాత్మ తనను ఆహ్వానించిన వారిని గుణపరచి వాళ్ళలో మార్పులు తెస్తాడు. దానికంటే ముందు వాళ్ళు దేవుని స్వభావంలో భాగస్తులను చేస్తుంది. సంస్కారం యొక్క జీవిత ఫలము యిదే. దేవుని ఏకైక కుమారుడైన రక్షకునితో సజీవ సమైక్యతను కూర్చటం వల్ల ఇది సాధ్యమవుతుంది.

సంస్కారాల సంజ్ఞల బహుముఖ భావం గురించి పునీత తోమాసు యిలా క్రోడీకరిస్తాడు : సంస్కార సంజ్ఞ గతంలో జరిగిన దాన్ని జ్ఞాపకానికి తెస్తుంది-క్రీస్తు శ్రమలు  ఆ శ్రమల ద్వారా మనలో సిద్ధించిన దాన్ని సంజ్ఞలు ప్రదర్శిస్తాయి - కృపావరం  క్రీస్తు శ్రమలు మనకు వాగ్ధానం చేసే అంశాలను సంజ్ఞలు ముందుగానే సూచిస్తాయి (రాబోయే మహిమ).

సంస్కారాలు సామర్థ్యం గల కృపావర సంజ్ఞలు. వాటిని క్రీస్తు స్థాపించి శ్రీసభకు అప్పగించాడు. వాటి ద్వారా మనకు దైవజీవనం అందుతుంది. కనబడే సంజ్ఞల ద్వారా అర్చనా కాండను నిర్వహిస్తారు. అవి ఒక్కొక్క సంస్కారం సూచించే

కృపావరాన్ని ప్రత్యక్ష పరుస్తాయి. గ్రహీత యోగ్యతను బట్టి (వానిలో) సంస్కారాలు ఫలిస్తాయి.

యాజక సమాజంగా శ్రీసభ సంస్కారాలను నిర్వహిస్తుంది. ఇందు జ్ఞానస్నానం ద్వారా సంక్రమించిన యాజకత్వం, అభిషేకం ద్వారా సంక్రమించిన యాజకత్వం రెండు మిళితమయ్యాయి.

సంస్కారాలలో పాల్గొనటానికి పవిత్రాత్మ విశ్వాసులను సిద్ధం చేస్తాడు. దీన్ని దేవుని వాక్కు ద్వారా, విశ్వాసం ద్వారా సుసాధ్యం చేస్తాడు. వాక్కు నిలయమున్న యోగ్యమైన హృదయం గల వాళ్ళను దేవుని వాక్కు ద్వారా విశ్వాసం ద్వారా ఆహ్వానిస్తాడు. అలా సంస్కారాలు విశ్వాసాన్ని బలోపేతం చేసి అభివ్యక్తం చేస్తాయి.

సంస్కారం జీవమిచ్చే ఫలం వ్యక్తికి శ్రీసభకు చెందుతుంది. ఒకవైపు, ప్రతి విశ్వాసికి ఈ ఫలం క్రీస్తు యేసు నందు దేవుని కోసం జీవం అవుతుండగా, మరొక వైపు శ్రీసభకు సేవాభావాన్ని, సాక్షీ జీవితాన్ని వృద్ధి చేస్తుంది. ఇలా ప్రతి సంస్కారాలు స్వీకరించే ప్రతి వ్యక్తి అటు వ్యక్తిగతంగా లబ్దిని పొందుతూ ఇటు శ్రీసభనందు సహాయకారిగా, సాక్షిగా జీవించటానికి సాధ్యమవుతుంది.

### 4. దివ్య సంస్కారాలను స్వీకరించి ఆచరించటం ఎలా?

(How to receive a Sacrament and mean it)

కాలం గడిచే కొద్ది దివ్య సంస్కార సాంగ్యాలలోను, శ్రీసభ సాంగ్యాల ఆచార విధానాలలోను సామాన్య విశ్వాసులకు తేలికగా అర్థం కానీ అంశాలు అనేకం చోటు చేసుకున్నాయి. దీని వలన ఆధునిక ప్రపంచంలోని క్రైస్తవులకు దివ్య సంస్కారాలు, శ్రీసభ సంస్కారాల స్వరూప స్వభావాలను ప్రధానోద్దేశ్యాలను గ్రహించటం కష్టతరమవుతోంది. కనుక ఆయా సాంగ్యాలలోను, ఆచరణ విధానాలలోను, కొన్ని మార్పులు చేర్పులు చేయటం తప్పని సరి అవుతుంది. ఈ కారణం చేతనే సంస్కరణలకు సంబంధించి కొన్ని సూచనలు చేసింది శ్రీసభ. దివ్య సంస్కారాలను ఆచరింపజేసేటపుడు స్థానిక భాషలల్లోనే సాంగ్యాలను నిర్వహించటం సముచితంగా వుంటుంది. దీని వలన ఆయా సంస్కారాల అంతరార్థాలు, ప్రధాన

భావాలు విశ్వాసులకు బోధపడుతాయి. పర్యావసానంగా వారు దివ్య సంస్కారాలను అర్థవంతంగా ఆచరించగలుగుతారు. శ్రీసభ సాంగ్యాల వలన ప్రయోజనం పొందుతారు. స్థానిక క్రైస్తవ విశ్వాసులందరూ ఆయా సాంగ్యాలలో అర్థవంతంగా భక్తిశ్రద్ధలతో పాల్గనటానికి వీలుగా వాటిని సరళతరం చేయాలి.

దివ్య సంస్కారాల ఆచరణం ద్వారాను, ప్రార్థన జీవనం ద్వారాను దేవునికి సదా స్తుతి ఆరాధనలు సలపడంలోను క్రైస్తవులు కృషి చేస్తారు. మచ్చలేని జీవితాలకు అచ్చమైన సాక్షులుగా జీవించడంలోను సాటి వారికి ప్రేమతో చేసే సేవల ద్వారాను నీతి నియమాలకు కట్టుబడి జీవించడం ద్వారాను తమ ధర్మాన్ని నెరవేర్చుతారు. దైవ సంస్కారాల ద్వారా: 1) దేవుని కుమారులుగా, కుమార్తెలుగా పునర్జన్మించిన విశ్వాసులు శ్రీసభ ద్వారా దేవుడు తమకు ప్రసాదించిన విశ్వాస వరాన్ని మానవుల ఎదుట తమ ఆదర్శ జీవితం ద్వారా సజీవంగా ప్రదర్శించాలి, స్పష్టంగా ప్రకటించాలి.

1) **జ్ఞానస్నానం** ద్వారా శ్రీసభలో సభ్యులుగా చేరే విశ్వాసులు తమ బప్తిస్మ ధర్మం ప్రకారం క్రైస్తవ మతారాధనలో అర్చనాకాండలో పాల్గనే భక్తులై వుంటారు.

2) **దివ్య సత్ప్రసాదం** క్రీస్తుతో ఐక్యతను పెంచుతుంది. దివ్యసత్ప్రసాదాన్ని స్వీకరించుట ద్వారా క్రీస్తు యేసుతో అన్యోన్య మైత్రి ఏర్పడుతుంది. ఇదే ప్రధాన ఫలం. వాస్తవానికి ప్రభువే అన్నాడు – “నా మాంసాన్ని భుజించి, నా రక్తం పానం చేసేవాడు నా యందును నేను వాని యందును వుంటాం”. క్రీస్తు నందలి జీవితానికి, కృతజ్ఞతార్పణ విందుకు దివ్య సత్ప్రసాద విందులోనే పునాది వుంది. “జీవించే తండ్రి నన్ను పంపినట్లు, నేను తండ్రి వల్లనే జీవిస్తున్నాను. నన్ను భుజించే వాడు నా వల్ల జీవిస్తాడు”. ప్రభువు పండుగ రోజుల్లో ఆయన శరీరాన్ని విశ్వాసులు ఆరగిస్తారు. అపుడు (క్రీస్తు) జీవితం ప్రథమ ఫలాలను అందించినందుకు, వాళ్ళు కూడా ఒకరికొకరు సువార్తనందించుకుంటారు. క్రీస్తు ఉత్థానుడయ్యాడు అని దేవదూత మరియ మగ్దలేనకు చెప్పినట్లు, క్రీస్తును ఎవరు స్వీకరించిన వాళ్ళకు జీవం ఉత్థానం అందివ్వబడుతుంది.

భౌతిక జీవితంలో ఆహార పదార్థం ఏ ఫలితాన్ని ఉత్పన్నం చేస్తుందో, దాన్నే దివ్య సత్ప్రసాదం మహాద్భుతంగా ఆధ్యాత్మిక జీవితంలో సాధిస్తుంది. ఉత్థాన క్రీస్తుని మాంసంతో దివ్య సత్ప్రసాదం పవిత్రాత్మ ద్వారా జీవాన్నిచ్చింది, ఇంకా జీవాన్నిస్తూనే వుంది. అది జ్ఞానస్నానంలో అందుకున్న కృపావరాన్ని పదిలపరచి అభివృద్ధి చేస్తుంది, నూత్నీకరిస్తుంది. దివ్యసత్ప్రసాద పోషణం క్రైస్తవ జీవితం ఎదుగుదలకు అవసరం. మనం చేసే యాత్రలో మరణించే క్షణం వరకు ఈ రొట్టె అవసరం. మరణ సమయంలో దివ్యసత్ప్రసాదాన్ని మనకు "స్వర్గ ప్రయాణ భోజనంగా" అందిస్తారు. ఈ భావం ఎంతో గొప్పగా ఊరడింపుగా వుంటుంది.

3) **ధృవీకరణం ఫలాలు :** ధృవీకరణ సంస్కార ఫలం, పవిత్రాత్మ కుమ్మరింపు, పెంతెకోస్తు నాడు అపోస్తులులకు జరిగినట్లుగనే జరుగుతుంది. ఈ వాస్తవం వలనే ధృవీకరణ జ్ఞానస్నాన కృపావరాన్ని అధికం చేసి బలోపేతం చేస్తుంది. క్రీస్తుతో ఐక్యతను నిశ్చలంగా నిలుపుతుంది. పవిత్రాత్మ వరాన్ని మనలో పెంచుతుంది.

4) **పశ్చాత్తాప సంస్కారము**ను భక్తి విశ్వాసాలతో ఆచరించేవారు దేవుని దయకు పాత్రులవుతారు, పాప మన్నింపు పొందుతారు. తిరుసభలోను, ఇతరులతోను సఖ్యపడతారు. అలా జీవించటానికి సిద్ధపడాలి.

5) **స్వస్థతా సంస్కారం (అవస్థ అభ్యంగం)** ద్వారా ఆ సందర్భంలో గురువు చేసే ప్రార్థన ద్వారా యావత్తు శ్రీసభ వ్యాధి బాధితులైన వ్యక్తులను వారి విమోచన బాధ్యతను ప్రభువు దివ్య హస్తాలకు అప్ప చెబుతుంది. వారిని బాధా విముక్తులను గావించి, స్వస్థపరచి రక్షాభాగ్యాన్ని ప్రసాదించమని వేడుకుంటుంది (యాకోబు 5:14-16). అస్వస్థులైన వారిని స్వస్థపరిచే సంస్కారంగా విశ్వాసులు ఈ సంస్కారాన్ని ఆచరించాలి. జీవిత చరమదశన స్వర్గానికి చేర్చే పరమోన్నత సంస్కారంగా భావించి, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి.

**6)** **వివాహ సంస్కారం** ద్వారా క్రైస్తవ దంపతులు పవిత్ర జీవనం గడపటానికి పరస్పరం సహకరించు కుంటారు. ఈ సహకారం క్రీస్తు ప్రభువుకు, శ్రీసభకు మధ్య నెలకొని వుండే నిగూఢమైన ఏకతా బంధానికి ప్రగాఢమైన విశ్వసనీయమైన ప్రేమ బంధానికి గుర్తుగా వుంది.

**7)** **పవిత్ర యాజకాభిషేక సంస్కారం** ద్వారా క్రీస్తు తన అపోస్తులులకు అప్పగించిన ప్రేషిత కార్యం యుగాంతాల వరకు శ్రీసభలో అమలు జరుగుతూనే వుంటుంది. అలా అది అపోస్తులుల పరిచర్య సంస్కారమైంది. ఇందులో మూడు అంతస్తులు వుంటాయి పీఠాధిపత్యం, గురుత్వం, సేవకత్వం (డీకను).

దైవ ప్రజలు క్రీస్తు ప్రవక్తల ధర్మాన్ని కూడా పంచుకుంటారు. కనుక తాము దేవుని ప్రవక్తలుగా కూడా జీవించగలగాలి. ఈ ప్రవక్తల ధర్మం ప్రకారమే విశ్వాసులు ప్రభువుకు సాక్షులుగా జీవిస్తారు, దృఢ విశ్వాసంతో పరిపూర్ణమైన ప్రేమతో జీవిస్తూ – సదా దేవునికి స్తుతి ఆరాధనలు అర్పిస్తూ, భగవన్నామాన్ని నిరంతరమూ జపిస్తూ (హెబ్రీ 13:15) ముమ్మూర్తులా ప్రభువుకు ప్రతినిధులుగా త్రికరణ శుద్ధిగా జీవిస్తారు. దైవ ప్రజా సంఘం అభిషక్త సంఘం : అభిషక్తుడైన ప్రభువు ద్వారా (1 యోహాను 2:20,27) అభిషేకం పొందిన "దైవ జన సంఘం (శ్రీసభ)" విశ్వాస సంబంధమైన విషయాలలో ఎలాంటి పొరపాటు చేయదు, చేయలేదు. కనుకనే పీఠాధిపతులు మొదలు సామాన్య క్రైస్తవులలో చిట్ట చివరి వ్యక్తి వరకు దైవ ప్రజలందు – విశ్వాసం, నైతిక విషయాలలో సర్వత్రా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. అసాధారణమైన ఈ విశ్వాస ప్రకటనం, ఈ ఏకీభావం దైవ జన సంఘ (శ్రీసభ) ప్రధాన లక్షణాలలో ఒకటి.

### 5. దివ్య సంస్కారాల స్వీకరణలో వ్యక్తి సజీవ పాత్ర

(Considerations for the Active Role of the person in the Sacramental Event)

దివ్య సంస్కారాల స్వీకరణ ద్వారా ఆత్మ ప్రభావితులైన సామాన్య క్రైస్తవులు శ్రీసభ సభ్యులుగా తమకు గల హక్కులను, బాధ్యతలను, లౌకిక సమాజంలో

పౌరులుగా తమకు గల హక్కులను బాధ్యతలను స్పష్టంగా తెలుసుకోవాలి. వాటి మధ్య గల తేడాలను కూడా గుర్తించాలి. ఈ రెండు రకాల అస్థిత్వాలను, రెండు రకాల హక్కులను బాధ్యతలను సామాన్య క్రైస్తవులు సమానంగా ఆదరించాలి. క్రైస్తవ విశ్వాసానికి లౌకిక కార్యకలాపాలకు ఎలాంటి వైరుధ్యమూ లేకుండా – రెండింటి మధ్య సమతుల్యాన్ని సాధించాలి. అంతేకాదు వారు నిర్వర్తించే లౌకిక బాధ్యతలు ఎలాంటివైన – అన్నింటినీ వారు 'క్రైస్తవ మనస్సాక్షి' మార్గ దర్శకత్వంలోనే నిర్వహించాలన్న సత్యాన్ని విస్మరించరాదు. ఎందుకంటే – లౌకిక పారలౌకిక, ప్రపంచానికంతటికీ ప్రభువు తండ్రి భగవానుడే గనక – లౌకిక జీవనరంగంలో మానవులు చేసే పనులు సాధించే ఘన కార్యాలు – అన్నీ ఆయన సంకల్పానుసారమే కొనసాగాలి, సమస్తమూ దేవుని ఆధీనంలోనే వుండాలి. ముఖ్యంగా సమకాలీన ప్రపంచంలో – ఈ లౌకిక, పారలౌకిక జీవనరంగాల 'భిన్నత్వంలో ఏకత్వాన్ని' సాధించడం, రెండింటిని విశ్వాసులు దేవుని కనుసన్నులలోనే కొనసాగించడం అత్యవసరం. అప్పుడే ఆధునిక సమాజంలో సంభవించే అధునాతన పరిమాణామాలలో సైతం శ్రీసభ అపోస్తోలిక ధర్మాన్ని సజావుగా సమర్థవంతంగా నిర్వర్తించగలుగుతుంది.

సామాన్య క్రైస్తవుల సంస్కారాల స్వీకరణ ద్వారా వారికున్న బాధ్యతలను ఫ్రాన్సీస్ పాపు గారు సువార్తానందంలో యిలా వివరిస్తారు (p.120). సువార్తా ప్రబోధక శ్రీసభను పవిత్రాత్మ ప్రభువు సైతం తన విశిష్ట వర ప్రధానంతో సంపన్నం చేస్తారు. అలా పవిత్రాత్మ అనుగ్రహించే వరాలను శ్రీసభ నూత్నీకరణకు, శ్రీసభ నిర్మాణానికీ వినియోగించాలి. ఆత్మ వరాలు పదిలంగా దాచుకొని, స్వంతానికి వాడుకొని, అయిన వారికి అందజేసుకొనే వారసత్వపు నిధులు కావు. పవిత్రాత్మ వరాలు శ్రీసభ దేహంలో అంతర్భాగాలవుతాయి, మనలను శ్రీసభకు మూలమైన క్రీస్తు ప్రభు సన్నిదానానికి నడిపిస్తాయి, సువార్తా ప్రభోదం ద్వారా లోకానికి వెళ్ళడవుతాయి. ఒక వరం నిజంగా పవిత్రాత్మ ప్రసాదించిన వరమే (charism) అయితే అది దేవుని పవిత్ర ప్రజా సంఘంలో యిమిడిపోతుంది, అందరి శ్రేయానికి దోహదం చేస్తుంది. మరో మాటలో చెప్పాలంటే పవిత్రాత్మ ప్రసాదించే వరానికి శ్రీసభలో ఇమిడిపోయే సహజ గుణం వుంటుంది. దీనిని బట్టి ఫలాన వరం పవిత్రాత్మ

ప్రసాదించే వరమని గుర్తించగలుగుతాం. పవిత్రాత్మ ప్రసాదించే వరం నూతన వరమైనప్పటికి, అది శ్రీసభలో అప్పటికే వున్న యితర ఆత్మ వరాల ప్రాధాన్యాన్ని తగ్గించదు. ఆత్మ వరాన్ని మనం ఏ మేరకు సువార్తా సేవకు వినియోగిస్తామో, ఆ మేరకు అది శ్రీసభ నిర్మాణానికి దోహదం చేస్తుంది. అలా దైవ జన సంఘ నిర్మాణానికి (అన్యోన్య సహవాసానికి) వినియోగపడినపుడే ఆత్మ వరం ఫలప్రదమవుతుంది, వాని యధార్థత వెల్లడవుతుంది.

దివ్యసంస్కారాల స్వీకరణకు ముందు సుదీర్ఘమైన శిక్షణను ప్రతిపాదిస్తుంది శ్రీసభ. సంస్కారాల పట్ల అవగాహన, వాటి నిర్వహణలో చిత్తశుద్ధిని గురువులు విశ్వాసులకు వివరించాలి. వాటి పట్ల ప్రజలకు అవగాహనను నిర్వహణానంతరం పదేపదే గుర్తు చేయటం కూడా గురువుల బాధ్యతే లేకపోతే దైనందిన జీవిత ఒడిదుడుకులలో ప్రజలు వాటిని మర్చిపోతారు. అవి కేవలం హక్కులుగానే మిగిలిపోతాయే తప్ప బాధ్యతలుగా గుర్తించబడవు. ఇందుకే దైవ సంస్కారాలను ప్రజల మధ్య, ప్రజలతో, ప్రజల కోసం దేవాలయాలలో నిర్వర్తించాలి. ఈ విషయంలో పీఠాధిపతులు, గురువులు, మఠకన్యలు, ఉపదేశులు శక్తివంచన లేకుండా శ్రీసభ మీది ప్రేమతో, శ్రీసభతో ఐక్యమై (*Sentire cum Ecclesia*) నిర్వర్తించగలగాలి.

❊ ❊ ❊ ❊

# ప్రస్తుతకాలంలో దివ్యసంస్కారాలను పిల్లలకు మరియు పెద్దవారికి భోదించడంలో ఎదుర్కొంటున్న సవాళ్లు

- సిస్టర్ వెన్సెస్లాస్ తార్సిలాల్, సి.ఎస్.ఎ.

**ఉపోద్ఘాతం**



సత్యోపదేశం అనేది చాలా ప్రభావితమైన పరిచర్య. దీని యొక్క ఉద్దేశం ఏమిటంటే ప్రజలను విశ్వాస జీవితంలో నడిపించడమే. విశ్వాసంలో ఎదగడం అనేది జీవితకాల ప్రక్రియ. విశ్వాసం అనేది దివ్యసంస్కారాల ద్వారా వస్తుంది. దివ్యసంస్యారాలు క్రైస్తవులకు ఆధ్యాత్మిక శక్తిని ఇస్తాయి (ccc. 1117-1119). దివ్యసంస్కారాల యొక్క ఫలితం అనేది ఇచ్చిన వారిపైన ఆధారపడివుండదు. దివ్యసంస్కారాలు యొక్క ఫలితం అనేది స్వీకరించేవారి యొక్క భక్తిపైన, పవిత్రతపైన ఆధారపడి వుంటుంది (1127-1131). ఈ కారణం చేత దివ్య సంస్కారాలు స్వీకరించడానికి ఆశక్తి గలవారిని తగిన తర్ఫీదు ఇవ్వవలిసిన బాధ్యత చర్చికి వుంది. దివ్యసంస్కారాలు ద్వారా మాత్రమే దేవుడు ప్రజలతో వుండి వారిని బలపరుస్తూ, స్వస్థతపరుస్తూ, మన్నిస్తూ వుంటాడు.

ఏవిధంగాయితే మనం ఈ ప్రపంచంలో, మనము అనేకమైన పొసగని కార్యాలు దివ్యసంస్కారాలు పాటించడంలో చూస్తాము. అందులో మొదటిగా, మన సొంత అసమంజసత్వము దివ్యసంస్కారాలు పాటింపచేయడంలో కనిపిస్తుంది. తల్లిదండ్రులు దివ్యసంస్కారాలు వాళ్ళ పిల్లలుకు ఇవ్వడంలో అశ్రద్ధ చూపడం,

మీడియా ప్రభావం, వివిధ మతాలు వారి మధ్య వివాహలు జరగడం వలన ఒకింత పిల్లలు వారి విశ్వాసం పట్ల కలవరం పెట్టటం జరుగుతుంది.

దేవునితో సంబంధం కలిగి వుండం అనేది, దివ్యసంస్కారాలు ఇవ్వటం అనేది చాలా ముఖ్యం. ఈ లేఖ పిల్లలను మరియు పెద్దలను దివ్యసంస్కారాలు స్వీకరణకు సిద్ధం చేయడంలో ఎదుర్కొంటున్న సవాలుల గురించి చర్చిస్తుంది.

## భాగం–I : దివ్యసంస్కారాల సత్యోపదేశం

1. దివ్యసంస్కారాలను అర్థం చేసుకోవడంలో స్పష్టంగా వుండాలి: పునీత పోప్ జాన్ పాల్ II అపొస్తులిక లేఖలో (క్యాట్ కేసి త్రాదెన్డే) మనకు ఒక నిర్వచనము ఇచ్చారు: సత్యోపదేశము అనేది పిల్లలకు, పెద్దలకు విశ్వాస మార్గంలో నడిపించే ఒక విద్య మరియు వింటున్నవారిని క్రైస్తవ జీవితంలో తర్ఫీదు ఇవ్వడం (CT. 18). "చర్చి ఎప్పుడూ కూడ సత్యోపదేశం భోదించడం తన పవిత్ర భాద్యతగా పరిగణిస్తుంది (CT.14). సత్యోపదేశ సాధారణ సూచిక గ్రంథం ప్రకారం (GDC), సత్యోపదేశం అనేది విశ్వాసాన్ని ముందుతరాలువారికి అందించడం, ఏవిధంగానయితే క్రైస్తవ సంఘం స్వీకరించిందో, అర్థం చేసుకున్నదో, అనేకమైన పద్ధతుల ద్వారా విశ్వాసాన్ని అందిస్తుంది (GDC. 105).

## 1.2 శ్రీసభ మరియు దివ్యసంస్కారాలు

దివ్యసంస్కారాలు మనలను సంస్కారమైన క్రీస్తుప్రభువు చెంతకు నడిపిస్తాయి. ఈ లోకానికి శ్రీసభ ఒక రకంగా దివ్యసంస్కారం ఎందుకంటే శ్రీసభలో సప్తసంస్కారాలున్నాయి. దివ్య సంస్కారం అనగా చిహ్నాము. దివ్యసంస్కారము బయటకు చిహ్నం కాని లోపల దేవుని కృపావరములతో నిండివున్నాయి. తల్లి శ్రీసభ మనకు సప్తదివ్యసంస్కారాలు మనకు వరముగా ఇచ్చినది. అవి ఏమనగా:

1. జానస్నానము
2. పాపసంకీర్తనం (సఖ్యతా సంస్కారం)

3. దివ్యసత్ప్రసాదము
4. భద్రమైన అభ్యంగము
5. అవస్థ అభ్యంగము
6. గురుపట్టము
7. జ్ఞానవివాహము

**1.3 సంస్కారాలను ఫలప్రథముగ స్వీకరించుటకు సంస్కారంగ తయారగుట** (Sacramental preparation for fruitful reception of sacraments)

సత్యోపదేశము దివ్యసంస్కారాను రెండు మార్గాలలో తెలియజేస్తుంది. మొదటి సిద్ధపాటును తయారుచేయు మార్గము, రెండువది ఏవిదంగా జరుపుకోవాలని తెలియజేస్తుంది. "Sacro sanctum concilium" ప్రకారంగా శ్రీసభ మనల్ని దివ్యసంస్కారాల విశ్వాసంలో బలపరచి, మనలందరిని ఆ ప్రభువుని స్తుతించేలాగ మరియు క్రీస్తుశరీర బలియాగంలో పాలుపంచుకొనుటకు సహాయపడుతుంది.

**1.4 దివ్యసంస్కారాల సంసిద్ధత**

**ఎ. పునాది సంసిద్ధత:** జానస్నానము క్రైస్తవ జీవితానికి పునాది. తల్లిదండ్రులు తమపిల్లలకు జన్మించిన కొద్ది రోజులలో జ్ఞానస్నానము ఇప్పించాలి. జానస్నానము జన్మపాపమును ఇతర పాపములను పోగొట్టి మనలను సర్వేశ్వరునికి, తిరుసభకు బిడ్డలనుగా చేస్తుంది.

**బి. మొదటి ప్రాయశ్చిత్తం:** శ్రీసభ చట్టం ప్రకారం పిల్లలకు సరియైన పద్ధతిలో పాపసంకీర్తనం గూర్చి నేర్పించాలి మరియు దివ్యసంస్కారాలను ఆలోచనశక్తి, జ్ఞానముకలవారైవున్న వయస్సులో ఇవ్వాలి. ఏది మంచి, ఏది చెడు అని వివరణ చెయ్యగలగాలి. ఏది స్వల్ప పాపం, ఏది చావైన పాపం అని గుర్తుఎరగాలి. సంస్యారాలు ద్వారా దేవుడు క్రీస్తు ద్వారా మన్నిస్తున్నారు అని తెలుసుకోవాలి.

**సి. ప్రథమ దివ్యసత్ప్రసాద స్వీకరణ:** ప్రతి కతోలికలు క్రీస్తుప్రభువుని దివ్యసత్ప్రసాద రూపంలో స్వీకరిస్తున్నారు అని విచక్షనా జ్ఞానం కలిగియుండాలి (సత్యోపదేశం 913,1). దివ్యసత్ప్రసాదం ద్వారా క్రీస్తుప్రభువుని కడరాత్రి భోజనం స్మరణం

చేసుకుంటున్నాం. దివ్యబలి పూజలో అప్పము, ద్రాక్షరసము క్రీస్తుప్రభుని శరీర రక్తములుగా మారుతున్నాయి.

**డి. భద్రమైన అభ్యంగనము స్వీకరణ:** వేద సత్యంలో మనలను ధృఢపరచడానికి పవిత్రాత్మ అయిన సర్వేశ్వరుని యొక్క జ్ఞానవరములను, అనుగ్రహములను ఇచ్చు దివ్యసంస్కారము.

### 1.5 విశ్వాస బోధకుల పాత్ర

సత్యోపదేశం సంస్కారంలో విశ్వాస బోధకుల పాత్ర చాలా ముఖ్యమైనది. ప్రతి ఒక్క మేత్రాణులు విశ్వాసాన్ని ప్రకటించడంలో, నిగూఢమైన కతోలిక వేదాంతాన్ని బయలుపరచడంలో ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నారు.

## 2. పిన్నలను, పెద్దలను దివ్యసంస్కారాలకు ఫలప్రదంగా తయారుచేయడంలో ఎదుర్కొంటున్న సవాళ్లు

చాలా మంది కతోలికలు బాల్యదశలోను, విచక్షణ వయస్సులోనే తల్లిదండ్రుల ఆధీనంలో జ్ఞానస్నానము, భద్రమైన అభ్యంగము, దివ్యసత్ప్రసాదము స్వీకరిస్తారు.

### 2.1 ఫలపద్రముగా దివ్యసంస్కారాలు తీసుకోవటంలో ఎదుర్కొంటున్న సవాళ్లు

#### 2.1.1 జ్ఞానస్నానము

తల్లిదండ్రులకు దివ్య సంస్కారాల పట్ల తగిన సూచనలు లేక మరియు వారికి సంస్కారాలు గూర్చి ఎక్కువగా తెలియక వారు తమ పిల్లలకు తగిన వయస్సులో దివ్యసంస్కారాలు ఇప్పించలేకపోతున్నారు.

#### 2.1.2 భద్రమైన అభ్యంగము

శ్రీసభ చట్టం (891 మరియు 97,2) ప్రకారంగా భద్రమైన అభ్యంగమును ఏడు సంవత్సరములకు పైబడిన వారికి ఇస్తారు. భద్రమైన అభ్యంగమును పొందబోవువారు విచక్షణ జ్ఞానం కలిగియుండాలని శ్రీసభ చట్టం తెలియజేస్తుంది. ఈ దివ్యసంస్కారానికి మూడు మినహాయింపు వుంటాయి. వానిలో రెండు ఏమనగా 1. చనిపోయే పరిస్థితిలో ఉన్నప్పుడు 2. ప్రమాదకర స్థితిలో ఉన్నప్పుడు, నియమించిన వయస్సుకంటే మేత్రాణుల అనుమతిద్వారా ఇయ్యవచ్చు.

### 2.1.3 దివ్యసత్ప్రసాదము

ప్రతి ఒక విచారణ దివ్యసత్ప్రసాద సంస్కారం ఇచ్చే విషయంలో ఎంతగానో ప్రోత్సహిస్తుంది. తల్లిదండ్రులు కూడ దివ్యసత్ప్రసాద సంస్కారాన్ని ఇప్పించడంలో ప్రోహించాలి. కాని తల్లిదండ్రులు నిర్లక్ష్యం వలన తగిన వయస్సులో దివ్యసత్ప్రసాదమును ఇప్పించలేకపోతున్నారు. కుటుంబం గురించి పోప్ పాల్ VI గారు ఈ విధంగా పలికారు " కుటుంబమే గృహస్థ సంఘం".

### 2.2 కుటుంబం నుండి ఎదుర్కొంటున్న సవాళ్లు

ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులకు దివ్యసంస్కారాలను ఇప్పించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. వారు ముఖ్యంగా ప్రపంచ విజ్ఞానం వైపు వారి పిల్లలను నడిపిస్తున్నారు. వారు చదువులకు ఎక్కువగా ప్రాముఖ్యత ఇచ్చి, దివ్యసంస్కారాల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారు.

### 2.3 ప్రస్తుతకాలంలో విశ్వాసాన్ని మెరుగుపరచడంలో ప్రత్యేక ఇబ్బందులు

కతోలిక సంఘం మనల్ని విశ్వాసం వైపుకు మలచుతుంది. దివ్య సంస్కారాలను ఏర్పాటుచేయడంలో ప్రతి విచారణ ముఖ్యంగా జ్ఞానస్నానం, భద్రమైన అభ్యంగము, దివ్యసత్ప్రసాదము అనెడి ప్రప్రథమ దివ్యసంస్కారలలో అభ్యర్థులను తయారుచేయడంలో ఎంతగానో కృషి చేస్తుంది.

1. ఈ రోజులులో బహుశా తల్లితండ్రులు యొక్క అనుభవాలు, వారి యొక్క పద్ధతి నియమాలు తమ యొక్క పిల్లల మీద మత పరమైన ప్రభావాలు అందరికి చూపడానికి చాల జాగ్రత్తగ ఎలాంటి ఒత్తిళ్లు చెయ్యడానికి సహించడంలేదు. అందరికి తెలిసిన విధంగా సత్యోపదేసం నేర్చుకున్న తరువాత కతోలిక విశ్వాసులు దేవద్రవ్యనుమానాలు ఒసగడం జరుగుతుంది. కతోలిక పిల్లలు ఖచ్చితంగా వేదసత్యాలు నేర్చుకున్న తరువాతనే దేవద్రవ్యానుమానాలు ఇవ్వడం జరుగుతుంది. మన క్రైస్తవ సంఘములో తల్లితద్రులు ఎలాంటి శ్రద్ధ కనపరచడం లేదు. పిల్లల ఆధ్యాత్మిక విశ్వాసంలో ఎదుగుదలకు ఎలాంటి కృషి సల్పడం లేదు. తల్లితండ్రులు, సంఘపెద్దలు ఆధ్యాత్మిక విషయాలలో నిర్లక్ష్యం చూపుతున్నారు పిల్లల పట్ల.

**ముఖ్య సూత్రాలు**

ఈ రోజులలో ప్రజలు ఎక్కువగా ఆధునీకరణ విషయాలకు టెక్నాలజీ వంటి మాస్ మీడియాకు బానిసలు అవుతున్నారు. ఇటువంటి తరుణంలో మత పరమైన విసయాలను బోధించినా ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది.

❖ ఈ ఆధునిక ప్రపంచంలో పిల్లలు సత్యోపదేశ తరగతులకు వెళ్లడం మానివేశారు. పిల్లలు తల్లితండ్రుల మాటలు కానీ, పెద్దల మాటలు కానీ లెక్క చేయడం లేదు.

❖ కొంతమంది తల్లితండ్రులు పిల్లలను సత్యోపదేశానికి పంపించడం, అదేవిధంగా చర్చికి రావడం మానివేశారు.

❖ తల్లితండ్రులు పిల్లలను ట్యూషన్‌కి, మాస్ మీడియాకి వెళ్లడానికి అనుమతిస్తున్నారు.

❖ పాతకాలంలో తల్లితండ్రులు కానీ, సంఘపెద్దలు కానీ పిల్లలను ప్రోత్సహించి సత్యోపదేశ తరగతులకు పంపించేవారు. తల్లితండ్రులు గురువులను బ్రతిమాలేవారు మా పిల్లలకు దేవద్రవ్యనుమానాలు ఇవ్వమని, కానీ ఈ రోజులలో విచారణ గురువులు, తల్లితండ్రులను బతిమాలే స్థితికి దిగజారిపోయింది.

❖ బోధనా విధానంలో కొన్ని సమస్యలు అదే విధంగా విశ్వాస బోధకులు ఎలాంటి శ్రద్ధ కనపరచడం లేదు. వివిధ వయస్సు గల పిల్లలకు తగిన విధంగా బోధన చేయడంలో లోపం ఉంది. మానసిక సమస్యలు తగ్గిన చిట్కాలు, అదేవిధముగా సామజిక విలువలు తగిన విధంగా మధ్యతరగతులకు, వెనక బడిన తరగతులకు సంబంధించిన విషయాలలో బోధన లోపించింది.

❖ విచారణలో దైవార్చన, సత్యోపదేశానికి ప్రాముఖ్యత ఇవ్వడం లేదు. చాలమంది కతోలికులు ఇతర తెగలకు వెళ్లిపోతున్నారు, మనయొక్క కాథోలిక సంఘములో ఎటువంటి మార్పు లేదు కావున.

❖ ఈ యొక్క ఆధునిక ప్రపంచంలో మాస్ మీడియా, ముందస్తు టెక్నాలజీ, హై గోల్స్, మధ్య తల్లితండ్రులకు విశ్వాస బోధకులకు కంపిటిషన్ ఎక్కువగా ఉన్నది. పిల్లలకు విశ్వాసం పెంపొందించడం చాల కష్టతరమైంది. ఇటువంటి తరుణంలో సత్యోపదేశం ఒక క్రమబద్ధీకరణతో, ఆధునికరణంగా బోధనా విధానాలు కొత్తవిగా ఉండాలి. మనం బోధించే విషయాలు పిల్లలకు నచ్చే విధంగా ఉండాలి.

## 2.4 యువతీ యువకులకు సత్యోపదేశం

❖ వాస్తవమైన సవాలుగా ఒక ఫలవంతమైన విధంగా దివ్యసంస్కరణలు బోధించాలి.యువతకు వాళ్ళు నిర్ణయించిన కళలు సాధ్యం చెయ్యడం వాళ్ళ కర్తవ్యం. ఈనాటి రోజులలో యువతీయువకులు అనేక సమస్యలు, సవాళ్లు ఎదుర్కొంటున్నారు. ఎక్కువ శాతం యువకులు టెక్నాలజీ, మీడియా వాటికీ ఎక్కువ శ్రద్ధ కనపరుస్తున్నారు.

### 2.4.1 ప్రస్తుత సమాజంలో యువత పరిస్థితి

❖ ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అంచలంచలుగా అభివృద్ధి కొనసాగుతుంది. నీతి, మరియు ఆధ్యాత్మిక విలువలు నిధానముగా సన్నగిల్లి పోతున్నాయి. అదే విధంగా నీతి హీన స్థితికి దిగజారిపోతోంది. యువతలో ఉన్న కళ, నైపుణ్యత, కోరికలు లేదా లక్ష్యాలు సాధించలేని పరిస్థితి. యువత రక్తం బాయిలర్ కోడిలా, జీవితం మీద విరక్తి, నిశ్చయ స్థితిలో ఉన్నారు.

❖ పరిశుద్ధ ఫ్రాన్సిస్ పోపు గారు ఈ మధ్య కాలంలో పోస్టు సినడు అపోస్తలిక పత్రికలో క్రీస్తు వివిత్, పత్రికను యువతి యువకులకు సంబంధించిన అంశాలను వారికి అంకితమిచ్చారు. పరిశుద్ధ పాపు గారు ఈ విధముగా అన్నారు, క్రీస్తుప్రభువు సజీవుడు (జీవించే ఉన్నాడు) యేసుప్రభువుకి యువత మేల్కొని వుంటాలి అని సంబోధించాడు (సి.వి. 1). అదే విధంగా పాపుగారు ఉద్ఘాటించిన మరొక పరమానందకరమైన అంశము "పర్యావరణ కాలుష్యము" (సి.వి. 7). మనం ప్రకృతి పట్ల సంరక్షణలతో మెలిగి

ఉండాలి. ప్రజలను చైతన్యవంతం, అవగాహన చేసుకుని ప్రకృతిని ఒక గృహంలాగా రక్షించాలి. పాపుగారు పత్రికలో చెప్పిన అంశం యువతీయువకులై ఆదర్శవ్యక్తిగా ఉండాలి. అదే విధంగా పరిశుద్ధులుగా జీవించాలి. యువతకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని అధిగమించాలి ఈనాటి సాంకేతిక ప్రపంచంలో.

## 2.4.2 ఈనాటి శ్రీసభ పరిచర్య

- ❖ ప్రజలమైన మనలో విశ్వాసం సన్నగిల్లుతుంది. మరీముఖ్యముగా కతోలికులు విశ్వాసాన్ని, విలువలను కోల్పోయి ఇతర క్రైస్తవ సంఘములలో ప్రవేశిస్తున్నారు.
- ❖ కుటుంబాలను సక్రమమైన పద్ధతిలో పెట్టలేకపోయాము.
- ❖ సత్యోపదేశమును యువతకు అందించలేకపోతున్నాము.
- ❖ తిరుసభలో ఐకమత్యం లేక పోగా చిన్న చిన్న గ్రూపులుగా తయారవ్వడం జరుగుతుంది.
- ❖ యువత సాంకేతిక పరిజ్ఞానం అనే చిక్కులో కూరుకొనిపోయారు. సామూహిక సామజిక నెట్‌వర్కు సంఘముల రూపకల్పన అభివృద్ధి పదంలో నడుస్తుంది.
- ❖ కుటుంబ కలయిక లేదా సంఘ ప్రార్ధన తగ్గిపోతుంది.

## 2.4.3

- ❖ కతోలికులకు దివ్య సంస్కారాల మీద భక్తి శ్రద్దలు సన్నగిల్లిపోతుంది.
- ❖ విశ్వాసులు, భక్తులు దేవుడు ఎంతో అందముగా తీర్చిదిద్దిన ఈ సుందరమైన సృష్టిని ధ్యానించడములో నిమగ్నులైపోయారు. దేవుణ్ణి మరచిపోయేలా వారి విశ్వాసాలు తయారయ్యాయి.
- ❖ ఇలాంటి అర్ధం లేని పరిణామాలు వల్ల పరాజయాలు దివ్యసంస్కారాల విలువలు మరచిపోయారు. దివ్యాసప్రసాదం అనే టటువంటి అనేక ముఖ్య సంస్కారాల మీద భక్తి సన్నగిల్లుతూ వచ్చింది.

- ❖ దివ్యసత్ప్రసాదంలో క్రీస్తుప్రభువు నిజంగా ఉన్నారా లేదా అనే అనుమానము చాలామందిలో కలిగింది అనడములో అతిశయోక్తి ఏమి లేదు.
- ❖ పాపం అనే స్పర్శ యువత కోల్పోయింది. కొంత మంది మాత్రమే యువతి యువకులుగా దివ్య సత్ప్రసాదం పాపసంకీర్తనం మరియు దివ్యాసప్రసాదం ఆచరిస్తున్నారు.
- ❖ విశ్వాసులు చర్చికి రావడం మానివేశారు.

## 2.5 యవ్వనస్థులకు సతోపదేశం బోధించడానికి తగిన పద్ధతులు

### 2.5.1 అధికారపూర్వ విశ్వాసం ప్రకటించడం

యువతకు సత్యోపదేశము బోధించడం చాల కష్టమైన పద్ధతి. ఇది ఈ కాలం నాటి సమస్య కాదు తరాలుగా వస్తువన్నదే. మన యొక్క కర్తవ్యం అధికారపూర్వకంగా విశ్వాసం ప్రకటించడం లేదా బోధించడం, ముఖ్యమైన సూత్రాలు ఎప్పటికి మారనివి. ముఖ్యమైన కారణాలు ఏమి అంటే మనం ఎందుకు యువతకు విశ్వాసం పెంపొందించలేకపోతున్నాం అంటే సరియిన క్రమబద్ధీకరణ లేకపోవడం.

### 2.5.2 నేర్చుకోవడంలో యవ్వనస్థులను ప్రోత్సహించాలి

యువతను చిన్న నాటి జ్ఞాపకాలు, వారి యొక్క అలవాట్లు వారి యొక్క మదిలో వత్తుకొని ఉంటాయి. వారి యొక్క ఆలోచనలు, సామాజిక పద్ధతులు, సంప్రదాయాలు అని వాళ్ళ మదిలో ఇమిడి ఉంటాయి. కావున అటువంటి వాళ్ళకి సరైన వాతావరణం సమకూర్చి, వాళ్లకు ఇష్టమైన వైవిధ్యమైన పద్ధతిలో వారికీ బోధన చేసి ఆకర్షితులయ్యేలా చైతన్యవంతం చేసుకోవాలి. పోపు ఫ్రాన్సిస్ చెప్పినదేమిటి అంటే "యువత యొక్క జీవితాలను దూరం నుండి పరిశీలించవద్దు." Make a rucks (confusion) భయము ఆందోళన వల్ల మూర్చ లేదా పక్షవాతం వచ్చును. అందువల్ల ఆందోళన, భయం యువకులకు పనికి రాదు.

### 2.5.3 దివ్యసత్ప్రసాదం

దివ్యసత్ప్రసాదాన్ని స్వీకరించడానికి ఆహ్వానం చేయబడిన వారిని, దివ్యసత్ప్రసాదాన్ని అర్ధంచేసుకోవడంలో ఎల్లప్పుడూ వారిని సత్యోపదేశం తరగతులు ద్వారా ప్రోత్సహించాలి మరియు దివ్య సత్ప్రసాదంలో వున్న దేవుని ప్రేమ రహస్యాన్ని బోధించాలి. ఒక సంఘంగా దివ్యబలిపూజచేయడానికి మనమందరము కలిసి వస్తాము. కాబట్టి ఆహ్లాదకరమైన వాతావరణం సంఘంలో ఏర్పచడానికి ప్రజలను ప్రకటనలు, సమాదానాలు, కీర్తనలు, స్తుగీతాలు, పాటలు వంటి విసయాలలో ప్రోత్సహించాలి మరియు క్రియలు, చిహ్నాలు, శారీరిక దృక్పథము వంటి విసయాలలో కూడ ప్రోత్సహించాలి. సరైన సమయాలలో మౌనద్యానాన్ని పాటించాలి.

### 2.5.4 కుటుంబ పాత్ర

కుటుంబం అనేది సంఘం యొక్క మాద్యమం. కుటుంబమే పిల్లలకు విలువలును మరియు దృక్పథములను నేర్పిస్తుంది. పిల్లలు విద్యాభ్యాసంలో తల్లిదండ్రులదే మొట్టమొదటి బాధ్యత. ఈ భాద్యతను వేరే వాళ్ళు ఎవ్వరు కూడా నిర్వర్తించేలేరు. కుటుంబంలోనే పిల్లలు ఇతరులతో పంచుకోవడం, కలిసి తినడం, ఇచ్చిపుచ్చుకోవడం, కృతజ్ఞతగా వుండటం వంటి సుగుణాలను దైవార్చన. ఇటువంటి సుగుణాలు దైవార్చనలో ఉపయోగపడతాయి. క్రీస్తుప్రభుని శరీర రక్తములను భక్తిపూర్వకంగా స్వీకరించాలని , పిల్లలకు భోదించడంలో ఈ సుగుణాలే ఉపయోగపడతాయి.

### 2.5.5 కుటుంబంలో ప్రార్థన యొక్క ఆవశ్యకత

కుటుంబమే ఒక చిన్న ప్రార్దనాలయం. ఆ కుటుంబంలోనే నిజమైన ప్రార్థన విధానం నేర్పించబడుతుంది. నిజంగా చెప్పాలంటే, వ్యక్తిగత ప్రార్దన ద్వారా మాత్రమే క్రీస్తు గురించి విజ్ఞానం అభివృద్ధి చేయబడుతుంది మరియు కుటుంబ ప్రార్థన అనేది పిల్లలకు విశ్వాసాన్ని బోధించి ప్రభావితం చేసే మార్గంగా పరిగిణించబడింది.

### 2.5.6 హృదయపరివర్తనం మరియు విశ్వాస సమాధానం అనే విషయాలు ఆలోచింపదగినవి

యవ్వనస్థులకు సత్యోపదేశం బోధించే విషయంలో ఉపదేశులు, విషయాన్ని ప్రసారము చేస్తే సరిపోతుంది అని భావిస్తున్నారు. కాని దేవుని రాజ్యం అనేది సత్యాలను అర్థంచేసుకోవడమే కాకుండ, క్రీస్తుతో సత్సంబంధము కలిగివుండం. ఎవరయితే ఈ సత్యాన్ని బోధిస్తారో ఇతరులనుండి సమాదానం వచ్చేట్టు చూడాలి. ఈ విధానం యవ్వనస్థులను పాపసంకీర్తనం చేయడానికి దోహదపడుతుంది. మనస్సాక్షి పరిశీలించేటప్పుడు బాహ్యాజీవితం గురించి ఆలోచించకుండ, అంతరగత పాపములు గురించి ఆలోచించునట్టు చేయాలి. పోపు బెనెడిక్టు దివ్యసత్ప్రసాదము గురించి వ్రాసిన లేఖలో దివ్యసత్ప్రసాదము అనేది క్రైస్తువ జీనితానికి అత్యున్నతమైన మరియు విలువైనది అని తెనియజేసారు. " సాక్రమెన్ంతుమ్ కారితాతిస్" ప్రకారం గురువులందరు పాపసంకీర్తనం అనే దివ్యసంస్కారాన్ని ప్రజలకు అదించే క్రమమంలో నిబద్ధతతో, సామర్థ్యంతో పనిచేయాలి.

### 2.5.7 సవాళ్లు ఎదుర్కోవడంలో కొన్ని సలహాలు ఇవ్వబడ్డాయి

❖ తీరిక లేని జీవితం గడుపుతున్న ఈ కాలంలో మరియు కలవరము పెట్టె ప్రపంచ పరిస్థితులున్న , క్రమం కలిగిన కుటుంబం ప్రార్థనను విశ్వాసులు కలిగివున్నారు. దేవుని వాక్యమే కుటుంబంలో ప్రధానమైనదిగా వుండాలి మరియు దివ్యసంస్కారాల పట్ల విశ్వాసం కలిగి వుండాలి.

❖ మౌలిక క్రైస్తవ సంఘాలు: మన దేశంలోవున్న మేత్రాణులులందరు మౌలిక సంఘాలును ఆధ్యాత్మిక పరిచర్య చేయడానికి ఆమోదించారు. క్రీస్తుశరీర రక్తములు సంస్కారముతోపాటు, మౌలిక సంఘాలు కూడా దేవుని వాక్యాన్ని బోధించడంలో ముఖ్యమైనవి. క్రైస్తవ జీవితాన్ని వ్యాప్తి చేయడంలో చాలా ఉపయెగపడతాయి.

❖ పెద్దలకు విశ్వాసాన్ని నేర్పించడం: నిత్యశిక్షణ ద్వారా, బైబిల్ గ్రంథ పఠనాలుపై క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా, ప్రార్థన కూటాల ద్వారా,

చర్చి గ్రంధాలు చెప్పడం ద్వారా, సంఘసేవ ద్వారా మరియు విచారణ పనులలో భాగస్వామ్యం చేయడం ద్వారా విశ్వాసాన్ని నేర్పించవచ్చు.

❖ ఎక్కడైతే వివాహ విషయంలో నియమాలు పాటించడంలేదో అక్కడ వివాహంనకు సంబంధించిన కోర్సు చెప్పడం ద్వారా మరియు ఉత్సాహంకలిగివారుకి శిక్షణ ఇవ్వడం ద్వారా వారు ఇతరు విశ్వాసులకు నేర్పించగలుతారు.

❖ ఆదివారపు ప్రసంగాలలో విచారణ గురువులు దివ్యసంస్కారాలు గురించి వివరించవలిసిన బాధ్యత ఉన్నది.

❖ క్రీస్తుప్రభువుకు లోతైన భావనా శక్తి వున్నది కావున ఆయన చేసిన పరిచర్య ఫలవంతం అయ్యింది. ఆయన చూపు ఎప్పుడూ కూడా దేవుని రాజ్యం స్థాపించడంపైన వుండేది. జీవాన్ని ఇచ్చే ప్రసంగాలు చేయవలిసిన అవసరం వున్నది మన క్రియలు ద్వారా.

❖ సండే స్కూల్స్ ద్వారా మరియు సత్యోపదేశం ద్వారా విశ్వాసాన్ని బోధించాలి. అలాగే మన యవ్వనస్థులకు మానసిక విశ్వాస జీవితాన్ని మరియు మానసిక లైంగిక విద్యను బోధించాలి.

❖ దివ్యసంస్కారాలు గురించి బైబిల్ చెప్పే విషయాలను నిదానంగా, ఓపికతో చెప్పాలి.

❖ కతోలిక స్కూల్స్ కతోలిక విశ్వాసాన్ని యవ్వనస్తులకు అందించడంలో ముఖ్యమైనవి. మన స్కూల్స్‌లో సత్యోపదేశాన్ని బోధించాలి. విలువులతో కూడిన విద్యను అందించాలి. పిల్లలు పెద్దలునుండి ప్రతి విషయాన్ని నేర్చుకొంటారు. కాబట్టి సవాళ్లు ఎదుర్కొనే పద్ధతులను పిల్లలకు నేర్పించాలి.

❖ ఆధునిక పరిజ్ఞానం ద్వారా బోధించే క్రొత్త పద్దితులును ఉపయోగించవచ్చు (టివి ప్రోగ్రామ్స్, సంగీతం, ఫోన్స్, కంప్యూటర్స్, వెబ్స్, క్యాలండర్స్, లామినేసన్ బోమ్మలు, పోస్టర్స్, బైబిల్స్ మ్యాప్స్, స్లోగన్స్, మొట్స్ మరియు పునీతుల ఉపదేశాలు). వీటితో పాటు ప్రస్తుత సమాజంలో వున్న డ్రామాలు, స్కిట్స్, కదానికలు, డ్యాన్స్ వాడాలి.

- ❖ సత్యోపదేశం బోధించడంలో సమగ్రమైన ఆలోచన కలిగి వుండాలి: చాలా మంది చెప్పినట్లు, మన బోధించే సత్యోపదేశం ప్రజలను క్రైస్తవ విశ్వాస జీవితంలోనికి నడిపించాలి.

- ❖ క్రీస్తుతో సత్సంబంధం కలిగివుండేట్లు ప్రజలును తయారుచేయాలి. యువత జీవితార్థాన్ని వెతుకుతున్నారు. ఎమ్మావుస్ శిష్యులతో యేసు ప్రభువు ఉండేటట్లు, చర్చి యవ్వనస్థులతో వుండాలి...(జాన్ పాల్ II, యువకుల సదస్సు రోజు, 1995). క్రీస్తును తెలుసుకోవడం, ప్రేమిండం ఆయన చర్చిని అనేవి ప్రతిరోజు జరుగుతూవుండాలి. దివ్యసంస్కారాలలో వున్న యేసును వాళ్ళు అనుభూతిని చెందేట్టు చేయాలి.

- ❖ యవ్వనస్తులు వాళ్ళ వాట్స్ను ను పరిశీలించినట్లు దేవునితో ఎల్లప్పుడూ సంబంధాన్ని కలిగి వుండాలి పోప్ ఫ్రానిన్స్ గారు యవ్వనస్థులను అడుగుతున్నారు. “దేవుడు స్నేహితులని పిలుస్తున్నాడు” (cv. 153) మరియు తన స్నేహితులుగా వుండమని పిలుస్తున్నాడు. యవ్వనస్తులను బోధకులుగా వుండమని ప్రోత్సహిస్తున్నాడు. సువార్త అనేది అందరికి అందించబడాలి. సత్యోపదేశంలో ఎక్కువగా ప్రార్థనలో గడపడానికి, దివ్యమందసము ముందు ప్రార్థించాలి, మౌన ధ్యానాన్ని పాటించాలి. ఇవి అన్నీ సత్యోపదేశం నేర్చుకోనేవాళ్ళను క్రీస్తుతో సంబంధాన్ని పెంచుతాయి.

- ❖ అక్టోబర్ నెలను అసాధారణ సువార్త ప్రచారణ పోప్‌గారు ప్రకటించారు “baptized and sent” నినాదంతో. పిల్లలును పూజలో గురువులకు సహాయం చేయడంలో వారిని ప్రోత్సహిద్దాం. అలాగే ఈ సంవత్సరం కుటుంబాలకు అంకితం చేయబడింది కాబట్టి వివాహ దంపతులును జ్ఞానవివాహ సాంగ్యంలో నూత్నీకరించుదాం.

- ❖ దేవుని ప్రజలుగా వుండటం: పిల్లలు మరియు పెద్దలు మనల్ని దేవుని కొరకు పని చేసే వాళ్ళుగా వుండాలని ఆశపడుతున్నారు. ప్రజలు కన్నా మనకు దేవుని అనుభూతిని కలిగి వున్నామా ? అని ప్రశ్నించుకోవాలి.

**ముగింపు**

సత్యోపదేశం అనేది ముందు తరాలవారికి విశ్వాసాన్ని అందించడం. క్రైస్తవ విశ్వాసులుగా మనము ఒకరికొకరు సహాయం చేసుకోవాలి. విశ్వాస జీవితంలో ప్రజలను నడిపించడం మన భాద్యత. పునీత పౌలు గారు చెప్పినట్లుగా " జ్ఞానముతో ఒకరికొకరు బోధించుకొనుడి". దివ్యసంస్కారాలు సాంగ్యాలలో చర్చి , దేవుని వాక్యాన్ని, విశ్వాస ప్రమాణాన్ని, బలాన్ని చేకూర్చే దేవుని మాటలును, స్వస్థతనిచ్చే వాక్యాలను, పాపాలను మన్నించే వాక్యాలను భోదిస్తున్నది. దివ్యసంస్కారాలను పొందడానికి సిద్ధపడడం అనేది దేవుని దీవెనలకు చిహ్నం.

దివ్యసంస్కారాలు దేవుడు మనకు ఇచ్చినప్పటికి కూడా ఎవరైతే తీసుకుంటారో వాళ్ళ యొక్క యోగ్యత పైన ఆధారపడి వుంటాయి. సరైన యోగ్యతతో దివ్యసంస్కారాన్ని స్వీకరిస్తే దేవుని దీవెనెలు వుంటాయి. విశ్వాసము అనేది చాలా ముఖ్యం.

సువార్తను ప్రకటించడంలో ఎదుర్కోవడంలో సవాళ్లపై పోప్ ఫ్రాన్సిస్ గారు దృష్టిపెట్టారు. మన విశ్వాసాన్ని కొల్పోకుండ, సవాళ్లు ఎదుర్కోవడం గురించి వివరించారు. మనం మాట్లాడే ప్రతి మాట, చేసే పని నిదర్శనంగా వుండాలి.

మరియమాతా, దేవుని ధైర్యవంతురాల సేవకురాలుగా, ఆమె విశ్వాస జీవితం ప్రతి బిడ్డను మరియు పెద్దవారిని విశ్వాస జీవితంలో ప్రభావితం చేస్తుంది. అదే సమయంలో, ఆమె విశ్వాస జీవితానికి భోదకురాలుగా మరియు ఆదర్శంగా నిలుస్తుంది. మరియమాత వలె మనము కూడా నిలవాలి ప్రజలకు సేవచేయడంలో.

❊ ❊ ❊ ❊

# కతోలిక శ్రీసభ సప్తసంస్కారములను ఫలభరితంగా కొనియాడుటకు శ్రీసభ చట్టములు దైవార్చన నియమావళి యొక్క ప్రాధాన్యత

**- ఫాదర్ డా॥ బడుగు సంసోను**

**పరిచయము**



మానవులందరూ రక్షింపబడాలి, సత్యమును గ్రహించాలి అనునది దైవచిత్తం (1 తిమోతి 2:4). ఈ దైవసంకల్పం ప్రభు యేసుక్రీస్తునందు నెరవేరింది (హెబ్రీ 1:1). తన వాక్కు ద్వారా సిలువ మరణ పునరుత్థానముల ద్వారా లోక రక్షణ దివ్య కర్తవ్యాన్ని యేసురాజుగా, ప్రవక్తగా, యాజకుడిగా - త్రివిధ ధర్మాల ద్వారా సంపూర్తి చేశారు (*Lumen Gentium* 9-17). యాజకుడిగా యేసు నెరవేర్చిన రక్షన పవిత్రీకరణను తన శరీరమైన శ్రీసభకు అప్పగించాడు. ఈ దివ్యకర్తవ్యమును శ్రీసభ సప్తసంస్కారముల ఆచరణ ద్వారా కొనసాగిస్తుంది (*Sacrosactum Concilium*). ఈ దివ్య సంస్కారములను ఫలభరితంగా కొనియాడుటకు, తద్వారా అవి సూచించే విశిష్ట కృపావరాలను పొందుటకు శ్రీసభలో కొన్ని చూడగలం. వీటిని పరిశీలించడమే మన ముందున్న ప్రధాన కర్తవ్యం. ముందుగా దివ్య సంస్కారములను గురించి ప్రస్తావించుకుందాం.

**1. దివ్య సంస్కారములు**

మన ప్రపంచం గురుతులతో, సంజ్ఞలతో అల్లుకునియుంది. మనుషులు పరస్పరము తమ సుఖదు:ఖాలను భాషతో, దేహకవళికలతో, వస్తువుల గురుతులతో

వ్యక్తీకరిస్తూ ఉంటారు. బైబిలునందు ప్రదేశాలకు వస్తువులను, వ్యక్తులను సంకేతాలుగా వినియోగించినట్లు మనం చూడగలము. ఐగుప్తు దాస్యం పాపపు బానిసత్వానికి చిహ్నం. మన్నా దివ్యసత్ప్రసాదమునకు గురుతు, యెరికో పట్టణపు నీటిని ఉప్పుతో కలుపుట ద్వారా పవిత్ర జలంగా ఎలీషా మార్చటం, యోనా ఉదంతం యేసు మరణ పునరుత్థానములను సూచించుచున్నది. పావురము పవిత్రాత్మకు గురుతు. దివ్య సంస్కారములనుకొనియాడుటకు కూడా శ్రీసభ అపోస్తలిక సంప్రదాయం నుండి ఆచరణలో వున్న ఉప్పు, నిప్పు, నీరు, నూనె మున్నగు వాటిని వినియోగిస్తుంది.

సంస్కారము అనగా ఒక నియమము, ఒక పద్ధతి, ఒక మత కర్మకాండ అని చెప్పుకోవచ్చు. దివ్య సంస్కారములు దేవుని కృపావరములు పొందుటకు శ్రీసభ ఆచరించు ఆత్మీయ సాధనములు. అగోచరమగు దేవుని విశిష్ట కృపావరాలకు దివ్య సంస్కారములు గోచరమగు సంకేతాలు.

**Canon 840:** The Sacraments of the New Testament were instituted by Christ the Lord and entrusted to the Church. As actions of Christ and of the Church, they are the Signs and means by which faith is expressed and strengthened, worship is offered to God and Our Sanctification is brought about.

దివ్యసంస్కారములు విశ్వాసులను పవిత్రపరచుటకు, క్రీస్తు శరీరమైన శ్రీసభ నిర్మాణమునకు తోడ్పడుటకు దేవున్ని ఆరాధించుటకు దోహదపడే ఆధ్యాత్మిక సాధనలు (SC 59-61). జ్ఞానస్నానం, ధృవీకరణ మరియు దివ్యసత్ప్రసాదం ప్రవేశ సంస్కారములుగాను, పాపసంకీర్తనము, వ్యాధిగ్రస్తుల అభ్యంగనము, స్వస్థతా సంస్కారములుగాను యాజకాభిషేకం, పవిత్ర వివాహం, సేవా సంస్కారములు గాను, శ్రీసభ పరిచర్యందున్నవి.

### 2. దివ్య సంస్కారములు – ఫలసిద్ధి గావించు క్రీస్తు శక్తి

బాహ్య సంకేతాలతో కొనియాడే దివ్యసంస్కారములు అగోచరమగు కృపావరాలకు సాధనాలు ఇది కేవలం క్రీస్తు శక్తి వలనే సుసాధ్యం. దీన్ని Ex

Opera Operato Christi అని అంటారు. This is a Latin phrase meaning "from the work worked", it means the sacraments derive their power (efficacy) from Christ's work, rather than the role of humans. The phrase is often misunderstood, as if the sacraments work (efficacious) automatically, independent of the faith of the recipient.

The above principle holds that the efficacy of the sacrament is a result, not because of the personal holiness of the priest or minister, but rather of Christ himself who is the author of each sacrament. The minister acts in *persona Christi*, even if the minister is in the state of mortal sin. Though such a sacrament would be valid and efficacious, it is nonetheless sinful for the minister to celebrate a sacrament, while he himself is in a state of mortal sin. Further it is to be understood that a proper disposition is necessary. Yet the personal holiness of the priest or minister does not cause the grace of sacrament. Grace is freely bestowed out of God's own love (cfr. 2 Chronicle 30:15-20).

దివ్య సంస్కారాలు ఒక్కసారి ఆచరిస్తే చాలు అవి దేవుని కృపను ఫలింపజేస్తాయి. క్రీస్తుని రక్షణకార్యం వలన అవి సంపూర్ణమవుతాయి. దివ్య సంస్కారములను నిర్వహించే గురువు వ్యక్తిగత సత్ప్రవర్తన వలన గాని, స్వీకరించువారి సత్ప్రవర్తన వలన గాని, దివ్య సంస్కారాల వర ఫలితం ఆధారపడదు. క్రీస్తుని ఆత్మ శక్తి దివ్య సంస్కారాలున ఫలభరితం చేస్తుంది. (కతోలిక శ్రీసభ సత్యోపదేశం, 1127–1128).

### 3. దివ్యసంస్కారాల స్వీకరణ – నిరాకరణ

దివ్య సంస్కారాలను పొందుటకు విశ్వాసం ఎంతో ముఖ్యం. "నీ విశ్వాసం నిన్ను స్వస్థపరచెను" (మార్కు 5:34) అని చెప్పిన యేసు మాటలు విశ్వాస అవసరతను వ్యక్తపరుస్తున్నవి. భక్తుని వ్యక్తిగత విశ్వాసానికంటే ముందు శ్రీసభ విశ్వాసముంటుంది. శ్రీసభ దివ్య సంస్కారాలను కొనియాడునపుడు తాను అపోస్తల నుండి అందుకొన్న విశ్వాసాన్ని ప్రకటిస్తుంది. ఉదాహరణకు బాప్తిస్మము

స్వీకరించుటకు ముందు విశ్వాసప్రమాణముంది. పిదప గురువు ఇదే మన విశ్వాసం అని ప్రకటిస్తారు. ఈ విశ్వాసంతో ఇపుడు జ్ఞానస్నానం పొందబోతున్నారని ఆహ్వానిస్తారు. విశ్వాసం కలిగి యోగ్యులైన వారందరూ దివ్యసంస్కారాల స్వీకరణకు అర్హులే.

**Canon 213:** Christ's faithful have the right to be assisted by their pastors from the spiritual riches of the Church, especially by the word of God and the Sacraments.

**Canon 843(1):** Sacred ministers may not deny the Sacraments to those who opportunely ask for them, are properly disposed and are not prohibited by law from receiving them.

శ్రీసభ ఆధీనంలో ఉన్న ఆధ్యాత్మిక వనరులన్నింటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే హక్కు సామాన్య క్రైస్తవులకు ఉంది. ముఖ్యంగా గురువుల హస్తాలమీదుగా దివ్యసంస్కారాలను స్వీకరించే ఆధ్యాత్మిక హక్కు క్రైస్తవులకు ఉంది. ముఖ్యముగా గురువుల హస్తాలమీద దివ్య సంస్కారాలను స్వీకరించి ఆధ్యాత్మిక వికాసాన్ని పొందే హక్కు సామాన్య క్రైస్తవులకు ఉంది (లూమెన్ జెన్షియం 37). కాని విశ్వాసములేని వారు, కతోలిక శ్రీసభలో సఖ్యతలేనివారు దివ్య సంస్కారాల స్వీకరణకు అనర్హులు.

**Canon 915:** Those upon whom the penalty of excommunication or interdict has been imposed or declared, and others who obstinately persist in manifest grave sin, are not to be admitted to Holy Communion.

అయోగ్యముగా ప్రభువు రొట్టెను ఎవడైనా తినినను లేక ఆయన పాత్ర నుండి త్రాగినను అతడు ప్రభువు శరీరమునకు, రక్తమునకు వ్యతిరేకముగా పాపము చేయుచున్నాడు. కనుక ప్రతి వ్యక్తియు ఆత్మ పరిశీలనము గావించుకొని రొట్టెను తిని, పాత్ర నుండి త్రాగవలెను (1 కొరింతీ 11:27-28) అని చెప్పిన పు.పౌలుని హెచ్చరికలను శ్రీసభ ఉద్ఘాటించుచున్నది.

**Canon 916:** Any one who is conscious of grave sin may not celebrate mass or receive the body of the Lord without previously having been to sacramental confession, unless there is a grave reason and there is no opportunity to confess; in this case the person is to go to confession as soon as possible.

వైద్యమునకు అందని మానసిక రోగులు, మానసిక రుగ్మతలు కలిగినవారు కతోలిక విశ్వాసము నుండి వైదొలగినవారు, కతోలిక శ్రీసభను వ్యతిరేకించినవారు, యాజకాభిషేకానికి అర్హులు కారని 1041వ శ్రీసభ చట్టం చెబుతోంది. ఆత్మల కాపరులు, విచారణ బాధ్యతకలవారు, వారి సహాయకులు తమ పరిధిలోని విశ్వాసులు దివ్య సంస్కారాలను యోగ్యమైన విధముగా స్వీకరించుటకు వారిని సత్యోపదేశం ద్వారా సిద్ధపరచాలని 843(2)వ శ్రీసభ చట్టం వివరిస్తుంది. "అప్పటి వరకు జ్ఞానస్నానం పొందని వ్యక్తి మాత్రమే జ్ఞానస్నానం స్వీకరించుటకు అర్హుడని 864వ శ్రీసభ చట్టం తెలియజేస్తుంది. 842(1) శ్రీసభ చట్టం ప్రకారం జ్ఞానస్నానం పొందినవారు మాత్రమే మిగతా దివ్య సంస్కారములను స్వీకరించుటకు అర్హత కలిగియుందురు. కతోలిక కాపరులు దివ్య సంస్కారములను కతోలిక విశ్వాసులకు మాత్రమే ఇచ్చుటకు, అదే విధంగా కతోలిక విశ్వాసులు కతోలిక కాపరుల నుండి మాత్రమే వాటిని పొందాలని 844(1) శ్రీసభ చట్టం చెబుతోంది.

### 4. కొన్ని మినహాయింపులు

కాని కొన్ని అసాధారణ పరిస్థితులందు కతోలిక విశ్వాసుల ఆత్మీయత ఎరిగి తల్లియైన శ్రీసభ కొన్ని మినహాయింపులకు అవకాశం కల్పిస్తుంది.

**Canon 844(2):** Whenever necessity requires or a geniuine spiritual advantage commends it and provided the danger or error or indifferentism is avoided, Christ's faithful for whom it is physically or morally impossible to approach a Catholic minister, may lawfully receive the sacraments of Penance, the Eucharist and Anointing of the sick from non-Catholic ministers in whose churches these sacraments are valid. (Please see CC.844(3,4).

ద్వితీయ వాటికన్ మహాసభ అధికార పత్రారలైన *Orientalium Ecclesiarum* మరియు *Rediulegratio* కతోలిక శ్రీసభ కతోలిక కతోలికేతర క్రైస్తవ వివిధ శాఖల మధ్య సఖ్యతకు సమైక్యతకు పిలుపునిచ్చాయి. పైన పేర్కొన్న శ్రీసభ చట్టం దాని ప్రభావం. ఈ చట్టం ద్వారా కతోలిక విశ్వాసులు కొనిన అసాధారణ పరిస్థితులందు కతోలికేతర సంఘ కాపరుల ద్వారా పాప సంకీర్తనముగాని, దివ్యసత్ప్రసాదముగాని, వ్యాధిగ్రస్తుల అభ్యంగనము గాని పొందే వెసులుబాటు, మన స్థానిక పీఠాధిపతుల సమైఖ్య సూచనల మేరకు పాటించవలసి ఉంటుంది.

దివ్యసంస్కారములు దైవార్చనకు, ఆత్మల రక్షణకు, విశ్వాస వికాసమునకు నిర్దేశింపబడినవి. కనుక మరణ అపాయస్థితి పరిస్థితులందు పాప సంకీర్తనము విని పాపక్షమాపణను ప్రసాదించుటకు ఏ గురువుకైన శ్రీసభ చట్టము అధికారము ఇచ్చుచున్నది. శ్రీసభ మరణ అపాయస్థితి యున్న విశ్వాసుల ఆత్మీయ మేలు ఆకాంక్షించి పాప ఓర్పును దయచేసే అధికార సామర్థ్యమును, అధికార విధుల నుండి తొలగింపబడిన (suspended) గురువుకు కూడా ఇచ్చియున్నది.

**Canon 1335:** If censure prohibits the celebration of the sacraments or sacramentals or the performance of the act of governance, the prohibition is suspended whenever this is necessary to provide for faithful who are in danger of death.

**Canon 976:** Any Priest even though he lacks the faculty to hear confessions, can validly absolve any penitents who are in danger of death, from any censures and sins, even if an approved priest is present.

ప్రాణాంతక జబ్బులు (terminal illnesses), యుద్ధములు, తీవ్ర రక్తస్రావములు కలిగిన ప్రమాదములు, ఉగ్రవాదుల హస్తములలో బంధింపబడి మరణమునకు వేచి ఉన్నవారు, మున్నగు పరిస్థితులను (danger of death cases) పరిగణించవచ్చును.

శ్రీసభ చట్టముల మహోన్నత ఆశయము *saalus animarum* (salvation of souls) అని శ్రీసభ నియమావళిలోని చివరి చట్టం (Canon 1752) చెబుతుంది. ఈ దృక్పథముతోనే దివ్య సంస్కారాల స్వీకరణ యందు వాటిని విశ్వాసులకు అందుబాటులో ఉంచుటయందు (Canon 19) *jurisprudence* న్యాయ విజ్ఞతను ప్రదర్శించుచున్నది.

**5. దివ్య సంస్కారముల నిర్వహణం (Celebration of Sacraments)**

దివ్యసంస్కారములను ఆషామాషిగా ఆచరించకూడదు. అవి వ్యక్తిగత పనులు కావు. దివ్యసంస్కారములను ఎవరు నిర్వహిస్తారు? ఏ విధంగా నిర్వహిస్తారు? ఎప్పుడు నిర్వహిస్తారు? ఎక్కడ నిర్వహిస్తారు? మున్నగు అంశములను శ్రీసభ దైవ్చాన నియమావళి (Liturgical discipline) నిర్దేశిస్తుంది. దైవార్చన నియమావళిలో శ్రీసభ రూపొందించిన క్రమమును పాటించినపుడు సంస్కారములు ఫలభరితం (efficacy) కాగలవు.

**Canon 846(1):** The Liturgical books, approved by the competent authority, are to be faithfully followed in the celebration of sacraments. Accordingly, no one may on a personal initiative add to or omit or alter anything in those books.

దైవార్చన నిర్వహణలో గురువులుగాని, నిర్వహణాధికారంగల సామాన్య క్రైస్తవులు గాని తమకు నిర్దేశించిన భాగాలను నిర్వహించాలి. ఎవరు ఎలాంటి బాధ్యతలు నిర్వహించాలో, ఆయా సాంగాయల స్వభావాన్ని బట్టి దైవార్చన నియమాలను బట్టి ఉంటుంది (S.C.28). దైవార్చన నియమావళి మౌనానికి, మన వ్యక్తిగత విజ్ఞాపన ప్రార్థనలకు కూడా సముచిత స్థానం కల్పిస్తుంది. నేడు మనకు అందుబాటులో నున్న దివ్యపూజాగ్రంథమునందు దైవార్చన నియమావళి యిమిడి యున్నది. అందులో పేర్కొనిన సార్వత్రిక సూచనలను (General instructions) అందరూ పాటించాలి. ముఖ్యంగా దివ్యపూజను కొనియాడుటకు దివ్యసంస్కారములను ఆచరించుటకు రూపొందించిన నియమములను తప్పక పాటించాలి.

***Mutatis Mutandis*:** దైవార్చనలో ముఖ్యంగా దివ్యసంస్కారముల నిర్వహణలో మార్పులేని భాగం ఉంటుంది. దేవుడే దాన్ని ఏర్పరిచాడు. దానికి శ్రీసభ సంరక్షకురాలు. మార్పు చేయగల కొన్ని భాగాలున్నాయి. అలామార్పు చేయడానికి శ్రీసభకు అధికారముంది. సందర్భాన్ని బట్టి ఇటీవలే సువార్తనందుకున్న ప్రజలకు సంస్కృతికి అనుగుణంగా మార్పు చేసే బాధ్యత కూడా శ్రీసభకుంది. (కతోలిక శ్రీసభ సత్యోపదేశం 1205) మూఢనమ్మకాలను కతోలిక విశ్వాసానికి విరుద్ధమైన సిద్ధాంతంలోను కాకుండ విభిన్నజాతుల సంస్కృతులలో విశ్వాస వికాసానికి ఉపయోగపడే మేలిసుగుణాలను, ఆచారాలున, దివ్యసంస్కారాల నిర్వహణయందు శ్రీసభ పెద్దల ఆమోదంతో వినియోగించుకోవచ్చును (ఎస్.సి. 37).

దివ్యసంస్కారాలను ఆచరించునప్పుడు స్థానిక ప్రజల భాషలోనే ఆయా సాంగ్యాలను నిర్వహించడం సముచితంగా ఉంటుంది. దీని వలన దివ్యసంస్కారాల విభిన్న అంతరార్థాలు, ప్రధానభావాలు, విశ్వాసులకు సులభంగా బోధపడతాయి. తద్వారా వారు దివ్యసంస్కారాల ఆచరనయందు ఫలభరితంగా పాలుపంచుకోగలరు (ఎస్.సి. 63).

దివ్యసంస్కారాల నిర్వహణలో సరళత్వం, పవిత్రతకు, తగిన నిర్మల గాంభీర్యం ఉట్టిపడుతూ ఉండాలి. స్పష్టంగా ఉండాలి, నిరర్థకమైన పునశ్చరణాలు చెప్పినదే పదేపదే వల్లించడం, అవహేళనచేయు దేహభంగిమలు, హస్తసంజ్ఞలు ఉండకూడదు (ఎస్.సి. 30,34). దైవవాక్కుకు సముచిత స్థానం కల్పించి, అనువైన పఠనాలను ఎంపిక చేసి దివ్యసంస్కార ఆభరణను ఆత్మీయ అనుభూతికి ఉపయుక్తంగా మలచుకోవాలి.

### 6. దివ్యసత్ప్రసాదం – దివ్యపూజ నిర్వహణము

దివ్యబలి సంస్కారాలను సాక్షాత్తు మన రక్షకుడైన క్రీస్తుప్రభువే స్థాపించారు. ఆయన తనను తాను అప్పగించుకున్న రాత్రి, పాతనిబంధనలోని పాస్కా విందును కొనియాడే సందర్భంలో, అప్పద్రాక్షారసములను తీసికొని తన శరీర రక్తములుగా దివ్యబలిని స్థాపించాడు. తాను సిలువపై సమర్పించిన లోక రక్షణ బలిని, తాను తిరిగి వచ్చు వరకు నూతన నిబంధన బలిని జ్ఞాపకార్థంగా

కొనసాగించాలని ప్రభువు శ్రీసభకు అప్పగించాడు (ఎస్.సి. 47). దీన్నే కతోలిక శ్రీసభ దివ్యపూజగా కొనియాడుతూ దివ్యసత్ప్రసాదంగా స్వీకరిస్తుంది.

దివ్యపూజార్చనకు ఒక ప్రాథమిక రూపం ఉంది. అపోస్తొలిక కాలం నుండి నేటి వరకు ఈ విధంగానే కొనసాగుతుంది. ఇందులో రెండు ప్రముఖ భాగాలున్నాయి.

అ. సమావేశం, దైవవాక్యార్చన, ప్రబోధం, విన్నపాలు
ఆ. కృతజ్ఞతార్చన (రొట్టె ద్రాక్షారసముల సమర్పణ), ప్రతిష్ట, దివ్యసత్ప్రసాద స్వీకరణ, ముగింపు

**ఎ. ఎవరు నిర్వహిస్తారు?**

**Canon 900(1):** The only minister, who in the person of Christ can bring into being the sacrament of the Eucharist is a validly ordained priest.

**Canon 900(2):** Any priest who is not debarred by canon law may lawfully celebrate Eucharist.

దివ్యపూజ క్రైస్తవ జీవితానికి మూలం, దివ్యసత్ప్రసాదము శ్రీసభకు కేంద్రము, ఆత్మ సహవాసమునకు పట్టుగొమ్మ, విశ్వాసుల ఐక్యతకు పునాదివంటిది. దివ్యపూజను గురించి, దివ్యసత్ప్రసాదమును గురించిన విశ్వాస సత్యములో కతోలికేతర సంఘ కాపరులలో భిన్న అభిప్రాయమున్న యెడల, అట్టి వారితో కతోలిక యాజకులు దివ్యపూజను కొనియాడకూడదని శ్రీసభ చట్టం తెలియజేయుచున్నది. అదేవిధముగా కతోలిక విశ్వాసమునకు వ్యతిరేకముగా అన్యమత కర్మకాండలలో పాల్గొనువారు శిక్షార్హులు (canon 1365).

**Canon 930(1):** A priest who is ill or elderly, if he is unable to stand, may celebrate the Eucharistic sacrifice by sitting but otherwise observing the liturgical laws; he may not however, do so in public except by permission of the local ordinary.

**Canon 900(2):** A priest who is blind or suffering from some other infirmity, may lawfully celebrate the Eucharistic sacrifice by using the text of any approved Mass, with the assistance if need be, of another priest or deacon or even a properly instructed lay person.

బి. ఎక్కడ నిర్వహిస్తారు?

**Canon 931:** The celebration and distribution of the Eucharist may take place on any day and at any hour, except those which are excluded by the liturgical laws.

**Canon 931(1):** The Eucharistic celebration is to be carried out in a sacred place, unless in a particular case necessity requires otherwise; in which case the celebration must be in a fitting place.

**Canon 931(2):** The Eucharistic sacrifice must be carried out at an altar that is dedicated or blessed. Outside a sacred place an appropriate table may be used, but always wth an altar cloth and a corporal.

**Canon 933:** For a good reason, with the express permission of the local ordinary and provided scandal has been eliminated, a priest may celebrate the Eucharist in a place of worship of any church or ecclesial community which is not in full communion with the catholic church.

దేవాలయం ప్రార్థనామందిరం అందులో దివ్యపూజ జరుగుతుంది. దివ్యసత్ప్రసాదాన్ని భద్రపరుస్తారు. విశ్వాసులు సమావేశమౌతారు. అయినను “ఆత్మయందును సత్యమందును” (యోహాను 4:24) చేసే నూతన నిబంధన ఆరాధన కేవలం ఒక్క స్థలానికి పరిమితంకాదు. ఎక్కడైతే ఇద్దరు లేక ముగ్గురు ఆత్మచేత నడిపించబడుదురో అక్కడ ప్రభుసాన్నిధ్యంలో దైవార్చన చేయవచ్చును.

### సి. దివ్యసత్ప్రసాదం ఎవరు స్వీకరించగలరు?

**Canon 912:** Any baptized person who is not forbidden by law may and must be admitted to holy communion.

**Canon 913(1):** For holy communion to be administered to children, it is required that they have suffient knowledge and be carefully prepared so that according to their capacity they understand what the mystery of Christ means, and are able to receive the Body of the Lord with faith and devotion.

దివ్యపూజ జ్ఞాపకార్థబలి, అలానే అది దివ్యసత్ప్రసాదవిందు కూడ. జ్ఞానస్నానము పొంది, బుద్ధివివరము (యూజ్ ఆఫ్ రీజన్) కలవారు శ్రీసభ చట్ట నిషేధమునకు గురికానివారందరు దివ్యసత్ప్రసాదమును స్వీకరించుటకు అర్హులే. దివ్యసత్ప్రసాదమును స్వీకరించుటకు కనీసం ఒక గంట ముందుగా ఏమియు తినక, త్రాగక ఆయత్తపడవలెనని 919 శ్రీసభ చట్టం చెబుతుంది. సాధారణ పరిస్థితులందు దివ్యపూజలో పాల్గొని దివ్యసత్ప్రసాదం స్వీకరించాలని, పాస్కా బాధ్యతగా సంవత్సరానికి ఒక్కసారియైన నిండు పూజలో పాల్గొని దివ్యసత్ప్రసాదం స్వీకరించాలని 918,920 శ్రీసభ చట్టాలు తెలియజేస్తున్నాయి.

### 7. దైవార్చనలో అక్రమములు – Liturgical Abuses

మితిమీరిన స్వేచ్ఛ స్వైర విహారం చేస్తున్న ఈ రోజుల్లో దైవార్చనలోను దివ్యపూజ నిర్వహణయందును శ్రీసభ నియమావళిని ఉల్లంఘిస్తూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని సరిదిద్దేక్రమములో Congregation for Divine Worship and the Discipline of the Sacraments on 2004 March 25 - *Redemptioni Sacramentus* అనే అపోస్తలిక లేఖ ద్వారా కొన్ని సూచనలు హెచ్చరికలు చేసియున్నది. వానిలో కొన్నిటిని పరిశీలిద్దాం.

**గురువులకు సూచనలు**

(110) Remembering always that in the mystery of the Eucharistic sacrifice, the work of redemption is constantly being carried out, priests should celebrate frequently. Indeed daily celebration is earnestly recommended, even if faithful are not present (canon.904).

(113) when mass is concelebrated by several priests, a language known, both to all the concelebrating priests and to the gathered people, should be used in the recitation of the Eucharist prayer. Where it happens that some of the priests, who are present, do not know the language of the celebration and therefore are not capable of pronouncing the parts of the Eucharistic prayer proper to them, they should not celebrate...

(53) In some places there has existed an abuse by which the priest breaks the host at the time of the consecration in the holy mass. This abuse is contrary to the tradion of the church. It is reprobate and is not being corrected with haste.

(109) It is never lawful for a priest to celebrate in a temple or scared place of any non christian religion.

**దివ్యపూజ పఠనాలు - వాక్య పరిచర్య**

(61) In selecting the biblical readings for proclamation in the celebration of mass the norms found in the liturgical books are to be followed.

(62) It is illicit to omit or to substitute the prescribed biblical readings on one's own initiative, especially with non-biblical texts.

(63) Within mass, the reading of the Gospel is reserved to ordained minister.

(64) The homily within the mass to be given by the celebrant priest or a concelebrating priest or a deacon but not a lay person.

**8. అప్పద్రాక్షారసములు - దివ్యసత్ప్రసాదము** (some pastoral concerns)

**Canon 924(1):** The most holy sacrifice of the Eucharist must be celebrated in bread and in wine to which a small quantity of water is to be added.

**Canon 924(2):** The bread must be wheat only and recently made, so that there is no danger of corruption.

**Canon 924(3):** The wine must be natural, made from grapes of vine, and not corrupt.

**Canon 927:** It is absolutely wrong, even in urgent and extreme necessity, to consecrate one element without the other, or even to consecrate both outside the Eucharistic celebration.

**Canon 925:** Holy communion is to be given under the species of bread alone or in accordance with the liturgical laws, under both species or in case of necessity even under the species of wine alone.

**Canon 917:** Once who has received the blessed Eucharist, may receive it again on the same day only within a Eucharist celebration in which that person participates.

**Canon 935:** It is not lawful for anyone to keep the blessed Eucharist in personal custody or to carry it around, unless there is an urgent pastoral need and the prescriptions of the diocesan bishop are observed.

**Canon 941:** Exposition of the blessed Sacrament may not take place while mass is being celebrated in the same area of the church or oratory.

### 9. గురువు బాధ్యతలు

విచారణ బాధ్యతలు చేపట్టిన ప్రతి గురువు యొక్క ప్రధాన కర్తవ్యము దివ్యసంస్కారముల నిర్వహణ. విశ్వాస జీవితమునకు కేంద్రబిందువు అయిన అనుదిన దివ్యపూజ ద్వారా తన విచారణ క్రైస్తవులను మంచి కాపరివలె తన మందను పచ్చిక పట్టుకలలోనికి నడిపించి పోషించాలి.

**Canon 528(2):** The parish priest is to take care that the blessed Eucharist is the centre of the parish assembly of the faithful. He is to strive to ensure that the faithful are nourished by the devout celebration of the sacraments and in particular that they frequently approach the sacraments of the Blessed Eucharist and penance...

under the authority of the diocesan bishop, the parish priest must direct the liturgy in his own parish, and he is bound to be on guard against abuses. The abuse is reprobated where by sacred ministers celebrate holy mass with only a stole over ordinary clothes (*Instruction Redemptionis Sacramentum*, 126).

**ముగింపు**

కతోలిక శ్రీసభకు దివ్యసంస్కారములకు విడదీయరాని బంధం ఉంది. శ్రీసభ సూచించిన నియమ నిబంధనల ప్రకారం దివ్యసంస్కారములను కొనియాడిన యెడల, వాటి ద్వారా విశ్వాసులు దేవుని అనుగ్రహమునకు పాత్రులవుతారు. పవిత్ర, ఏక, కతోలిక శ్రీసభగా సంఘటితమవుతారు. దివ్యసంస్కారాల్లో ముఖ్యంగా దివ్యసత్ప్రసాదమును ఆరాధ్యభావంతో గౌరవించడం లోను, దివ్యపూజను నిర్వహించడంలోను, విశ్వాసులందరూ ఏక మనస్కులై దృఢ విశ్వాసంతో జీవించాలి. విశ్వశ్రీసభ స్థానిక సత్ప్రసాద సంఘాలలో తన ఉనికిని వ్యక్తపరుస్తుంది. కనుక క్రింది స్థాయినుండి ప్రతిఒక్కరు 'ఒకే మనసు, ఒకే ప్రేమ, ఒకే భావం కలిగి (ఫిలిప్పీ 2:2). ఒకే ప్రభువు, ఒకే విశ్వాసము, ఒకే జ్ఞానస్నానము (ఎఫెసీ 4:5) గలవారముగా జీవించబద్ధులమై యున్నాము.

❊ ❊ ❊ ❊










తెలుగు కథోలిక వేదశాస్త్ర సమాఖ్య, ఏడవ సదస్సు












# క్రిస్మస్ మరియు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**భక్త యోహాను ప్రచురణలు**

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ : 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
www.stjohnseminaryhyd.org

*Holycrossprinters 9848145417*